ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
30-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 332 పేజీలు: 14 వెల: 6.50

యమునలో మన్మోహన్ అస్థికల నిమజ్జనం

మహాకుంభ్ ఒక ఐక్యతా మేళా: పిఎం

5లో

# రాష్ట్రం 100% కరవు రహితం



ఆదివారం ఉండవల్లిలో సిఎం చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన దృశ్యం

**● భారీ ప్రణాళికలు అమలు ● వరదల సమయంలో 280 టిఎంసిల నీరు కృష్ణా డెల్టా, సీమకు తరలింపు ● 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు ● రూ. 80వేల కోట్లతో 'జలహారం': సిఎం చంద్రబాబు**

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుంది. పోలవరంతో ఉత్తారంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు పోలవరంతో లబ్ధి చేకూరుతుంది. అయితే గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటి నుంచి 280 టిఎంసిలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు సీఎం చంద్రబాబు కార్యచరణ అమలు చేయబోతున్నారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగానే గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్య రూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ఆదివారం ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు వివరాలుఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తిఅయితే 80లక్షలమందికి తాగునీరు,

>>2



## వరల్డ్ ఛాంపియన్‌గా హంపి

**తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత**

**ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన హంపి**

'ఆట'లో

# ఇక ప్రతినెలా జిల్లాలకు..



**జనవరి నెలాఖరునుంచి పర్యటనలకు ప్రణాళిక**

**ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోనున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాపాలన అందిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగనున్నారు. కొత్త ఏడాది నుంచి జనం మధ్యకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి నెల ఒక జిల్లాను ఎంచుకొని పర్యటిస్తారు. ఆ జిల్లాలో వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపు చేసేలా ఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి దిశానిర్దేశం చేశారు.
జిల్లాలోని సమస్యలు, ప్రజల స్థితిగతులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. రోజంతా ప్రజలతో మమేకమవుతారు. డిప్యూటీ సిఎం పవన్ అటు ప్రభుత్వం.. ఇటు పార్టీ పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమూల మార్పులు తీసుకొస్తామని చెప్పుకొచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ ఎలా స్పందిస్తున్నారనేది ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో చెప్పిన విధంగా పవన్ స్పందన లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే విధంగా గత ఎన్నికల్లో బలం లేదనే కారణంతో జనసేన 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లకే పరిమితం అయింది.
ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి కావస్తోంది. అటు జగన్ జనవరి నుంచి జిల్లా పర్యటనలకు సిద్దమయ్యారు. ఇటు ఢిల్లీ నేతల తోనూ పవన్ సన్నిహితంగా కొనసాగుతున్నారు. ఈ సమయంలో కూటమిలో ఉంటూనే పార్టీ బలోపేతం కోసం కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా జనవరి చివరివారంనుంచి ప్రతీ జిల్లాలోనూ వరుసగా పర్యటనలు చేసేలా పవన్ తాజా నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ సిఎంగా పవన్ ప్రభుత్వ పాలన .. ప్రజాభి ప్రాయం.. లోటుపాట్లు దిద్దుబాటు దిశగా ఈ పర్యటనలు ఉండనున్నాయి. ప్రజలతో మమేకం అయ్యేలా పవన్ తన జిల్లా పర్యటనల పైన కసరత్తు చేస్తున్నారు.
పార్టీ బలోపేతానికి అధికారంలో ఉన్న సమయంలోనే సరైన నిర్ణయాలు తీసుకోవాలని పవన్ భావిస్తున్నారు. ఇందు కోసం ప్రతీ నియోజకవర్గంలోనూ పార్టీ బలం పెరిగేలా తన జిల్లాల పర్యటన వేళ వరుస సమావేశాలకు సిద్ధం అవుతున్నారు. పర్యటనల సమయంలో జిల్లాల్లో వెనుకబడిన, గ్రామీణప్రాంతాల్లో క్యాంపు చేసేలాఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి డిప్యూటీ సిఎం దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా ఆయన పరిశీలించనున్నారు. పర్యటనలో రోజంతా ప్రజలతో మమేకం కానున్నారు. అదే విధంగా పార్టీ శ్రేణులకు సమయం ఇవ్వనున్నారు. దీంతో, పవన్ తాజా నిర్ణయంతో ఏపీలో రాజకీయాలు కొత్త మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# పేలిపోయిన విమానం

**ద. కొరియాలో లాండ్ అయ్యేముందు దుర్ఘటన**

**179 మంది మరణించినట్లు సమాచారం**



**సియోల్, డిసెంబరు 29:** దక్షిణ కొరియాలో ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదానికి కారణం ల్యాండింగ్ గేర్ వైఫల్యమే అని ప్రాథమికంగా తెలుస్తోంది. థాయ్ రాజధాని బ్యాంకాక్ నుండి బయల్దేరిన ది జేజు ఎయిర్ ఫ్లైట్‌కు చెందిన బోయింగ్ విమానం ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. రక్షణ గోడను ఢీకొని మంటల్లో చిక్కుకుని పేలిపోయింది. విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇద్దరు సిబ్బంది తప్ప మిగిలిన 179 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఈ విమానం అప్పటికే ల్యాండింగ్‌కు యత్నించి విఫలమైందని అధికారులు పేర్కొన్నారు. ఇది నేలపైకి దిగిన తర్వాత రన్‌వే చివరికి వస్తున్న సమయంలో కూడా వేగాన్ని నియంత్రించుకోవడంలో విఫలమైనట్లు చెప్పారు.

>>2



## కొత్త సిఎస్‌గా విజయానంద్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియామితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31వ తేదీన మధ్యాహ్నం నుంచి ఆయన సిఎస్‌గా బాధ్యతలు చేపడతారని ఉత్తర్వులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సిఎస్ విజయానంద్ పదవీ కాలం వచ్చే సంవత్సరం నవంబరు వరకు ఉంది. ఈ నెల 31 తేదీ మధ్యాహ్నం ప్రస్తుత సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో దీంతో కొత్త సీఎస్ ఎవరనేది అధికార వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆరుగురి పేర్లు కీలకంగా విన్పించినా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌లో ఒకరికి అవకాశం దక్కవచ్చని ఈ ఉదయం వరకు భావించారు. సాయిప్రసాద్ పేరు ఎక్కువగా ప్రచారంలో ఉన్నప్పటికీ ఆయనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవుతారని కచ్చితంగా చెప్పలేమని అధికారవర్గాలు స్పష్టీకరించిన నేపథ్యంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌నే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సిఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేసారు. ఆయన ఎంపికకు సంబంధించి జిఒ ఆదివారంరాత్రి విడుదలయ్యింది.

# మాతృభాషతోనే మన మనుగడ

**అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సులు నిర్వహించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్**


**ఘనంగా ప్రపంచ తెలుగు మహాసభలు**



ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై నుంచి మాట్లాడుతున్న సత్యకుమార్

**విజయవాడ డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అనుకరించడం ద్వారా పిల్లలు భాషను నేర్చుకుంటారని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మాతృభాషతో మమేకమైతే తెలివితేటలు పెరుగుతాయన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఆయన మాట్లాడారు. మాతృభాష నేర్చుకున్న పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. తెలుగు భాషాభివృద్ధి, తెలుగు భాషా పరిరక్షణ, రాజకీయ నాయకుల పాత్ర అనే సదస్సులో మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ.. నా మాతృభాష మరాఠీ అయినా తెలుగులోనే చదువుకున్నాను. నా పిల్లలకు పెద్ద బాలశిక్ష ఇచ్చి చదవమంటున్నా. సంస్కృతి వారసత్వం, పండుగలు అన్నీ భాషతోనే ముడిపడి ఉంటాయి.
తల్లిదండ్రుల చొరవతోనే మాతృభాష మనుగడ సాధ్యపడుతుంది. మన తెలుగుభాష ఎప్పటికీ నిలిచి ఉంటుంది. మైసూరులో తెలుగు భాష అధ్యయన కేంద్రం ఉండేది. 2020లో ఏపీకి తీసుకొని వచ్చారు. కానీ భవనం కేటాయించడానికి వైఎస్సార్సీ ప్రభుత్వం కృషి చేయలేదు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆయన ట్రస్టుకు చెందిన ఓ భవనాన్ని ఇచ్చారు. ప్రాచీన తెలుగు భాష అధ్యయన కేంద్రానికి కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తర్వలోనే సొంతభవనం అందుబాటులోకి వస్తుంది. భాషాభివృద్ధి ప్రభుత్వం చేతిలో ఉంటుంది. గత ఐదేళ్లలో తెలుగులో విద్యాబోధనపై నిర్లక్ష్యం ప్రదర్శించారు. తెలుగులో చదివితే ఉద్యోగం రాదు అన్న భావన పెరిగింది. ఆంగ్ల భాషపై మక్కువ పెంచే ప్రయత్నం చేశారు. అని సత్యకుమార్ యాదవ్ అన్నారు. అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఆదేశాలు తెలుగులో వచ్చేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

>>2



30-12pg2exHMNWJQE.qxd:30-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





ప్రయాగ్‌రాజ్‌లో 2025 మహాకుంభమేళా జరుగుతున్న గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద ఆదివారం ఒంటెలపై షికారు చేస్తున్న పర్యాటకులు

# భర్త మరణిస్తే భార్యకు వెంటనే పెన్షన్

విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి: సామాజిక పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ మరుసటి నెలలోనే భార్యకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సామాజిక పెన్షన్ల అంశంపై నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో కల్పితంగా ఫ్యామిలీ పెన్షన్ తరహాలో విధానం ఉంటుంది.అయితే మరణించిన భర్తకు ఎంతయితే పెన్షన్ వస్తుందో ఆ తరువాతి నెల నుంచి అదే మొత్తంలో పింఛను ఇవ్వాల్సి ఉంటుంది, సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వారికి పెన్షన్లు మంజూరు చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి ఈ నెల 15 మధ్య వితంతువులుగా మారిన 5,402 మందికి స్పౌజ్ కేటగిరీలో పెన్షన్ మంజూరు చేశారు. ఈ నెల 31న వీరికి రూ.4 వేల చొప్పున ప్రభుత్వం పింఛన్ అందించనుంది. వీరితో పాటు గత 3 నెలలుగా పింఛన్ తీసుకోలేని 50 వేల మందికి కూడా సర్కారు పెన్షన్ అందించనుంది. కాగా, నవంబరులో శ్రీకాకుళం జిల్లాలో పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబు వితంతు పెన్షన్లపై కీలక ఆదేశాలిచ్చారు. అయితే, గతంలో పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు పెన్షన్ అందించేవారు. అప్లై చేసుకున్న ఆరేడు నెలలకు పెన్షన్ మంజూరయ్యేది. అలా కాకుండా ఆ తర్వాతి నెలలోనే వారికి పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఒకరోజు ముందుగానే..**

కాగా, ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తుండగా.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు పింఛన్ అందిస్తారు. ఈసారి ఒకటో తేదీన సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే డిసెంబర్ 31వ తేదీనే పెన్షన్ అందించనున్నారు. ఏదైనా సాంకేతిక కారణాలతో పెన్షన్ అందుకోలేకపోయిన వారికి ఆ మరుసటి రోజు పింఛన్ అందిస్తారు.

# 'న్యూఇయర్' రోజున గ్రీటింగ్ కార్డులపై జాగ్రత్తలు

విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి: న్యూఇయర్ పేరిట శుభాకాంక్షలంటూ సైబర్ నేరస్తులు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ప్రజలను అనేక రకాలుగా బురిడీ కొట్టించారని, న్యూ ఇయర్ సందర్భంగా కొత్త తరహా మోసా లకు పాల్పడే అవకాశం ఉందని సైబర్ పోలీ సులు యంత్రాంగం వివరిస్తూ ప్రకటనలు జారీ చేసింది.. గ్రీటింగ్ కార్డుల పేరుతో నేరాలు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు దీనిపై అవగాహన పెంపొందించాలని సూచిస్తున్నారు. డిసెంబర్ 31 నుంచి జనవరి మొదటి వారం వరకు గ్రీటింగ్ కార్డులపేరుతో వాట్సాప్ మెసే జీలు, మెయిల్స్‌ను సైబర్ కేటుగాళ్లు పంపే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులకు మీ పేరుతో న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డులు పంపాలను కుంటే ఈలింక్‌ను క్లిక్ చేయాలంటూ మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందనిహెచ్చరిస్తున్నారు. సైబర్ కేటుగాళ్లు పంపే అలాంటి లింకులపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దని సూచిస్తు న్నారు. అలింకులపై నొక్కితే ఏపీకే ఫైల్ రూపంలో మాల్వేర్‌తో మీ ఫోన్ లేదా ల్యాప్ టాప్‌లు హ్యాక్ చేస్తారని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీ ఫోన్ హ్యాక్ అయితే దాని యాక్సెస్ సైబర్ కేటుగాళ్ల చేతుల్లోకి వెళ్తుందని చెబుతున్నారు. దీంతో మొబైల్ డేటా, ఫోటో, వీడియో గ్యాలరీలు, కాంటాక్ట్ నంబర్లు వంటివి దొంగిలిస్తారని హెచ్చరిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా వివరాలు సైతం వారి గుప్పిట్లోకి వెళ్తాయని, దీంతో మీరు ఆర్థిక మోసానికి గురయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

# కరవు రహితం

>> 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టీఎంసీల నీటిని వినియోగించవచ్చు. ఎగువన ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టీఎంసీల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టీఎంసీల సామర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు.

అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, నిప్పుల వాగుకు నీళ్లు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.ఇటు కృష్ణా డెల్టాకు..అటు సీమకు...ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితుల్లున్న సీమ జిల్లాలు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరవు ప్రాంతంగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు నీటి అవసరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టీఎంసీల నీటిని సీమకు తరలిస్తారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టీఎంసీ నీటిని తరలిస్తారు. ఒక టీఎంసీ నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టీఎంసీల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది.

పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు. అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరికి వరద సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృథాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలుప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది.

54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్ట్ భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయాన్ని విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని....అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజాప్రతినిదుల లేఖలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు : టిటిడి

తిరుమల, డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి: ఎన్నో వివాదాలు...తెలంగాణా ప్రజాప్రతినిధుల విమర్శలు ఉన్నా టిటిడి వారి సిపార్సు లేఖలకు దర్శనాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తెలంగాణా ప్రజాప్రతినిదుల లేఖలకు రెండు రోజులు దర్శనాలు కల్పిస్తారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన తెలిపారు. దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.





ఆదివారం విజయవాడలో ప్రపంచ తెలుగురచయితల మహాసభల ముగింపు సభలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

# మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి

## తెలుగు రచయితల మహాసభల ముగింపు కార్యక్రమంలో మంత్రి దుర్గేష్

విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి: మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన జరగాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల రమేష్ అన్నారు.మాతృభాషకు తల్లిపాలకు,పోత పాలకు ఉన్నంత తేడా ఉందన్నారు.విజయవాడలో గత రెండు రోజులుగా జరుగుతున్న 6వ ప్రపంచ మహా సభల ముగింపు కార్యక్రమానికి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మహాసభల నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ మహి సభలో చేసిన మొత్తం 18 తీర్మానాల ప్రతిని మంత్రికి అందజేసారు.ఈ సందర విజయవాడ కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో రెండోరోజూ సాహితీ ప్రేమికులు సందడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.గత అయిదేళ్లుగా తెలుగు భాషకు తూట్లు పొడిచేలా గత ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు.ఆంగ్ల భాషలోనే భోదన జరగాలని గత ప్రభుత్వం నిర్ణయించి ద్రోహం చేసిందన్నారు. సిఎం చంద్రబాబుకు తెలుగు భాష, తెలుగు కళల పట్ల సంపూర్ణ అవగాహన ఉంది. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్వయంగా కళాకారుడు. భాషా పరిరక్షణలో ప్రభుత్వంతో పాటు పౌర సమాజం పాత్ర కూడా కీలకమే అన్నారు. యువత పుస్తకాలు చదివేలా ప్రేరేపించే చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు భాష పరిరక్షణ ప్రోత్సాహనిక కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. భాషాభివృద్ధిక 'డాక్టరేట్లు కొనుగోలు చేసే పరిస్థితి ఓ కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు.ఇంటా బయట మాతృభాషలోనే మాట్లాడాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రచయితలు తెలుగు భాషకు పూర్వవైభవం రావాలంటూ తమ అభిప్రాయాలను స్పష్టం చేశారు. మాతృభాషలోనే ఈ మహాసభల్లో తీర్మానించడం అభినందనీయమన్నారు.

**డాక్టరేట్లును కొనుగోలు చేసే పరిస్దితి మారాలి**

మహాసభల్లో భాగంగా తొలుత పరిశోధనరంగ ప్రతినిధులు, తర్వాత భాషోద్యమ ప్రతినిధులు హాజరై తమ మనోభిష్టాన్ని వెల్లడించారు. ప్రస్తుతం భాషా పరిశోధన స్థాయి దిగజారిందని, డబ్బులతో డాక్టరేట్లు కొనే స్థాయి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాడని భాష వాడిపోతుందని, వాడిన భాష వికసిస్తుందని భాషోద్యమ ప్రతినిధులు పేర్కొన్నారు. వివిధ రచనా వ్యాసాంగాలతో సభలను రక్తి కట్టించారు. కొందరు కవితలు వినిపిస్తే, మరికొందరు సాహితీ ఉపన్యాసాలు చేశారు. పరిశోధనరంగ ప్రతినిధుల సదస్సుకు విశ్రాంత చరిత్ర ఉపన్యాసకులు సవరం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధానంగా పరిశోధనరంగంపై జరిగిన సదస్సు వాడివేడిగా సాగింది. పదో తరగతి తప్పినవాడు సైతం డాక్టరేట్ చేశానని చెబుతున్నాడని, వీటిపై ప్రభుత్వం నిషేధం విధించాలని దుగ్గిరాలకు చెందిన మన్నవ సత్యనారాయణ వంటివారు డిమాండ్ చేశారు. భాషా పరిశోధన ఎందుకు చేయాలి, ఎలా చేయాలనే అంశాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు సాహిత్యం బతకాలని, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని రచయితలు నొక్కిచెప్పారు. ఢిల్లీకి చెందిన ప్రబల జానకీదేవి మాట్లాడుతూ, ఓ పుస్తకాన్ని చదవగానే సంతృప్తి రావాలని, విలువలు లేని అక్షరాలను రాయవద్దని యువ రచయితలకు ఆమె పిలుపునిచ్చారు. రచనల్లో, కథల్లో ఆత్మహత్యలు వంటి నెగెటివ్ టచ్ ఉన్న అంశాలను ప్రస్తావించరాదని చెప్పారు. భాషోద్యమ సదస్సుకు తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథులుగా ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు, మునిరత్నం నాయుడు, అమ్మనుడి సంపాదకులు సామల రమేశ్ బాబు, తులసీనాథం నాయుడు, సకిలి సుధారాణి తదితరులు హాజరయ్యారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 315574
2nd Prize Rs.7000/- 34634
3rd Prize Rs.3500/-
14873 18017 28965 30679 32469
42130 43256 47039 55725 59850
4th Prize Rs.200/-
0155 1578 1903 2538 2985
5353 6060 8790 9690 9940
5th Prize Rs.100/-
0391 1419 1654 2708 4811
5506 5578 8413 8657 9360
6th Prize Rs.50/-
0035 1479 2941 4118 5875 7420
0089 1561 2970 4320 5943 7445
0159 1664 2991 4353 6027 7487
0191 1722 3197 4380 6054 7592
0296 1733 3229 4730 6184 7662
0360 1881 3349 4737 6222 7810
0374 2026 3398 4931 6320 7878
0386 2034 3413 5004 6386 8194
0677 2146 3606 5280 6439 8296
0703 2162 3618 5308 6554 8340
0809 2258 3673 5318 6617 8365
0854 2276 3690 5334 6784 8915
0976 2385 3734 5411 6790 9333
1000 2444 3825 5671 6871 9498
1099 2477 4054 5710 7062 9990
1200 2518 4105 5815 7186
1314 2735 4107 5867 7419

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 623493
2nd Prize Rs.7000/- 24817
3rd Prize Rs.3500/-
12981 65704 77914 81549 85047
87313 90289 91162 95608 96496
4th Prize Rs.200/-
1104 1738 1966 2617 5164
5634 5645 8172 8546 9040
5th Prize Rs.100/-
2489 3678 4284 4341 4749
5526 5821 6413 7240 9930
6th Prize Rs.50/-
0049 1708 2679 4619 7110 8657
0095 1755 2786 4650 7123 8708
0139 1759 2799 4928 7159 8743
0301 1978 2917 5048 7225 8803
0382 1999 2960 5265 7259 8869
0439 2018 3059 5406 7299 9036
0513 2168 3161 5409 7434 9064
0576 2180 3268 5469 7473 9238
0784 2185 3366 6124 7564 9352
0858 2204 3640 6194 7712 9575
0898 2248 3840 6251 7723 9616
1002 2399 3923 6536 7770 9618
1015 2519 3976 6770 7777 9632
1165 2528 4003 6803 7795 9640
1365 2553 4221 6819 7855 9647
1499 2567 4304 6951 8336
1542 2657 4446 6982 8414

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 707168
2nd Prize Rs.7000/- 28811
3rd Prize Rs.3500/-
01912 09707 29048 30024 50176
62203 68320 75041 93166 97640
4th Prize Rs.200/-
0649 0764 1048 1307 2079
3374 7332 7566 9324 9882
5th Prize Rs.100/-
1428 1972 2380 3189 4375
6597 7008 7896 8674 9710
6th Prize Rs.50/-
0037 1667 3164 4889 6035 8520
0073 1905 3307 4966 6547 8541
0455 2059 3478 4985 6567 8624
0493 2188 3619 5002 6943 8644
0500 2294 3863 5136 7085 8678
0539 2358 3975 5297 7174 8817
0552 2424 4094 5300 7499 9083
0635 2582 4142 5337 7528 9165
0742 2608 4345 5462 7541 9174
0845 2709 4387 5472 7613 9200
0994 2747 4556 5550 7729 9297
0998 2847 4583 5654 7744 9421
1314 3011 4791 5754 7752 9550
1499 3036 4814 5798 7963 9598
1506 3040 4850 5940 8099 9980
1575 3065 4855 5970 8231
1578 3161 4874 6008 8332

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 276701
2nd Prize Rs.7000/- 39046
3rd Prize Rs.3500/-
25377 42693 45626 50667 54997
61602 62070 65574 75149 90849
4th Prize Rs.200/-
0627 0847 2154 2868 3745
5401 5426 5477 5588 8876
5th Prize Rs.100/-
3068 4330 5288 7020 7056
7422 7837 8478 8775 8875
6th Prize Rs.50/-
0146 2298 4052 5342 7247 8764
0763 2306 4059 5419 7284 8915
0791 2459 4214 5444 7453 9049
0848 2708 4263 5514 7502 9192
0927 2820 4266 5884 7660 9209
0981 2906 4276 5904 7696 9302
1352 3145 4374 5965 7698 9619
1518 3217 4385 6255 7817 9686
1682 3280 4484 6274 7820 9721
1819 3399 4499 6381 7852 9744
1852 3482 4672 6533 8047 9861
1896 3552 4721 6616 8089 9894
1911 3626 4798 6706 8186 9930
1963 3651 4853 6774 8247 9931
1967 3759 5064 7013 8430 9967
1972 3827 5127 7018 8570
2141 3909 5184 7154 8624

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 437839
2nd Prize Rs.7000/- 26314
3rd Prize Rs.3500/-
04331 07187 20965 31551 46419
61742 62819 66056 71207 87855
4th Prize Rs.200/-
0991 1574 4386 5451 5957
7217 7690 8703 8896 8923
5th Prize Rs.100/-
0325 0769 0784 1083 3184
3992 6280 6442 7206 8350
6th Prize Rs.50/-
0161 2031 4104 5485 7080 8905
0262 2142 4129 5698 7252 8909
0329 2149 4230 5715 7464 8946
0569 2265 4255 5732 7526 8988
0585 2513 4522 5832 7657 9066
0674 2580 4563 5882 7862 9071
0677 2635 4687 5943 7867 9165
0871 2763 4724 6021 7886 9185
0881 2988 4731 6096 8032 9212
1347 3015 4782 6107 8080 9237
1452 3239 4827 6119 8383 9465
1607 3499 4929 6372 8411 9546
1746 3531 4940 6451 8482 9618
1812 3809 5002 6881 8558 9665
1826 3886 5307 6901 8715 9753
1869 3890 5463 6940 8736
2028 4032 5466 6948 8753

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 336554
2nd Prize Rs.7000/- 53764
3rd Prize Rs.3500/-
12753 14936 20055 49559 67361
71566 80256 86860 90060 95476
4th Prize Rs.200/-
0771 1140 3733 4898 5451
5517 7579 9221 9468 9922
5th Prize Rs.100/-
0753 3212 3951 3990 5493
5814 6168 7834 8435 8752
6th Prize Rs.50/-
0074 1114 2945 4600 6908 8052
0093 1304 3637 4716 6910 8094
0119 1436 3710 4901 6967 8139
0324 1485 3804 5070 7013 8262
0332 1573 3827 5458 7015 8349
0353 1749 3858 5585 7093 8545
0490 1868 3926 5648 7154 8619
0570 1900 4120 5903 7200 8768
0582 1910 4201 6058 7260 8949
0605 1945 4242 6067 7424 9177
0619 2145 4271 6108 7455 9334
0624 2158 4363 6124 7509 9469
0732 2489 4410 6302 7578 9687
0880 2507 4467 6332 7644 9765
0882 2595 4470 6424 7666 9772
0951 2653 4471 6581 7717
0995 2782 4489 6774 8050

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 985634
2nd Prize Rs.7000/- 40212
3rd Prize Rs.3500/-
47540 54732 67982 70330 76355
81902 91159 92332 94599 94639
4th Prize Rs.200/-
0017 1559 5511 6861 8501
8572 8645 9235 9878 9914
5th Prize Rs.100/-
0524 1747 2271 2449 4086
5131 7120 8223 8265 9931
6th Prize Rs.50/-
0037 2326 3376 5081 6563 8136
0105 2355 3389 5135 6605 8261
0241 2411 3422 5152 6628 8318
0363 2425 3532 5221 7018 8385
0427 2476 3556 5386 7028 8486
0430 2619 3742 5435 7030 8512
0553 2641 3899 5472 7040 8543
0657 2722 4176 5492 7081 8590
0718 2775 4203 5759 7184 8748
1046 2793 4232 5789 7407 8841
1198 2867 4239 5922 7508 8861
1498 2904 4572 5959 7587 8878
1802 3102 4762 5965 7787 9243
1842 3122 4792 6162 7857 9303
2074 3174 4812 6441 7949 9692
2175 3270 4895 6487 7975
2307 3347 4925 6518 8073

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 537222
2nd Prize Rs.7000/- 43403
3rd Prize Rs.3500/-
10301 15342 28517 31924 35219
49910 66649 71289 86353 95490
4th Prize Rs.200/-
0712 1086 3404 3628 4455
4646 5523 5644 6987 8804
5th Prize Rs.100/-
0852 1674 2221 3204 4506
4808 5474 7252 8500 9758
6th Prize Rs.50/-
0437 2085 3582 5076 6744 8831
0495 2234 3670 5202 6822 8847
0662 2323 3866 5207 6950 8886
0664 2368 3941 5217 7156 8929
0667 2509 4005 5234 7209 9077
0690 2579 4205 5269 7346 9379
0759 2591 4263 5276 7347 9386
0800 2789 4358 5387 7353 9407
1236 2927 4446 5443 7411 9550
1323 2977 4487 5841 7520 9594
1680 2993 4541 5845 7598 9749
1710 3067 4559 6080 8026 9752
1719 3074 4584 6171 8160 9833
1768 3088 4618 6351 8193 9895
1880 3131 4829 6402 8330 9958
1939 3436 4847 6422 8455
1997 3523 5015 6430 8675

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 663443
2nd Prize Rs.7000/- 52027
3rd Prize Rs.3500/-
03051 05105 10391 44421 45183
55042 69375 96565 98291 99596
4th Prize Rs.200/-
1069 1427 3366 3632 3790
3899 5178 5381 8436 9977
5th Prize Rs.100/-
1693 2799 3277 4065 4585
7097 8843 9280 9745 9818
6th Prize Rs.50/-
0014 1812 3866 5722 7276 8992
0082 2072 4047 5926 7321 9094
0179 2134 4070 5938 7416 9212
0199 2200 4081 6055 7519 9355
0201 2264 4152 6068 7583 9445
0230 2488 4411 6203 7816 9503
0407 2655 4745 6332 7844 9643
0437 2846 4808 6481 7917 9662
0837 2883 4820 6692 8114 9679
0857 3001 4824 6705 8222 9698
0887 3240 4834 6721 8287 9726
1054 3437 4869 6774 8352 9763
1138 3601 4874 6960 8387 9778
1184 3645 5190 7027 8521 9844
1273 3729 5369 7211 8524 9969
1598 3794 5613 7216 8724
1727 3815 5657 7231 8819

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 156931
2nd Prize Rs.7000/- 50035
3rd Prize Rs.3500/-
01909 13819 36905 38596 39381
45262 66432 77108 80264 98668
4th Prize Rs.200/-
0842 2439 3467 3581 4471
4635 4932 5254 6709 7721
5th Prize Rs.100/-
0509 1300 3736 3766 6223
7106 7740 7901 8163 8995
6th Prize Rs.50/-
0157 1394 3024 4924 6396 8741
0309 1410 3066 5053 6442 8764
0327 1564 3223 5180 6768 8767
0429 1733 3508 5249 6849 8938
0491 1801 3513 5300 6856 9031
0517 2134 3614 5349 7076 9036
0613 2182 3723 5535 7335 9086
0646 2225 3767 5539 7369 9235
0676 2341 3861 5573 7416 9389
0704 2387 3893 5658 7631 9508
0755 2534 4116 5696 7794 9544
0784 2618 4120 5739 7814 9590
0965 2626 4196 5871 7840 9619
1096 2632 4243 5873 7856 9835
1138 2716 4248 5998 7863 9946
1282 2802 4434 6218 8088
1310 2900 4581 6316 8534

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 241841
2nd Prize Rs.7000/- 74930
3rd Prize Rs.3500/-
17994 28433 39346 41734 52376
52834 63515 74444 85825 96532
4th Prize Rs.200/-
1042 2186 2569 3287 3970
6173 7607 8510 8588 9882
5th Prize Rs.100/-
2870 3028 3476 3769 5374
6378 6683 9199 9809 9912
6th Prize Rs.50/-
0000 1268 3516 5063 7067 8721
0031 1337 3600 5121 7103 8739
0041 1379 3689 5127 7378 8887
0162 1386 3845 5574 7443 9055
0198 1479 3900 5773 7500 9071
0351 1495 4077 5894 7682 9342
0488 1525 4225 5947 7785 9397
0577 1621 4295 6152 7792 9401
0616 1694 4319 6170 7854 9443
0656 2111 4375 6297 7864 9709
0790 2271 4420 6502 7956 9804
0819 2425 4642 6511 8008 9838
1057 2512 4657 6746 8010 9883
1119 2597 4761 6750 8285 9925
1126 2652 4891 6787 8519 9955
1180 3150 4897 6872 8544
1185 3330 5059 6994 8651

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 795357
2nd Prize Rs.7000/- 62499
3rd Prize Rs.3500/-
16352 16794 27411 38996 49759
51317 62571 73335 84696 95543
4th Prize Rs.200/-
1040 1503 4053 4257 6825
7233 7309 8058 8161 9378
5th Prize Rs.100/-
0045 1268 2219 2480 2899
4030 6720 6745 6958 7096
6th Prize Rs.50/-
0086 1413 3121 4422 6463 9061
0088 1757 3152 4506 6765 9245
0126 1876 3244 4726 7002 9305
0186 1901 3298 4772 7127 9366
0232 1965 3362 4990 7134 9400
0268 2125 3713 5008 7476 9594
0341 2158 3728 5215 7512 9656
0356 2268 3748 5235 7578 9668
0446 2356 3860 5248 7755 9686
0468 2479 4097 5402 7791 9693
0647 2546 4111 5412 7868 9704
0709 2608 4159 5453 8041 9729
0808 2673 4229 5559 8208 9816
0974 2734 4272 5575 8307 9870
1047 2745 4289 5910 8412 9923
1213 2800 4296 5917 8660
1385 2962 4329 6043 8684

# మాతృభాషతోనే మన మనుగడ

>> తెలుగు భాష ఔన్నత్యం గురించి అందరూ తెలుసుకోవాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. గొప్ప వారి ముందు కూర్చున్నప్పుడు తనలో ఆత్మనూన్యతాభావన వస్తుందని.. వారి ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకుని.. ఆచరిస్తానని చెప్పారు. ఆంగ్లం మాట్లాడితే తాము చాలా గొప్ప అనే భావన చాలా మందిలో ఉందని.. కానీ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న రాజులెందరో ఉన్నారని గుర్తుచేశారు. రాజకీయంగా నేతల మధ్య సైద్ధాంతిక విభేదాలు ఉన్నా.. భాష కోసం అందరూ కలిసి నడవాలని సూచించారు. తెలుగు భాష కోసం చేపట్టిన యజ్ఞంలో తాను కూడా భాగస్వామిగా నడుస్తానని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువదించే వాళ్లు లేకుండా పోయారు భవిష్యత్తులో తెలుగులో జిఒ లు తీసుకురావడానికి కృషి చేస్తాం ఇంగ్లీష్ నుంచి తెలుగులో అనువాదం చెయ్యలేక గూగుల్ ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు అందులో తప్పులు దొర్లుతున్నాయి తెలుగులో చదువుకునే అనేకమంది ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తులుగా తయారయ్యారు ప్రాంతీయ భాషలకు ప్రధాని మోడీ ప్రాధాన్యత ఇస్తున్నారు భవిష్యత్తులో ప్రాంతీయ భాషలకు మంచి రోజులు వస్తాయి. పిల్లలకు మాతృభాషలో కాకుండా ఇతర భాషల్లో భోదన చేయడం దుర్మార్గం అని విశ్రాంత పోలీసు అధికారి జేడీ లక్ష్మీ నారాయణ అన్నారు. సహజ సిద్ధంగా వచ్చేద మాతృభాష అమ్మ అనే మాటలో ఉన్న మాధుర్యం మమ్మీ అనే మాటలో ఉండదని పేర్కొన్నారు. భాష అభివృద్ధిలో రాజకీయ నాయకుల పాత్ర చాలా ముఖ్యమైంది. భాషపై సమాజం ఎంత ఆధారపడింది. అన్నదాన్ని బట్టి భాష ప్రాధాన్యత గొప్పదనం తెలుస్తుంది. కృత్రిమ భాషతో పిల్లలకు విద్యాబోధనలు చేయడం వారి వ్యక్తిత్వాన్ని హరించడమే అవుతుంది. ఐదో తరగతి వరకు మాతృభాషలో బోధించాలని జాతీయ విద్యా విధానంలో స్పష్టంగా చెప్పారు. పదోతరగతి వరకు తెలుగు తప్పనిసరిగా ఉంచేలా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి పాఠ్యాంశాల్లో ఏయే అంశాలు ఉండాలో ప్రభుత్వం చర్చించి తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఇంగ్లీష్ మీడియం వద్దంటే.. ఇంగ్లీష్ భాషను వ్యతిరేకించినట్లు కాదన్నారు. ఐదోతరగతి లేదా ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని చెప్పారు. భాష పట్ల సహజత్వం ఉండాలే తప్ప.. కృత్రిమ భాష కరెక్టు కాదని అన్నారు.

రాజకీయ వ్యవస్థ తలచుకుంటేనే తెలుగు భాష అభివృద్ధి చెందుతుందని టిడిపి ఎమ్మెల్సీ పి. అశోక్ బాబు అన్నారు. తెలుగుభాష పరిరక్షణకు వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎఐసిసి నాయకులు డాక్టర్ ఎన్,తులసిరెడ్డి,ఎంఎల్సీ కెఎస్ లక్ష్మణరావు,ఎంఎల్ఎ కామినేని శ్రీనివాసరావు, సీపీఐ రామకృష్ణ, అధికార భాషా సంఘం పూర్వ సంచాలకులు కత్తివెంకటేశ్వరరావు తదితరులు ఆహ్వానితులుగా ఉన్నారు.

# పేలిపోయిన విమానం

>> ఇది ఎయిర్‌పోర్టు గోడను ఢీకొనడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించినట్లు తెలిపారు. విమానం నేలపైకి దిగే సమయంలో ల్యాండింగ్ గేర్, టైర్లు పనిచేయడంలేదని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు అధికారులు చెబుతున్నారు. ఏదైనా పక్షిని ఢీకొనడం వల్లే అవి పనిచేయకపోయి ఉండవచ్చని అనుమానాలున్నాయి. దీనిని బలపరిచేలా విమానం ల్యాండింగ్ యత్నించే సమయంలో ఓ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా నిప్పులు బయటకు వచ్చిన దృశ్యాలను స్థానిక టెలివిజన్ ఛానల్ ప్రసారం చేసింది. దక్షిణ కొరియా ఫైర్ చీఫ్ లీ జియోంగ్ హ్యూన్ మాట్లాడుతూ విమానం ఇంజిన్‌ను పక్షి ఢీకొనడం, వాతావరణ పరిస్థితుల కారణంగా ల్యాండింగ్ గేర్‌లో సమస్య కారణమై ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వీడియో దృశ్యాల్లో కూడా విమానం రన్‌వేపై అదుపుతప్పి దూసుకెళుతూ గోడను ఢీకొనే సమయానికి ల్యాండింగ్ గేర్ వెనక్కే ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనలో విమానం మొత్తం పూర్తిగా కాలిపోయిందని అధికారులు ధృవీకరించారు. ఈ విమాన ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్‌సాంగ్‌మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఇంటీరియర్, ల్యాండ్ మినిస్టర్లకు, పోలీసులు, అగ్నిమాపక శాఖకు మార్గదర్శకాలు జారీ చేశారు. ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానల రాకపోకలను రద్దు చేశారు.

**మరో రెండు విమానాలకు ప్రమాదాలు**

హాలిఫాక్స్ ఎయిర్‌పోర్టులో ఎయిర్ కెనడాకు చెందిన విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఆ సమయంలో దాని ల్యాండింగ్ గేర్ విఫలం కావడంతో రన్‌వేపై ఓ పక్కకు జారిపోయి మంటలు వచ్చాయి.ఈ విమానం కెనడాలోని సెయింట్ జోన్స్ నుంచి హాలిఫాక్స్‌కు ప్రయాణిస్తోంది.ఈ ప్రమాదంలో దాని రెక్కలు పూర్తిగా రన్‌వేకు రాసుకుపోయాయి. ఆ సమయంలో మంటలు వచ్చినట్లు ప్రయాణికులు తెలిపారు. దీంతో ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేశారు. దక్షిణ కొరియాలో విమాన ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే ఇది చోటు చేసుకుంది. రాయల్‌డచ్‌కు చెందిన విమానం ఒకటి నార్వేలోని టోర్ప్ ఎయిర్‌పోర్టులో రన్‌వైపై అదుపు తప్పింది. బోయింగ్‌విమానం ఓస్లో ఎయిర్‌పోర్టులో టేకాఫ్ తీసుకొన్న వెంటనే హైడ్రాలిక్ ఫెయిల్యూర్ చోటుచేసుకుంది. దీంతో 110 కిలోమీటర్ల దూరంలోని టోర్ప్ ఎయిర్‌పోర్టుకు దీనిని మళ్లించారు. ఇది సురక్షితంగా నేలపైకి దిగినా రన్‌వేపై మాత్రం అదుపుతప్పింది. అయితే ఇది సురక్షితంగా సమీపంలోని గడ్డి మైదానంలోకి వెళ్లి ఆగిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 182 మంది ఉన్నారు. ప్రయాణికులను అత్యవసరంగా విమానం నుంచి దించేశారు. విమానాశ్రయాన్ని తాత్కిలికంగా మూసివేసి సహాయక చర్యలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 30-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య రా.3.57
మూల రా.11.56
వర్జ్యం ఉ.7.33-9.11,
2) రా.10.19-11.57
దు.మ.12.40-1.24,
2) మ.2.53-3.37
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగాలపరంగా మీ వ్యక్తిగత రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది.

**వృషభం :** మీ వైరి వర్గానికి కొమ్ము కాస్తున్న వారు బలహీనులవడం మీకు ఆయాచితవరంగా మారుతుంది.

**మిథునం:** ఆర్థిక పురోభివృద్ధి, పొదుపు మొదలగు అంశాలు నామమాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** మహోన్నతమైన పనులు సాధించుకొనడానికి మహోన్నత వ్యక్తుల సహకారం అవసరం.

**సింహం:** జీవిత భాగస్వామితో సఖ్యత చాలా విషయాలను ప్రభావితం చేస్తుంది.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్పమార్పులు ఉంటాయి.

**తుల :** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు సూచన. కళా, రాజకీయ రంగాల వారికి విదేశీ పర్యటనలు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపడతారు. వస్తులాభం.

**ధనుస్సు:** సోదరులను కలుసుకొని సంతోషంగా గడుపుతారు. క్రయవిక్రయాలలో స్వల్పమార్పులు.

**మకరం:** ఉద్యోగాలలో స్థానమార్పులు పొందుతారు. శ్రమానంతరం ఫలితం దక్కు తుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మాతృభాషలో అధ్యయనంతో పరిపూర్ణ మనో వికాసం

### తెలుగు రచయితల మహాసభల్లో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి

### తెలుగులో న్యాయపాలన అంశంపై సదస్సులో న్యాయమూర్తులు జస్టిస్‌కె, మన్మథరావు, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కె.లక్ష్మణ్,జస్టిస్ బి. కృష్ణమోహన్

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలో అధ్యయనం పరిపూర్ణ మనో వికాసాన్ని,జీవ జ్ఞానాన్ని పెంచుతాయని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి అన్నారు తెలుగులో చదువుకుంటే ఉద్యోగాలు రావని భయపడాల్సిన అవసరం లేదన్నారు.విజయవాడ నగరంలోని కేబిఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభలు రెండో రోజు కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగులో న్యాయపాలన అంశంపై సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో జస్టిస్ ఆకుల వెంకటసాయి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలుగులో చదువుకుని ఎందరో ఉన్నత స్దానాలకు వెళ్ళారన్నారు.తాము కుడా మాతృ భాషలోనే చదువుకున్నామన్నారు. వృతిరీత్యా ఆంగ్ల నేర్చుకున్నామన్నారు.తామంతా తెలుగు లోనే చదువుకున్నామన్నారు.వృతిరీత్యా ఆంగ్లం నేర్చుకున్నామన్నారు.కొందరు న్యాయ మూర్తులు తెలుగులో తీర్పులు ఇవ్వడం సంతోష కరమన్నారు.న్యాయధికారి కొరిశపాటి బాల కృష్ణారెడ్డి మాటలను గుర్తుచేసుకుం దమ న్నారు." తేట తెలుగులో న్యాయస్దానాన్ని నింపే ద్దామన్నారు. మన కక్షిదారులు, ముద్దాయిలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు అందరికి తెలుగు వచ్చునన్నారు. కోర్టులో వాద,ప్రతివా దనలు వచ్చీరాని ఇంగ్లీషులోనే కొనసాగుతాయన్నారు. మన చట్టాలు కుడా ఆంగ్లంలో ఉన్నాయన్నారు. కోర్టు వ్యవహారాలు అందరికి అర్ధం కావాలన్నారు. కేసులు విచారణ గురించి కోర్టుకు వచ్చిన వారికి తెలియాలన్నారు.



ఆదివారం తెలుగులో న్యాయపాలన అంశంపై జరిగిన సదస్సులో జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి

**తీర్పులు తెలుగులోనే ఉండాలి:** తెలుగు భాష అమల్లో లోపాలను సరిదిద్దుకుని ముందు కెళ్దామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె,మన్మదరావు అన్నారు. అమ్మభాషను మాట్లాడ దామన్నారు. ఆత్మాబిమానం చాటుకుందామని పిలుపుని చ్చారు. తెలుగులో తీర్పు రాశాను అనే విషయం ఆనందంగా ఉందన్నారు.న్యాయమూర్తి అయ్యాక ఎక్కడికి వెళ్ళిన మాతృభాషలోనే మాట్లాడానన్నారు.తెలుగులో తీర్పులు ఇస్తేనే ప్రజలకు సులువుగా అర్ధమడుతుందన్నారు. తెలుగులో తీర్పు ఇచ్చినప్పుడుకొన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.ఆంగ్లంలో ఉన్న తీర్పును తెలుగులోకి మార్చి తీర్పు ఇచ్చానన్నారు. తీర్పు తెలుగులో ఉంటే మరింత పారదర్శకత ఉంటుందన్నారు,.తెలుగులో తీర్పులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, జస్టిస్ ఎన్వీ రమణ స్పూర్తితో తెలుగులో తీర్పులు ఇచ్చామన్నారు,మాతృభాషలో డాక్యుమెంట్ ఉన్నా కొందరు ఆత్మనూన్యతతో ఆంగ్లంలో చదువుతున్నారని జస్టిస్ భీమపాక నగేష్, అన్నారు. తెలుగుభాష మాధుర్యాన్ని అనుభవించాలని జస్టిస్ బి,కృష్ణమోహన్ అన్నారు. మాతృభాషను వాడుక భాషగానే పరిగణించడం సరైందన్నారు. తెలుగు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ తెలిపారు,మాతృభాషలో భావ వ్యక్తీకరణ చాలా స్పష్టంగా ఉంటుందన్నారు. కింద కోర్టు వ్యవహా రాలు మాతృభాషలో జరుపుకోవచ్చని ఆదేశాలు న్నాయి. మాతృభాష ఉండాలని కొన్ని రాష్ట్రాలు సుప్రీం కోర్టును కోరాయి.తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రం ఒక్క ప్రతిపాదన వెళ్ళలేదనానఓనరు.హైకోర్టు వ్యవహారాలు తెలుగులో ఉండాలనే అంశంపై చర్చ జరగాలన్నారు.

# టిక్కెట్,టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు!

### ఆ రోజుల్లో సిఫార్సులు స్వీకరించరు

### సామాన్యుడికే వైకుంఠద్వార దర్శనం

### ప్రాధాన్యత దిశగా టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి(జనవరి 10),ద్వాదశి(జనవరి 11)పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు జనవరి 19వరకు టిక్కెట్,టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠద్వార దర్శనం కల్పించేలా టిటిడి అధికారులు సిద్దమవుతున్నారు. తిరుమల ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం జనవరి 10వతేదీ శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకోనున్నాయి. ఆ తరువాత ఆలయంలో శుద్ధి,నిత్యకైంకర్యాలు జరిపించి దేవదేవుని మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. కైంకర్యాలు ముగిసిన తరువాత ఏడుకొండల



వేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకులు విశేష ఆభరణాల అలంకృతుల్ని చేస్తారు. ఉదయం 5గంటలలోపే తొలుత ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు,ఆ తరువాత ప్రజాప్రతినిధులకు వారి కుటుంబసభ్యుల వైకుంఠద్వార దర్శనం కల్పించి సామాన్యభక్తులను ఉదయం 7గంటలలోపే దర్శనాలకు అనుమతించాలని ప్రణాళికలు రూపొందించారు. ఆ పదిరోజులు సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. అన్ని ఆర్జితసేవలు ,ప్రత్యేక దర్శనాలు రద్దుచేసిన విషయం విదితమే. ఇప్పటికే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 1.40లక్షలు భక్తులు పొందారు. ఇంకా శ్రీవాణి బ్రేక్ దర్శనాలు కూడా వైకుంఠ ఏకాదశిరోజు 1,500 టిక్కెట్లు, మిగిలిన తొమ్మిదిరోజులు 18వేల టిక్కెట్లు భక్తులు పొందారు.

తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జనవరి 9వతేదీ నుండి 10,11,12 తేదీలకు సంబంధించి మూడురోజులకు 1.20లక్షల దర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. ముక్తిమార్గంలో ప్రవేశించి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే తమ పాపాలు తొలగిపోతాయని, స్వామివారి ఆశీస్సులందుకుంటామని భక్తుల ప్రగాఢ విశ్వాసం. రానున్న జనవరిలో కూడా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. జనవరి 10వతేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి, 11న శనివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఆ పదిరోజులు భక్తులు నిరీక్షణ లేకుండా సమయానికి వైకుంఠం క్యూలైన్లకు చేరుకుంటే వీలైనంత త్వరగా దర్శనం చేయించాలని నిర్ణయించారు.ఆలయంలో ఏర్పాట్లు, పుష్పాలంకరణలుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జనవరి 10న మాజీ టిటిడి ఛైర్మన్లకు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్‌లకు కూడా ఎటువంటి దర్శనాలు కల్పించరు.

**10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో జనవరి 10వతేదఈ ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిన మేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరధాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్క రిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

# స్థానికులకు 'అంగప్రదక్షిణ'దర్శనాలు గోవిందా!

### సిఎం చంద్రబాబు సొంతజిల్లా భక్తుల ఆవేదన

### ఆ ఒక్కరోజు అవకాశం ఇవ్వాలని వినతి

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తరతరాలుగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా సేవచేసుకుంటూ ఎంతో ప్రాధాన్యత ఉన్న శనివారం రోజు అంగప్రదక్షణచేసి ఆ స్వామిని దర్శించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం చూపుతున్న స్థానికులకు అంగప్రదక్షణ దర్శన కష్టాలు తప్పడంలేదు. ప్రతి శనివారంవేకువజామున ఎంతో భక్తితో, దేవుని నమ్ముకుని తిరుపతి,తిరుమల,చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్ ప్రాంతాల్లోని భక్తులు సుమారుగా 300మంది వరకు అంగప్రదక్షణకు వస్తారు. వీరికి 2020వ సంవత్సరం వరకు తిరుమలలోని పిఎసి 1వద్ద కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షణ దర్శన టోకెన్లు 750టోకెన్లు జారీచేసేవారు. శుక్రవారం ఈ టోకెన్లను అందుకున్న స్థానిక భక్తులు శనివారం వేకువజామున 1.30గంటలకు పుష్కరిణిలో స్నానం చేసి తడిబట్టలతోనే ఆలయంలోనికి ప్రవేశిస్తారు. వీళ్ళంతా సుప్రభాతసేవ సమయంలో ఆనందనిలయం చుట్టూ ప్రదక్షణ చేసి ఆ తరువాత మూలవిరాట్టును దర్శించుకుని భక్తితత్వం పొందుతారు. అలాంటిది గత కరోనా వైరస్ వ్యాప్తి నుండి కొన్ని నెలలు దర్శనాలు రద్దుచేశారు. ఆ తరువాత అంగప్రదక్షణ టోకెన్లను ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేస్తోంది. అయితే ఒక్క శుక్రవారం రోజుమాత్రం ఈ సేవ ఉండదు. శనివారం రోజు స్థానికుల కోసం తిరుమలలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయంలో టోకెన్లు జారీ చేసేవారు. అప్పటి వైసిపి ప్రభుత్వంలోని వైసిపి టిటిడి బోర్డు కూడా సానుకూలంగానే స్థానికులకు అంగప్రదక్షణకు సహకరించారు. ఈ ఏడాది మేనెలలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆ విధానాన్ని రద్దుచేశారు.

**శనివారం అంగప్రదక్షణ స్థానికులకు అవకాశం**



**ఇవ్వాలి:** ఈ ఏడాది జూన్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో కొత్తగా టిటిడి అధికారులు బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు ఆఫ్‌లైన్‌లో శనివారంరోజుకు జారీచేస్తున్న 250 అంగప్రదక్షణ టోకెన్ల విధానాన్ని నిలుపుదలచేశారు. వాటిని కూడా ఆన్‌లైన్‌లో విడుదల చేసేశారు. కొన్ని వారాలు స్థానికులు ఇబ్బందులు పడ్డారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు సొంతజిల్లా తిరుపతి వాసులు ప్రతిశనివారం వేకువజామున అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్లు విధానం గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. శనివారం రోజుకు 250 టోకెన్లు కూడా ఆన్‌లైన్‌లోఉంచడంతో స్థానిక భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులు కూడా చాలావరకు రావడం లేదని టిటిడి వర్గాల సమాచారం. గత కొద్దిరోజులు లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీచేశారు. ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకో వాల్సి ఉండేది. ఈ విధానం కూడా స్థానికులకు ఇబ్బందిగానే మారింది. అయితే రానున్న నూతన సంవత్సరం నుండైనా శనివారం ఒక్కరోజు మాత్రం పూర్తిగా లేకున్నా 300వరకు టోకెన్లు స్థానికులకే ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సానుకూలంగా ఆలోచన చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# 'కల్తీనెయ్యి' కేసు ఏం తేల్చారో!?: సిబిఐ సిట్ అధికారుల మౌనవ్రతం

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో కల్తీనెయ్యి కేసు దర్యాప్తు ఏం తేల్చారనేది ఇప్పుడు అంతా హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ కేసును తొలుత దర్యాప్తు చేపట్టిన రాష్ట్ర పోలీసు సిట్ బృందంపై గత వైసిపి పెద్దలు అనుమానాలు వ్యక్తం చేయడం, సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సిట్‌ను రద్దుచేసి ఆ స్థానంలో సిబిఐ చీఫ్ నేతృత్వంలోని సిబిఐ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ అధికారితో టీమ్ రెండు నెలల క్రిందట ఏర్పాటైంది. గత నెలరోజులుగా ఈ సిబిఐ సిట్ టీమ్ అధికారులు తిరుమల,తిరుపతికి చేరుకుని దాదాపు మూడు వారాలు పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. పలు రకాల రికార్డులు, ఆధారాలు సేకరించారు. ఈ వివరాలను మీడియాకు కూడా వెల్లడించకుండా సిట్ అధికారులు మౌనం దాల్చారు. మరీ సిట్ అధికారులు కల్తీనెయ్యి కేసును ఎంతవరకు క్లూ లాగారు, ఎవరి ప్రమేయం ఉంది, ఇలా కల్తీ ఎందుకు చేయాల్సి వచ్చిందనే విషయాలు గోప్యంగా ఉంచుతున్నారు. సిబిఐ




సిట్ అధికారులు నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో ఆరా తీశారనేది నెలరోజుల క్రిందట సమాచారం. ఆయా చోట్ల నుండి అవసరమైన రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేటసమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన ఫైళ్ళను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు ,వివరాలు రాబట్టుకున్నారు.వీటన్నిటినీ దగ్గర ఉంచుకుని ఏం తేల్చారనేది మాత్రం గోప్యంగానే ఉంది. లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె, పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన 'కల్తీనెయ్యి' ఉపయోగించారనే వివాదంలో అసలు నిజాలు ఎప్పుడు వెల్లడిస్తారనేది కూడా టీమ్‌కే ఎరుక. కల్తీనెయ్యి వివాదం వెలుగులోకి రావడంతో గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందించారు. పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం కూడా చేయడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ దర్యాప్తులో దేవుని లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన ఆవు నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశం ఇప్పుడు సిట్ తేల్చాల్సిన ప్రధాన విషయం.

# న్యాయవాదులపై పోలీసు అధికారుల ప్రవర్తనను ఖండించిన రాష్ట్ర బార్ కౌన్సిల్

### బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని

### హోంమంత్రి, డిజిపిలకు వినతి

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** గాలివీడు, అనంతపురంలలో న్యాయవాదులపై పోలీసు అధికారుల ప్రవర్తనను ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి,వైస్ ఛైర్మన్ కృష్ణమోహన్‌లు బార్ కౌన్సిల్ తరపున తీవ్రంగా ఖండించారు. మాజీ ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జల్లా సుదర్శనరెడ్డిపై జరిగిన దాడిని, లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన సిఐ కొం డారెడ్డి, జల్లా సుదర్శనరెడ్డిని బలవంతంగా చొక్కా కాలర్ పట్టుకొని లాక్కెళ్ళి పోలీసు జీపులో బలవంతంగా కూర్చోబెట్టడం, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించకుండా అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కల్గిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ చర్యలు రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా సుప్రీంకోర్టు, హైకోర్టు జారీ చేసిన మార్గదర్శ కాలను అంగీకరించకపోవడం కూడ తీవ్ర ఆందోళన కల్గిస్తోందన్నారు. అనంతపురంలోని 3టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు, సివిల్ కేసని స్పష్టత ఇచ్చినప్పటికీ,పోలీసులకు సంబంధంలేని విషయమని వివరణఇచ్చిన న్యాయవాది వివి శేషాద్రిపై అప్రజాస్వామికంగా ప్రవర్తించారని, ఈ వేధింపుల వలన ఆయన గుండెపోటుతో మృతి చెందడం తీవ్రంగా విచారించదగ్గ విషయమని, బార్ కౌన్సిల్ ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని వారు తెలిపారు. ఈ ఘటనలకు భాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,హోం మంత్రి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,ఇతర సీనియర్ పోలీసు అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు.

అంతేకాక బార్ కౌన్సిల్ న్యాయవాదుల వృత్తి,కర్తవ్యాల అమలులో వారి హక్కులను రక్షించేందుకు,చట్ట పరిపాలనను పాటించేందుకు ప్రాధాన్యతను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కోనేరు హంపీని అభినందించిన మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అచ్చెన్నాయుడు, శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ.డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** 2024 మహిళల ప్రపంచ ఫిడే ఛాంపియన్‌గా కోనేరు హంపీ కిరీటాన్ని కైవసం పట్ల క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. 11 రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ఇరిన్ ఖరిష్మా సుకందర్‌ను ఓడించి విజేతగా నిలిచిన హంపి ప్రదర్శనను మంత్రి కొనియాడారు. అసాధారణమైన పట్టుదల, సంకల్పం నైపుణ్యానికి మంత్రి ప్రశంసించారు. యువత కు స్పూర్తి నిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి రాంప్రసాద్ కోరారు.

ఫిడే చెస్ ఛాంపియన్ ద్వారా కోనేరు హంపీ కీర్తి కిరీటంలో మరో రత్నం చేరిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు అన్నారు.ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించాలన్నారు.న్యూయార్క్‌లోని వాల్ స్ట్రీట్‌లో జరిగిన ఫిడే వరల్డ్ ఫిడే ఛాంపియన్‌షిప్ 2024, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత ప్లేయర్ కోనేరు హంపీ విజేతగా నిలిచింది.న్యూయార్కులో జరిగిన 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా కోనేరు హంపీ నిలవడం హర్షించదగ్గ విషయం శాప్ ఛైర్మన్ రవినాయుడు వ్యాఖ్యా నించారు. ఇండోనేషియా ప్లేయర్ ఇరిన్ ఖరిష్మా సుకందర్‌పై 11వ రౌండ్‌లో హంపీ ప్రదర్శన అత్యద్భుతంగా ఉందన్నారు. ఆమె విజయం తెలుగుజాతికి గర్వకారణమన్నారు.మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలవాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు.

# తిరుమల సమాచారం



## జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహాద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధి చేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 19వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 18వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## అందరికీ శుభాలు కలగాలి: డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన డిజిపి దయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వా



మివారి తీర్థప్రసాదాలు అందజేశారు. డిజిపి వెంట తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు.

## శ్రీవారి భక్తులకు అంకిత భావసేవలు

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి



**తిరుపతి,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు శ్రీవారి భక్తులకు కూడా అంకితభావ సేవలందిస్తోందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ఇక్కడ టిటిడి డిపాజిట్లు కూడా ఎస్‌బిఐలో ఉండటం సంతోషకరమన్నారు. భక్తుల సేవలోనూ ఎస్‌బిఐ తరిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి కుటుంబం ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులుస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులు అందుకున్న విఐపిలు

**తిరుమల,డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని మానవహక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ విజయభారతి సహాని, డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వీళ్ళు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారు



లు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: టిటిడి

**తిరుమల,డిసెంబరు29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వివాదాలు, తెలంగాణ ప్రజాప్రతినిధుల విమర్శలు ఉన్నా టిటిడి వారి సిపార్సులేఖలకు దర్శనాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు మీడి యాకు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వస్తు న్న తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు రెండు రోజులు దర్శనాలు కల్పిస్తారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.



## తిరుపతి రాయలచెరువులో రాష్ట్రస్థాయి డ్రాగన్ బోటింగ్ శిక్షణ

**తిరుపతి,డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లాలో చంద్రగిరి నియోజకవర్గంలోని రాయలచెరువు ఇప్పుడు పుష్కలంగా నీటితో కళకళలాడుతుండటంతో బోటింగ్ శిక్షణకు అనువుగా మారింది. ఇక్కడ శిక్షణకు వచ్చిన డ్రాగన్ బోటింగ్ ట్రైనర్లకు బోటింగ్‌పై చెరువులో విహరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం ఈ శిక్షణను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. అంతకుముందు రాయలచెరువుకు జలహారతి ఇచ్చి,సారెను సమర్పించారు. ఈ శిక్షణకు వచ్చిన వారికి అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో రాయలచెరువుకు మహార్ధశ వచ్చిందని, ఇక్కడ డ్రాగన్ బోటింగ్ శిక్షణ ఇవ్వడం శుభపరిణామమన్నారు.

## వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా కోనేరు హంపి అభినందించిన మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఫిడే మహిళల వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపి యన్‌గా నిలిచిన భారత గ్రాండ్ మాస్టర్,తెలుగు తేజం హంపికి వైసీపీ అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాపంయిన్షిప్‌లో అద్భుత విజయం సాధించడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ అపూర్వ విజయంతో ఆమె స్వస్థలంంతో పాటగు రాష్ట్ర,దేశమంతటికీ గర్వకారణంగా నిలిచిందనిఆయన ప్రశంసించారు. ఆమె విజయం యువ ప్రతిభావంతులకు,ముఖ్యంగా బాలికలకు మరింత స్ఫూర్తిదాయకమన్నారు.కోనేరు హంపి నిరంతర కృషి,నిబద్దతతో ప్రపంచ అత్యుత్తమ చెస్ క్రీడాకారిణిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ఆమె భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానంటూ వైఎస్ జగన్ అభినందనలు చెప్పుకొచ్చారు.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

**e-Proc. Short NIT No.756/14/E/TO/2024-25, Dt.27-12-2024**

3rd Party QC, Uniforms, Detergent Soaps, Cheppals for the Sanitary Staff, CC Road & Drain, Compound wall, Engaging of Tipper, JCB and Tractor with Trailor, Repairs to Hydrulic Compactor Vehicle, Generators, Maintenance of and Cleaning of Existing ELSR's GLSR's Repairs of Community Toilets, Repairs to Tractors etc., Approx. Est. Rs. 130.76 L:akhs

| | |
|---|---|
| Download start date & time | 30-12-2024 from 03.30 P.M. |
| Download end date & time | 07-01-2025 upto 10.30 A.M. |
| Bid Submission Closing Date&Time | 07-01-2025 upto 11.00 A.M. |
| Bid opening date & time | 07-01-2025 after 11.30 A.M. |

Contact Nos. 9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-పాస్కల్

# చైనా జలప్రళయ అస్త్రం!

అవకాశం వచ్చినపుడల్లా భారత్‌ను ఏదోరకంగా ఇరుకున పెట్టాలని ప్రయత్నించే చైనాతాజాగా భారత్‌కు తీవ్ర ముప్పును తెచ్చిపెట్టే భారీ ఆనకట్టను నిర్మించేందుకు తలపెట్టింది. ఇదే జరిగితే ఈశాన్య రాష్ట్రాలకు జలముప్పు తప్పదు. బ్రహ్మపుత్రా నది భారత్‌లోకి ప్రవేశించే కీలకమైన మలుపు వద్ద ఈ ఆనకట్టను నిర్మించేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. ఇప్పటికే చైనాలో అతిపెద్ద డ్యామ్‌గా 'త్రీగోర్జెస్' డ్యామ్‌ను పేర్కొంటారు. కానీ ఇప్పుడు తలపెట్టే డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌గా గుర్తించబడుతుంది. ఈడ్యామ్ నిర్మాణంచైనా జలప్రయోజనాలు నెరవేర్చుకోవడమేకాకుండా పొరుగుననే ఉన్న భారత్‌కు చిక్కులు తెచ్చి పెట్టడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుపై 137 బిలియన్ డాలర్ల భారీమొత్తం వ్యయంచేస్తోంది. ఈ ప్రాజెక్టుతో చైనా తనపరిధిలో ప్రవహించే బ్రహ్మపుత్రా నదీజలాలను మొత్తం నియంత్రించుకోగలుగుతుంది. అంతేకాకుండా వరదల సమయంలో అవసరమైతే పెద్ద మొత్తంలో నీటిని వదిలి భారత్‌లో జలవిధ్వంసం సృష్టించేఅవకాశాలుకూడా ఎక్కువే. ఈ కొత్తడ్యామ్ నిర్మాణంపై భారత్ సత్వరమే మేలుకోవాల్సిన అవసరంఎంతో ఉంది. అయితే నదీజలాల ఒప్పందాలమేరకు భారత్‌తో చైనా ఈజలాలను పంచుకోవాల్సిఉంది.ఈ ఒప్పందం 2023తో ముగియడంతో ఇదే అదనుగా భావించిన చైనా ఆఘమేఘాల మీద కొత్త డ్యామ్ నిర్మాణానికి శ్రీకారంచుట్టింది. 2008లో ఒకసారి 2013లో మరోసారి చివరిగా 2018లో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులుచేస్తూ ఒప్పందాలు జరిగాయి. ఈ చివరి ఒప్పందం కాలపరిమితి కూడా 2023తో ముగిసింది. ఆ తర్వాత రెండుదేశాల మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కూడా పెరిగాయి. సరిహద్దు ప్రాంతాల్లోరోడ్లు, రైల్వే లైన్లు, వైమానిక స్థావరాల నిర్మాణాలు చేపడుతున్న చైనా ఇప్పుడు నదీజలాల పైనా ఫోకస్ పెట్టింది. చైనా యుద్ధప్రాతిపదికన ఈ ప్రాజెక్టు నిర్మాణాన్నిపూర్తిచేస్తే భారత్‌కు కోలుకోలేని విధం గా నష్టం కలుగుతుంది. ఎండాకాలంలో తనకు అనుకూలంగా నీటిని మళ్లించుకునే అవకాశం ఉంది. దీనివల్లప్రతి పాదిత ఒప్పందం మేరకు నదీజలాలు భారత్‌లోకి రాకపోవచ్చు. అందువల్ల ఈశాన్య ప్రాంతంలోనిఅరుణాచల్‌ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలు ఎక్కువ ఈ ప్రభావానికి లోనవుతాయి. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి వరదలు కనుక వస్తే ఆ వరదనీటిని మిగులునీటిని ఒక్కసారిగా దిగువకు వదిలిపెడితే ముందు నష్టపోయేది భారత్‌ప్రాంతాలే. ఎందుకంటే చైనా నిర్మించే ఈప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 30కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగా కూడా ఈశాన్య ప్రాంత ప్రజానీకానికి తీవ్రనష్టం కలుగుతుంది. యుద్ధ వాతావరణం ఉండే రీత్యా ఈ డ్యామ్ నుంచిభారీమొత్తంలో నీటిని వదిలి చైనా భారత్‌లోని ఈశాన్యప్రజలపై జలయుద్ధం ప్రకటించే ప్రమాదంఉంది. అందుకే భారత్‌లోని ఈశాన్యప్రజలు ఈ డ్యామ్‌నిర్మాణ అంశాన్ని వాటర్‌బాంబ్ అని పేర్కొంటున్నారు. ఈభారీ ప్రాజెక్టు వల్ల బంగ్లాదేశ్‌కు కూడా నష్టమే. టిబెట్‌లోని యార్లంగ్ జంగ్పోనదిగాప్రసిద్ధి చెందిన బ్రహ్మపుత్ర నదిపై జలవిద్యుత్ ప్రాజెక్టుకుఅత్యవసరంగా ప్రతిపాదనలు సిద్ధంచేయడం వెనుక చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కేవలం భారత్‌ను దృష్టిలో ఉంచుకున్నారనే చెప్పాలి. ఇటీవలే బంగ్లాదేశ్ కూడా పాకిస్థాన్‌కు చేరువ అవుతోంది.ఇరుదేశాల అధిపతులు ఈజిప్టులోని కైరోలో భేటీ సంగతి తెలిసిందే. అలాగే మరోపక్క సరిహద్దుల్లో తరచూ చొరబాట్లకు పాల్పడటం, అరుణాచల్‌ప్రదేశ్ మాదేనని చెప్పుకుంటూ వాటితో చైనా కొంతకాలంగా కవ్వింపు చర్యలకు దిగుతున్నది. ఇప్పటివరకూ 20పర్యాయాలు సరిహద్దు ఉద్రిక్తతలపై ఇరుసైన్యాల కమాండర్లు చర్చలు సంప్రదింపులు జరిపినా తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. వీటన్నింటికంటే ఇప్పుడు జలవిద్యుత్ ప్రాజెక్టు, డ్యామ్ నిర్మాణం చేపడితే భారత్‌కే ఎక్కువ నష్టం. అంతర్జాతీయ వేదికలపై భారత్ తక్షణమే స్పందించి చైనా దూకుడుకు అడ్డుకట్టవేయకపోతే జలప్రళయం తప్పేట్లులేదు. వాస్తవానికి బ్రహ్మపుత్రనది అరుణాచల్‌ప్రదేశ్ మీదుగా బంగ్లాదేశ్‌కు వెళుతుంది. సరిగ్గా యూ ఆకారంలో ఉండే ఈ మలుపు వద్దనేచైనా ఈభారీ ప్రాజెక్టును నిర్మించతలపెట్టింది. 2015లోనే టిబెట్ నదీజలాల్లో చైనా 1.5బిలియన్ డాలర్ల వ్యయంతో జామ్ హైడ్రోపవర్ స్టేషన్‌ను నిర్మించింది. జాతీయ ఆర్థిక సామాజిక అభివృద్ధి, దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకోసం ఈప్రాజెక్టు అవసరమని ఈ డ్యామ్ నిర్మా ణాన్ని 14వ పంచవర్షప్రణాళిక సమయంలోనే 2035 నాటికే అమలుకు తెచ్చుకోవాలని 2020 నాటి అధికారక కమ్యూనిస్టు పార్టీ ప్లీనరీలో నిర్ణ యించారు. అందుకు అనుగుణంగానే ఇప్పుడు పావులు కదుపుతూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. యుద్ధ తంత్రం పనిచేయకపోవడంతో చైనా భారత్‌పై సామదాన భేద దండోపాయాలకు దిగుతున్నదని ఈ ప్రాజెక్టునిర్మా ణం స్పష్టం చేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా భారత్ పరంగా ఈప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకూ అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం భారత్ వైఖరిపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారత సార్వభౌమత్వానికి ముప్పుతెచ్చే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించేదిలేదని అటు ప్రధాని మోడీ నుంచి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోం మంత్రి అమిత్‌షాలు పదేపదే చేస్తున్న ప్రకటనలుఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని హెచ్చరిస్తున్నాయి. మీనమేషాలు లెక్కించకుండా భారత్ వెంటనే స్పందించకపోతే ఈశాన్య రాష్ట్రాలకు జలప్రళయం తప్పదన్నది మన పాలకులు గుర్తుంచుకోవాలి.

తెలిసినవాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు. తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.



టాల్‌స్టాయ్

మధ్యవర్తి మాట, అడవిలోని బాట ఎంతవరకు తీసుకెళ్తాయో ఎవరికీ తెలీదు.



సెయింట్ అగస్టిన్

# ప్రజావాక్కు



### రూపాయి పతనం

చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువరికార్డు పతనాన్ని చవి చూస్తోంది. గత మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరి పై ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో రూపాయి మారకంవిలువ బలహీనంగాఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరిగి విదేశాల్లో ఉన్నత విద్య చదువుకొనే భారతీయ విద్యార్థుల విద్య, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది అని కూడా నిపుణులుఅభిప్రాయపడుతున్నారు.రానున్న రోజుల్లోనైనా రూపాయి విలువను మరింత పటిష్టం చేయాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మార్పుకు ప్రయత్నం మంచిదే

అల్లుఅర్జున్ కారణంగా మృతి చెందిన రేవతి ఉదంతం అవసరం లేనంతగా ముదిరి ఎంతదూరం వెడుతోందంటే ఆంధ్రప్రాంతానికి చెందిన టాలీవుడ్ తెరకు ముందు వెనుక నున్నవారందరిని హైద్రాబాద్‌నువదలిపోవాలనే సంకేతాలు వస్తున్నాయి. వీరంతాగత ప్రభుత్వాలపిలుపుమేరకు మద్రాసులోనున్న ఇళ్లువాకిళ్లు అమ్ముకుని హైద్రాబాద్ తరలివచ్చి స్టూడియోలు నిర్మించి,ఆస్తులుపెంచుకొని భాగ్యనగరా నికి పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టారు. ఒక్క తొక్కిసలాటవిషాద సంఘటన ఇన్నిదారుణ పరిమాణాలకుదారితీస్తుందని ఎవరూ ఊహించిఉండరు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి గారుదీన్ని అంత సీరియస్‌గా తీసుకునే విషయం కాదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### విజయవాడ ట్రాఫిక్ ఇబ్బందులు!

రాజధాని అమరావతి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడంతో విజయవాడలో ట్రాఫిక్ ఇబ్బందులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. రానున్న కాలంలో ఇది మరింత జటిలం అవుతుంది! దీనికి పరిష్కారం విజయవాడ వెస్ట్ బైపాస్ రహదారికి నగరం నుంచి లింక్ రోడ్లు నిర్మించాలి. అలాగే ఇప్పటికే ఉన్న రోడ్లు అభివృద్ధి పరిస్తే నగరంలో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుంది!

-జి. ఆర్. కృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### పోటీ ఇలా ఉండాలి

నేడు సమాజంలో అన్ని రంగాలలో పోటీ పెరిగిపోయింది. ఫలితంగాఒత్తిడిపెరుగుతుంది. పోటీఆశావాదంగా ఉత్సాహంగా ఉండాలి. నిర్మాణాత్మకంగా నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండేది అసలైన పోటీ. చాలా మటుకు నేడు అసహజకరమైన అనైతిక పోటీ రాజ్యమేలుతుంది. ఈ రకమైన పోటీలో అనర్థాలు ఆవేశాలు అహంకారాలు ఎక్కువ. కానీ అభివృద్ధి నీ కలిగించే రకమైన పోటీలో ఆలోచన ఆశావాదం ఆత్మ విశ్వాసం నిండుగా ఉంటాయి. నేటి విద్యా వ్యవస్థలో పూర్తిగా విలువలు లేని పోటీ రాజ్యమేలుతుంది. అలాగే రాజకీయాలలోకూడా. కృతిమ పోటీ ప్రపంచంలో మనిషిఅనేక విధాలుగా దిగజారుతున్నాడు. నష్టపోతున్నాడు.ఎంతో మానసిక ఒత్తిడికి గురైతున్నారు. కావునా ఏ విధమైనపోటీ అయినా సహజంగా సున్నితంగా ఉండాలి.అసలు పోటీ మనతో మనకుమాత్రమే ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సంక్షోభంలో వ్యవసాయరంగం

మన దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడానికి ఒక కనీస మద్దతు ధర రైతులకు లభించకపోవడం అని స్వామినాధన్ కమిటీ ఏనాడో తేల్చి చెప్పింది. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానేఉంది. కేంద్ర ప్రభుత్వం తక్షణం కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి వంటి తదితర 11డిమాండ్లతో ఢిల్లీసరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతునాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీననిరాహార దీక్షచేపట్టి నెలరోజులు గడిచిపోయినాఈ అంశం ఇప్పటికీపార్లమెంటులో చర్చకు నోచుకోకపోవడం బాధాకరం.

- సి.హెచ్. ప్రతాప్, కోటివీధి, శ్రీకాకుళం

### కేంద్రం తీరు సందేహాస్పదం!

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా ముందుకు దూసుకుపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి! ముఖ్యంగా ఇంతవరకు అమరావతి రాష్ట్ర రాజధానిగా కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. ప్రపంచ బ్యాంకు ఇస్తున్న రుణం కూడా ఎపిసిఆర్‌డిఎకే విడుదల చేయడం, రుణం చెల్లింపులకు బాధ్యత వహించాల్సి ఉంటుంది? అంటే రుణ భారం రాష్ట్రం మీద పడుతుంది! రాష్ట్ర పాలకులు ఈ విషయంలో ప్రజ లకు స్పష్టత నివ్వాలి?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎన్నికల సంబంధిత రూల్ సవరణ అవసరమా?

**ఎన్నికలు ముగియగానే ఇచ్చే ఓట్ల సంఖ్యకు ఫైనల్‌గా ఇచ్చే సంఖ్యకు తేడా విషయంలో సంతృప్తికర వివరణ మరిన్ని వివరాలతో ఇవ్వాలని ఓటర్లు ప్రజలు విపక్ష నాయకులు ఆశిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టిందంటే ఎన్నికల కమిషన్ల సామర్థ్యం వల్లనే! ఇంతపెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియ ఇన్నేళ్లూ సజావుగా నడవడానికి కార ణం అధికారులా, ఎన్నికల కమిషన్లూ, పోలీసులూ ప్రభుత్వా లే! చిన్నచిన్న అనుమానాలు, లోపాలూ లొసుగులు ఇంత పెద్ద వ్యవస్థ పనితీరులో వ్యక్తపర్చినంత మాత్రాన పూర్తిగా వ్యవస్థ విఫలమైనట్లు కానేకాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఈ సవరణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సూచన మేరకు తేవటం వల్లనే ఈ ఆరోపణలు వెలుగు చూశాయి.**



రావులపాటి సీతారాంరావు

మనదేశంలోని రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు కేంద్రంలోని ప్రధాన ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తున్న మాట నిజం. బాలెటు ఓటింగ్ నుంచి ఇ.వి.యం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)కు పరివర్తన చెంది దాదాపు చాలా తక్కువ విమర్శలతో దేశం అంతటా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం అంత తేలికైన పనికానేకాదు. అయితే ఒకఅంశం వివాదాస్పదంగా మారే సూచనలు ఎలక్షన్ కమిషన్ నిర్వహించే విధానానికి సవరణ తేవడంతో ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి. ఎలక్షన్ నిర్వహణలో నిజాయితీని ఎవరూ శంకించడం లేదుకానీ, కొన్ని విషయాలలో సున్నితమైన పరిష్కారాలకు బదులు అనుమానస్పద పరిష్కారాలవైపు మొగ్గు చూపుతుండటంతో అటు ప్రజలు,ఇటు రాజకీయ పార్టీలు అలాంటి పరిష్కారాలను శంకిస్తున్నాయి. ఈ సంవత్సరం డిసెంబర్ 20నాడు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు కేంద్రం ఎలక్షన్ కండక్ట్ రూల్స్‌లో సవరణను తీసుకొని వచ్చింది. పోల్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను, సిసిటీవి ఫుటేజీలను ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాన్ని ఈ సవరణ వల్ల తొలగించడం జరిగింది. సెక్యూరిటీ కారణాల వల్ల, ప్రైవసీని కాపాడటం కోసం ఈ చర్య తీసుకోవాల్సివచ్చిందని చెప్పింది. ఈ సత్వర నిర్ణయానికి కారణం పంజాబ్, హర్యానా హైకోర్టు హర్యానా ఎన్నికలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను ప్రైవేట్ సిటిజన్ పిటిషన్ వేయడం వల్ల అతనికి అందచేయాల్సిందిగా డైరక్షన్ ఇవ్వటం వల్లనే ఈ సవరణఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది అని అనుకోవటంలో ఎవర్నీ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎలక్షన్ విధానపరమైన 93(2)రూల్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లను (ప్రత్యేకంగా మినహాయించినవి తప్ప) పబ్లిక్‌తో షేర్ చేసుకోవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది. అయితే సవరించబడిన రూల్ ప్రకారం ప్రత్యేకంగా నిర్దేశించిన డాక్యుమెంట్లు మాత్రమే పబ్లిక్ పరిధిలో ఉంటాయి. ఎలక్షన్ కమిషన్ చాలా కష్టమైన బాధ్యతను విజయవంతంగా, సంతృప్తికరంగా నిర్వహిస్తున్న మాట నిజం. కానీ పోలింగ్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు, సిసిటీవిఫుటేజీలను చూడటం పబ్లిక్ పరిధిలోంచి (కొన్ని మినహాయించి) రూల్ సవరణ ద్వారా తీసి వేయడం వల్ల అనవసరపు సందేహాలకూ, ఎలక్షన్ కమిషన్ నిర్వహణ విషయంలో అనుమానాలకూ తావిచ్చినట్లయింది. రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థల కార్యనిర్వహణ విషయంలో వీసమెత్తు అనుమానాలకూ, శంకలకూ తావివ్వకూడదు.ఇలాంటి ఎమెండ్‌మెంట్స్ వల్ల ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర నిర్వహణ విషయంలో కొందరు ముఖ్యంగా ప్రతిపక్ష రాజకీయ నాయకులు పనిగట్టుకొని రాద్ధాంతం చేసే అవకాశం ఉంది.ఓటింగ్ మిషన్లు టాంపరింగ్ చేస్తున్నారన్న ఆరోపణలో అర్థం లేదు. నిజానికి అలాంటి ఆరోపణలు ఓడిపోయిన వారు కావాలనే చేస్తున్నట్లు కనపడుతున్నది. ఒక రాష్ట్రంలో గెలిచిన వారు మరో రాష్ట్రంలో ఓడిపోతే ఎన్నికల ఫలితాలు హుందాగా స్వీకరించాలి. ఒక చోట గెలుపు మరో చోట ఓటమి కంటే



మరో సాక్ష్యం అవసరమా! ఎన్నికల ఓటింగ్ మిషన్లు సక్రమంగా పనిచేస్తున్నాయని నిరూపించటానికి! అయితే ఎలక్షన్ల నిర్వహణ సక్రమంగా ఉండటమే కాదు ఉంటున్నట్లు కనపడాలి. ఏ విషయంలోనూ దాపరికం ఉండకూడదు. ముఖ్యంగా టివి సిసిల ఫుటేజీ, పోలింగ్ బూతులలో జరిగే ఓటింగ్ విధానం ఏవైనా లోపాట్లు అనుమానాలు ఉంటే తొలగించడానికి ఉపయోగపడతాయి. అలాంటి వాటినిఎన్నికలకు సంబంధించిన డాక్యుమెంట్లను బహిర్గతం చేసే అవకాశం ఇప్పటివరకూ ఉంది. సడెన్‌గా ఆ వెసులుబాటు తొలగించడమే విమర్శలకూ తావిస్తున్నది. అధికార యంత్రాంగం ఒక్కొక్కప్పుడు ఎన్నికలలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్న విమర్శలుప్రభుత్వాలు ఎదుర్కోకతప్పదు. ఇంతకు మునుపు జరిగిన ఎన్నికలలో ఇలాంటి ఆరోపణలు నిజమని కోర్టులు తేల్చబట్టే గెలిచిన కొందరు అభ్యర్థుల ఎన్నికలు కొట్టివేయబడ్డాయి. కొన్ని పోలింగ్ బూత్‌లలో పోలీసుల జోక్యం,అధికారుల పెచ్చరిల్లిన ప్రవర్తన, అభ్యర్థులు బాహాటంగా ఓటింగ్ మిషన్లను పగలకొట్టిన తీరు, లోకల్‌గా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరపకుండా కొందరు అధికారుల మితిమీరిన జోక్యం ఇలాంటివన్నీ బాహాటంగా జరిగినవే.వీటన్నిటి సాక్షాధారాలను ప్రజలు, కోర్టులు పరిశీలించడంలో ఎవరికీ అభ్యంతరం ఉండకూడదని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలలో కచ్చితంగా దర్యాప్తు జరుపుతేనే నిజం నిగ్గు తేలుతుంది. ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ ఫైనల్ ఫిగర్స్‌కూ పోలింగ్ టైమ్ అయిపోయిన తర్వాత ఎనౌన్సు చేసిన ఫిగర్స్ మధ్య వ్యత్యాసం కనపడుతున్నది. అయితే ఎన్నికల కమిషన్ చెప్పినట్లు కాలపరిమితి అయిపోయినా క్యూలలో ఉన్న ఓటర్లఓట్లను లెక్కించడంవల్ల ఫైనల్ ఫిగర్స్‌లో తేడా కనపడుతున్నది అన్నవిషయం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంబంధిత వీడియో ఫుటేజి ఇలాంటి అనుమానాలను నివృత్తి చేస్తుంది అని కొందరి అనుభవజ్ఞుల అభిప్రాయం.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా రూల్ సవరణ విషయంలో ఒక వివరణ ఇచ్చింది. అభ్యర్థులు అన్ని డాక్యుమెంట్లు,ఎలక్షన్‌కు సంబంధించిన పేపర్లు, రికార్డులు చూసుకోవచ్చు. వారి పరిశీలనకు ఈ సవరణ అడ్డురాదు అని వివరణతో స్పష్టపర్చింది. అయితే పబ్లిక్‌కు అందుబాటులో లేని ఈ ప్రక్రియను అభ్యర్థులు అడుగుతే ఎన్నికల అధికారులు అనుమతిస్తారో లేదో అన్న సందేహం చాలా మంది రాజకీయ నాయకులను వేధిస్తున్నది. ప్రైవసీ సెక్యూరిటీ కారణాలు అభ్యర్థులకు వర్తించవా?రూల్‌లో మార్పు ఏవిధంగా ఎన్నికల కమిషన్ అనుకున్న సమస్యను తొలగిస్తుంది? సంబంధిత రూల్‌ను సవరించడం సమస్యల నివృత్తికి దోహదపడుతుందో లేదో ముందు ముందు తెలు స్తుంది. ఓటింగ్ మిషన్లను తప్పుపట్టడం కూడదు అన్నది దేశంలోని చాలా మంది మేధావులకూ, ఎన్నికలను ఎన్నోసంవత్సరాల నుంచి పరిశీలిస్తున్నవారికి అర్థమవుతున్నది. ఎలక్షన్ కమిషన్ ఈ విషయంలో ఇచ్చిన వివరణ సంతృప్తికరంగానే ఉన్నది.కానీ ఎన్నికలు ముగియగానే ఇచ్చే ఓట్లసంఖ్యకు ఫైనల్‌గా ఇచ్చే సంఖ్యకు తేడా విషయంలో సంతృప్తికర వివరణ మరిన్ని వివరాలతో ఇవ్వాలని ఓటర్లు ప్రజలు విపక్ష నాయకులు ఆశిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టిందంటే ఎన్నికల కమిషన్ల సామర్థ్యం వల్లనే! ఇంతపెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియ ఇన్నేళ్లూ సజావుగా నడవడానికి కారణం అధికారులా,ఎన్నికల కమిషన్లూ, పోలీసులూ ప్రభుత్వాలే! చిన్నచిన్న అనుమానాలు, లోపాలూ లొసుగులు ఇంత పెద్ద వ్యవస్థ పనితీరులో వ్యక్తపర్చినంత మాత్రాన పూర్తిగా వ్యవస్థ విఫలమైనట్లు కానేకాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఈ సవరణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సూచన మేరకు తేవటం వల్లనే ఈ ఆరోపణలు వెలుగు చూశాయి. •

# ప్రపంచ సవాళ్లను 2025 అధిగమించగలదా!

బి.మధుపాళి

ప్రపంచ జనాభా 2024కు వీడ్కోలు పలుకుతూ రానున్న 2025లోకి కోటి ఆశలతో ప్రవేశిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి ఎదురుచూస్తున్నది. ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరం2025లోకి అడుగిడుతున్న సంధికాలంలోఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతికష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది.మరోవైపు ఉక్రెయిన్ రష్యా, ఇజ్రాయిల్‌పాలస్తీనా యుద్ధాలతోపాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ 2025లోనైనా కాల్పుల విరమణలతో చక్కటి పరిష్కారాలు దొరకాలని ఆశ పడుతున్నది. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు,వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025నాటికి మూడు దశాబ్దాలు పూర్తికావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొనవచ్చును. గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడడంతో పాటు సూడాన్, సిరియాలాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొనిఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజాదాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. ఈ సంక్షోభాలతో చమురు, ఆహార ధాన్యాలు, వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్30 సదస్సును 2025లో బ్రెజిల్, బేలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటివరకు ఐరాస పాత్రచాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగంలేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించేవరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం,అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికకావడం, దక్షిణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలల తోపాటు గత కొన్నేళ్లుగా మానవాళినా వెంటాతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్యపరిరక్షణ, నీటికాలుష్యం,నగరాల్లో గాలి కాలుష్యం, నేలఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవవైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్‌నేరాల విష వలయాలు, అంటువ్యాధులదాడి, కోవిడ్19 లాంటి మహమ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్రప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమసుస్థిర భవితను తామేరచించుకోవాలి. •

# సూడాన్ దేశంలో హడలెత్తిస్తున్న కరవు

డి.జె.మోహన్‌రావు

సూడాన్ ఇటీవలి చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆకలి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. సుదీర్ఘమైన కరవుతో అల్లాడుతుంది. మానవతా సహాయం లేకుంటే వందల, వేల మంది ఆకలితో మరణించవచ్చు. ముగ్గురు పిల్లలలో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. 'కరవు మానవ బాధ అత్యంత తీవ్రమైన వ్యక్తీకరణ. ఇది మనుగడకు అవసరమైన వ్యవస్థలు,వనరుల వినా శకరమైన పతనాన్ని సూచిస్తుంది' అని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి)తాజా నివేదిక పేర్కొం ది. ఐపిసి కరవు సమీక్షా కమిటీ తాజా నివేదిక సూడాన్‌లో కనీసం ఐదు ప్రదేశాలలో కరవు పరిస్థితులున్నాయని సూచి స్తున్నాయి. వీటిలో ఉత్తర డార్ఫూర్‌లోని స్థానభ్రంశం శిబిరాలు, దక్షిణ కోర్డోఫాన్‌లోని పశ్చిమ నుబాపర్వతాలు ఉన్నాయి. రాబోయే నెలల్లో మరో ఐదు ప్రాంతాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించారు. ఇది కేవలం ఆహారం లేకపోవడం మాత్రమే కాదు, ఆరోగ్యం, జీవనోపాధి, సామా జిక నిర్మాణాలను తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తుంది. మొత్తం సమాజాలను నిరాశా నిస్పృహలో ఉంచుతుంది. భద్రతా పరిస్థితులు అనుమతించిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయానికి మద్దతు ఇచ్చినప్పటికీ, కొనసాగుతున్న సంఘర్షణ వ్యవసాయ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించింది. రైతులు పొలాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని, పంటలను కొల్లగొట్టారని లేదా నాశనం చేశారని నివేదిక తెలిపింది.నిర్వాసిత కుటుంబాలు, ముఖ్యంగా జనావాసాలు, ప్రభుత్వ భవనాలలో ఉన్నవారు పంట ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు. ఐపిసి ఫేజ్ 4 (ఎమర్జెన్సీ)లో 81లక్షలమంది, ఫేజ్ 5 (విపత్తు)లో 6,38,000 మంది ఉన్నారు. ఫేజ్ 3 (సంక్షోభం)లో 1.59 కోట్లకు పెరిగింది. ఐపిసి ఫేజ్ 3క్లిష్టమైన ఆహార అంతరాలు లేదా సంక్షోభ వ్యూహాలపై ఆధారపడటం ద్వారా గుర్తించబడుతుం ది. ఫేజ్ 4 తీవ్రమైన పోషకాహార లోపం లేదా అత్యవసర పరిస్థితిని ఎదుర్కునే స్థితిని కలిగి ఉంటుంది. ఫేజ్ 5ఆకలి, మరణంతోపాటు తీవ్రమైన పోషకాహార లోపంతో కరవును సూచిస్తుంది. ఐపీసీ ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహారం, పౌష్టికాహారం అందుబాటులో క్షీణిస్తుండటంతో సూడాన్‌లో ఆహార భద్రత పరిస్థితి వేగంగా క్షీణించడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తంచేశారు. సూడాన్ దేశంలో ప్రస్తుత పరిస్థితికి కారణం అధికారం, పలుకుబడి కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరుసుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమైంది. క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా



చేసింది. జూన్ 2024నాటికి స్థానభ్రంశం చెందినవారిసంఖ్య దాదాపు 1.2కోట్లకు చేరుకుంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50కోట్ల) సగానికి పైగా అవసరంలో ఉన్నారు. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత ఇరవై నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది.వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహా తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లుఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలుపండించగల ప్రజలసామర్థ్యాన్ని తీవ్రంగాదెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది.దక్షిణ సూడాన్‌లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడంవలన ఐదు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రతి సంవత్సరం ప్రపంచ మానవతా సంక్షోభాల అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ 'ఎమర్జెన్సీ వాచ్‌లిస్టు' లో సూడాన్ మొదటి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం,ఆర్థికసంక్షోభం,ఆరోగ్య సంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. 2025లో సూడాన్ సంక్షోభం, పొరుగు దేశాలపైదాని ప్రభావం మరింత పెరగకుండా నిరోధించడానికి, ప్రాణాలను కాపాడటానికి శత్రుత్వాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరాన్ని గుటెరస్ నొక్కి చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణద్వారా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి పార్టీలను దగ్గర చేయడానికి, మానవతా చర్యలకు నిధులను పెంచడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు,సహకారాన్ని ఆయన విజ్ఞప్తిచేశారు. తక్షణమే యుద్ధ విరమణ చేస్తేనే సంక్షోభం తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చని ఐపీసీ నివేదిక స్పష్టంచేసింది. ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలలో సురక్షితమైన, అంతరాయంలేని స్థిరమైన మానవతా ప్రాప్యతను పునరుద్ధరించాలని, బహుళ రంగాల మానవతా సహాయాన్ని గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చింది. అలాగే, తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్సను పెంచాలని, బలహీనమైన కుటుంబాలు తమను తాము నిలబెట్టుకోవడంలో సహాయపడటానికి ముఖ్యమైన వ్యవసాయ సహాయాన్ని అందించాలని మెరుగుపరచడానికి విశ్లేషించని ప్రాంతాల్లో ఆహార భద్రత, పోషకాహార సర్వేలను నిర్వహించాలని పిలుపునిచ్చింది. •

30-12Pg5.qxd:30-12Pg5.qxd 1/1/02 6:12 AM Page 1



# 'మహా కుంభ్' ఒక ఐక్యతా మేళా

## భారతీయ సినిమాను ఉన్నతశ్రేణిలో నిలిపిన రాజ్‌కపూర్, అక్కినేని, తపన్ సిన్హా

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో 117వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పలు విషయాలు పంచుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు చేసిన అవిరళ కృషిని కొనియాడారు. తెలుగు సినిమాను ఆయన మరో స్థాయికి తీసుకువెళ్లారని ప్రశంసించారు. నాగేశ్వరరావు సినిమాల్లో భారతీయ సంప్రదా యాలు, విలువలను చాలా చక్కగా చూపిం చేవారని గుర్తు చేసుకున్నారు. బాలీవుడ్ దర్శ కుడు తపన్‌సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్‌కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. భారతీయ చలనచిత్ర రంగంవైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ప్రధాని అన్నారు. తొలిసారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను వచ్చే యేడాది మన దేశంలో నిర్వహించబోతున్నామని ప్రధాని చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని తెలిపారు. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ రాజ్యాంగం భారతీయులందరికీ ఓ మార్గ నిర్దేశకం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్ర గ్రంథంపై ప్రజలు తమ అభిప్రాయాలను విడియోలుగా రూపొందించి ఈ వెబ్‌సైట్‌లో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ 75 యేళ్ల సంబరాల్లో ప్రజలను భాగం చేయాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించామన్నారు. అంతే కాకుండా ఈ వెబ్‌సైట్ లో అనేక భారతీయ భాషల్లో రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసు కువచ్చామని అన్ని భాషల వారు రాజ్యాంగ పీఠికను అనేక విషయాలను చదివి అర్థంకాని వాటిపై ప్రశ్నలు సైతం అడగవచ్చని ప్రధాని తెలిపారు.

జనవరి 13 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరగనున్న మహాకుంభ మేళాను ఐక్యతా మేళాగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన టూర్ ప్యాకే జీలు, వసతి వంటి సమాచారం తెలుసుకోవడానికి భక్తులకు ఎఐ చాట్‌బాట్ (ఎఐ) 11 భారతీయ భాషల్లో అందు బాటులో ఉంటుందన్నారు. అందులోని డిజిటల్ నావిగేషన్ సహాయంతో భక్తులు కుంభమేళాలోని వివిధ ఘాట్‌లు, దేవా లయాలు, సాధువుల శిబిరాలను చేరు కోగలుగుతారని పేర్కొన్నారు. కుంభ మేళాలో తప్పిపోయిన వారిని కనుగొనడానికి ఎఐ ఆధారిత కెమెరాలను, డిజిటల్ లాస్ట్ ఫౌండ్ సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్ర మంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లు సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు.



## యమునలో మన్మోహాన్ అస్థికలు నిమజ్జనం


**న్యూఢిల్లీ, డిసెంబరు 29:**మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ అస్థికలను యమునా నదిలో నిమజ్జనం చేశారు. శనివారం ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరగగా ఆదివారం ఉదయం అక్కడి నుంచి ఆయన కుటుంబసభ్యులు అస్థికలను సేకరించారు. అనంతరం యమునా నది సమీపంలోని 'మజ్ను కాతిలా' గురుద్వారా సమీ పంలో కుటుంబసభ్యులు సిక్కు సంప్రదాయం ప్రకారం ఆయన అస్థికలను నిమజ్జంచేశారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ సతీమణి గురుశరణ్‌కౌర్, కుమార్తెలు ఉపిందర్‌సింగ్, దమన్ సింగ్, అమృత్‌సింగ్‌తోపాటు బంధువుల పాల్గొన్నారు. ఆచారాల్లో భాగంగా జనవరి 1న ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూమార్గ్‌లోని మన్మో హన్ సింగ్ అధికారికనివాసంలో అఖండ్ పథ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 3వ తేదీన పార్లమెంట్ కాంప్లెక్స్ సమీపంలోని రకాబ్‌గంజ్ గురుద్వారావద్ద భోగ్ వేడుక, అంతిమ్ అర్దాస్, కీర్తన్ జరగనున్నాయి. వయోసంబంధిత సమస్యలతో మన్మోహన్‌సింగ్ ఈనెల 26నరాత్రి ఢిల్లీ ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన విషయం విదితమే.

## చైనాలో 200 ప్రత్యేక జైళ్ల నిర్మాణం

### సిఎన్ఎన్ కథనంలో వెల్లడి

**బీజింగ్, డిసెంబరు 29:** చైనాలో ప్రభుత్వం సరికొత్తగా 200 ప్రత్యేకమైన జైళ్లను నిర్మిస్తోంది. అధ్యక్షుడు జిన్‌పింగ్ చేపట్టిన అవినీతి వ్యతిరేక కార్యక్రమంలో వినియోగించేందుకు వీలుగా వీటిని నిర్మిస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్ల మీడియా సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది. వీటిని లియుజూ కేంద్రాలుగా వ్యవహరిస్తున్నారు. వీటిల్లో అనుమానితులను కుటుంబంతో కలవకుండా న్యాయసాయం అందించకుండా దాదాపు 6 నెలల వరకు బంధించి ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 2012లో జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీపై పట్టు బిగిస్తున్నారు. వరుసగా అధికారం చేపట్టడం ఇది మూడోసారి. ఆయన మొదటి నుంచి అవినీతిపై పోరాటం పేరిట తన అసమ్మతి వర్గాన్ని జైలులో వేస్తారన్న విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే గతంలో ఉన్న షుయాంగి వ్యవస్థకు చెడ్డపేరు రావడంతో తాజాగా లియుజూ కేంద్రాలతో భర్తీ చేయనున్నారు. 24 గంటలూ గస్తీ, నిఘా కెమెరాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నారు.

వీటిల్లో కేవలం కమ్యూనిస్టు పార్టీ అధికారులేకాదు, అధికారులు, సివిల్ సర్వెంట్లు, హైప్రొఫైల్ వ్యక్తులు, వ్యాపారవేత్తలు వంటి వారిని లక్ష్యంగా చేసుకోనున్నట్లు తెలుస్తోంది. 2017-2024 మధ్యలో 210 లియుజూ సెంటర్లను నిర్మించడమో, విస్తరించడమో చేశారు. ఇక్కడ బంధించిన వారిని కనీసం సరిగ్గా నిద్ర కూడా పోనీయరు. వారి దాదాపు 18 గంటల సేపు కూర్చొనే ఉండాలని ఈ కేంద్రాల్లో పనిచేసిన మాజీ అధికారి ఒకరు తెలిపారు.



ఈ కేంద్రాలను నిర్మించడానికి ప్రత్యేకమైన నిబంధనలున్నాయి. 2023 నుంచి 2027 వరకు నిర్మాణం చేపట్టే వాటిల్లో ఖైదీలు తమకు తాము ఎటువంటి హానీ చేసుకోవడానికి వీల్లేకుండా చూడనున్నారు. ఇందుకోసం ప్యాడెడ్ వాల్, యాంటీ స్లీప్ సర్ఫేస్ వంటివి నిర్మించనున్నారు.

## గంటకు 450 కి.మీ వేగంతో ప్రయాణించే బుల్లెట్ ట్రైన్‌ను ఆవిష్కరించిన చైనా



**బీజింగ్, డిసెంబరు 29:** చైనా వరుసగా ఆవిష్కరణలను ప్రపంచానికి చూపిస్తోంది. తాజాగా గంటలకు అత్యధికంగా 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల బుల్లెట్ రైలును ప్రపంచానికి పరిచయం చేసింది. దీనిని సిఆర్450గా వ్యవహరిస్తోంది. గంటలకు 400 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంది. ఈ రైల్ డిజైన్ చాలా నాజుగ్గా, బుల్లెట్ షేప్ ముక్కుతో ఉంటుందని చైనా రైల్వే వెల్లడించింది. ఇది అత్యధికంగా గంటకు 450 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని తెలిపింది. ఇది వినియోగంలోకి వచ్చే నాటికి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని చెప్పింది. ఈ ట్రైన్ బీజింగ్ నుంచి షాంఘైకి కేవలం 2.5 గంటల్లోనే ప్రయాణించగలదు. గతంలో ఈ ప్రయాణానికి నాలుగు గంటల సమయం పట్టేది. ప్రస్తుతం చైనాలోని హైస్పీడ్ రైలు వ్యవస్థ అతిపెద్దది. మొత్తం 45,000 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. ఈ యేడాది సెప్టెంబర్‌లోనే చైనా ప్రభు త్వరంగ రైల్వే సంస్థ సిఆర్450 ప్రొటోటైప్‌ను డిసెంబర్‌లో పరీక్షిస్తామని పేర్కొంది. చైనా 14వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీని కింద హైస్పీడ్ రైళ్లు, వంతెనలు, ట్రాక్‌లు, సొరంగాలు నిర్మించనున్నారు. ఈ రైలు బాడీ బరువు కేవలం 10 టన్నులు మాత్రమే. ప్రస్తుతం సిఆర్ 400 మోడల్ కంటే ఇది 12 శాతం తక్కువ. విద్యుత్తును కూడా 20 శాతం తక్కువగానే వినియోగించుకుంటుందని అధికా రులు చెబుతున్నారు. ఇక గత మోడల్ కంటే అదనంగా 50 కిలోమీటర్ల అధిక వేగంతో ప్రయాణించగలదు. ఇంజిన్ పరీక్షల్లో ఇది అత్యధికంగా గంటలకు 453 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. చైనా రెండ్రోజుల క్రితమే ఆరో తరానికి చెందినదిగా చెబుతున్న జె 36 యుద్ధ విమానాన్ని ఆవిష్కరించింది. సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూలో దీనిని అభివృద్ధి చేసినట్లు భావిస్తున్నారు. దీనికి మూడు ఇంజిన్లు అమర్చినట్లు భావిస్తున్నారు. ఇది అమెరికాకు చెందిన ఎఫ్ 35, ఎఫ్ 22 రాప్టర్లను సవాలు చేయగలదని చెబుతున్నారు.



## రష్యాలోని కర్స్క్‌లో ఊచకోతకు గురవుతున్న ఉక్రెయిన్ సైనికులు

**కీవ్, డిసెంబరు 29:**రష్యాలోని కర్స్క్ ప్రాంతాన్ని అనూహ్య రీతిలో స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ సైనికులు ఇప్పుడు అక్కడ ఊచకోతకు గురవుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత రష్యాలో కొంత భూభాగాన్ని ఆక్రమించిన మొట్టమొదటి దేశం తమదేనన్న ఉక్రెయిన్ల మురిపెం ఆవిరైపోయింది. రష్యన్ల భీకర దాడి ఉక్రెయిన్‌ను గుక్కతిప్పుకోనివ్వడం లేదు. ఉక్రెయిన్ సైనికులు రష్యన్లను ఎదుర్కొనలేక పోతున్నారు. అలాగని వెనుదిరగలేక పోతున్నారు. మొత్తం 50,000 మంది రష్యన్, ఉత్తరకొరియా సైనికులు ఉక్రెయిన్ దళాలపై విరుచుకుపడుతున్నారు. వేల సంఖ్యలో ఉక్రెయిన్ సైనికులు చనిపోతున్నారు. మరెందరో గాయపడ్డారు. ఆగస్టులో కర్స్క్‌లో తాను ఆక్రమించిన 984 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఇప్పుడు 40 శాతాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. తమ సైనికులు పోరాడటానికి నిరాకరిస్తున్నారని, ఉన్నతాధికారుల ఆజ్ఞలను సవాలు చేస్తున్నారని ఉక్రెయిన్ దళాల అధికారులు చెబుతున్నారు. మేము ఎక్కడున్నామో, రష్యన్లు ఎక్కడి నుంచి వచ్చిపడతారో కూడా అర్థం కావడం లేదు. మా అధీనంలో ఎంత భూమి ఉందో, రష్యన్ల చేతికి ఎంత భూభాగం వెళ్లిందో కూడా తెలియడంలేదని ఒక కమాండర్ వాపోయారు.

### మహాకుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు

# 11 భారతీయ భాషల్లో ఎఐ చాట్‌బాట్!



**లక్నో, డిసెంబరు 29:** మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సైతం తన మన్‌కీ బాత్‌లో మహా కుంభమేళాను ప్రస్తావించారు. దీన్ని ఐక్యతా మేళాగా పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, సంస్కృతి, భద్రత, ఆధునికతల మేళవింపుగా ఈ వేడుకను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సాంస్కృతిక శాఖ తెలిపింది. భద్రత కోసం పారామిలిటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది మోహరింపు. కృత్రిమ మేధ సాంకేతికతతో కూడిన 2700 కెమెరాల ఏర్పాటు. తొలిసారి అండర్‌వాటర్ డ్రోన్ల విని యోగం. పోలీస్‌స్టేషన్‌లలో సైబర్ హెల్ప్ డెస్క్ లు, 56 మంది సైబర్ వారియర్ల బృందం అందుబాటులో. కుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు 11 భారతీయ భాషల్లో ఎఐ చాట్‌బాట్ శస్త్రచికిత్స, రోగనిర్ధారణ సౌకర్యాలతో కూడిన తాత్కాలిక ఆసుపత్రులు.. ఏకకాలంలో 200 మందికి చికిత్స అందించగల భీష్మ క్యూబ్ ఏర్పాటు. నేత్ర కుంభ్ శిబిరం ద్వారా అయిదు లక్షల మంది యాత్రికులకు కంటి పరీక్షలు, మూడు లక్షలకు పైగా కళ్లద్దాల పంపిణీకి చర్యలు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు వేలాది టెంట్లు, షెల్టర్లతో మహా కుంభ్‌నగర్ ఏర్పాటు. గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానం. మార్గనిర్దేశం చేసేందుకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషలతో కూడిన 800 బోర్డుల ఏర్పాటు. 92 రోడ్ల పునర్నిర్మాణం, 17 ప్రధాన రహదారుల సుందరీకరణ పనులు. అదేవిధంగా 30 తేలియాడే వంతెనల నిర్మాణం. అవాంఛనీయ ఘటనలు జరిగితే సకాలంలో స్పందించేలా పకడ్బందీ ఏర్పాట్లు. అత్యాధునిక బహుళవిపత్తు ప్రతిస్పందన వాహనాల మోహరింపు. అగ్నిప్రమాదాలను కట్టడి చేసేందుకు నాలుగు ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్స్ వాహనాలు అందుబాటులోకి. లైటింగ్ కోసం సౌరశక్తి, పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్‌పై నిషేధం. దేశ సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయాగ్‌రాజ్‌లో కళాగ్రామ్ ఏర్పాటు.

## జమ్మూ కాశ్మీర్‌లో పైచేయి సాధిస్తున్న భద్రతా బలగాలు

### 2024లో 75 మంది ఉగ్రవాదుల హతం, పాక్ ముష్కరులే అధికం



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నిత్యం ఉగ్రపోరుతో సతమతమవుతున్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భద్రతా బలగాలు మరోసారి పైచేయి సాధించాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు పోలీసుల కాల్పుల్లో 75 మంది ఉగ్రవాదులు హతమవగా ఇందులో అత్యధికం పాకిస్తాన్ ప్రేరేపిత ముష్కరులేనని పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద 17 మంది ఉగ్రవాదులు పోలీసు, మిలటరీ కాల్పుల్లో హతమయ్యారు. ఇదే సమయంలో కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల ఎదురు కాల్పుల్లో 26 మంది హతమయ్యారు. ఇక కాశ్మీర్‌లో ఈ ఏడాది భద్రతా బలగాల కాల్పుల్లో ఎక్కువగా జమ్ము, ఉధంపూర్, కథువా, దోడా, రాజౌరిలలోనే ఉగ్రవాదులు మరణించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి కాశ్మీర్ లోయలో అక్రమంగా ఇక్కడ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు అనేక మంది ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఇదే సమయంలోని బారాముల్లా, బందిపోరా, కుప్వారా, కుల్గాం జిల్లాలలో విదేశీ ఉగ్రవాదులు పలువురు పోలీసు, మిలటరీ కా ల్పుల్లో హతమయ్యారు. ఈ తొమ్మిది జిల్లాలలో అత్యధికంగా బారాముల్లా జిల్లాలో అత్యధికంగా తొమ్మిది ఎన్‌కౌంటర్లు జరగగా 14 మంది విదేశీ ఉగ్రవాదులు హతమయ్యారు. బారాముల్లాలో ని ఊరీ సెక్టార్‌లో గల సబురా నాలా ప్రాంతం, మెయిన్ ఊరీ సెక్టార్, కమల్‌కోట్‌చ ఊరీ అంతర్జాతీయ నియంత్రణ రేఖ వెంబడి, చక్ తప్పర్ క్రిరి, నౌపోరా, హడిపోరా, సాగిపోరా, నాటర్ గామ్, రాజ్‌పూర్ లోని లోయ ప్రాంతాలలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలుమార్లు మాటు వేసి మిలటరీ జవాన్లు, పారా మిలటరీ జవాన్లను దాడిచేసి హత్య చేశారు. దీనికి ప్రతీగా భద్ర త బలగాలు, మిలటరీ బలగాలు సంయుక్తంగా ఈ ప్రాంతంలో కొంతకాలంగా గస్తీ నిర్వహి స్తూ ముష్కరులపై పైచేయి సాధించసాగాయి. ఇక ఈ ఏడాది జమ్మూ కాశ్మీర్‌లో 60 ఉగ్ర దాడులు జరగగా 32 మంది పౌరులు, 26 మంది భద్రతా బల గాలతో పాటు మొత్తం 122 మంది మరణించారని జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగం వెల్లడించింది.

# నేటి రాత్రి బహుళ ప్రయోజనాల రాకెట్ ప్రయోగం

### రెండు ఉపగ్రహాలు, 24 పేలోడ్లతో నింగికి ఎగరనున్న పిఎస్ఎల్‌వి-సి60

### షార్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పర్యటన

### రాకెట్ ప్రయోగ సన్నాహాలతో పాటు కీలక అంశాలపై చర్చ

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం బహుళ ప్రయోజనకారి అయిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ప్రయోగానికి సిద్ధమయింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ రాకెట్. ఈ సిరీస్‌లో ఇప్పటికి ఇన్ని ప్రయోగాలు జరిగినప్పటికీ ఏదో ఒక కొత్తదనాన్ని శాస్త్రవేత్తలు ఆవిష్కరిస్తూనే ఉన్నారు. ఈ సారి కూడా స్పేడెక్స్ ఉపగ్రహాలతో అంతరిక్షంలో సరికొత్త విన్యాసాలకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. రెండు ఆర్బిట్లలో ప్రవేశించే ఉపగ్రహాలు క్రమేణా దగ్గరై ఒకేచోట అనుసంధానం చేయబడే ప్రక్రియ ఇస్రోకు కొత్తదే. ఈ విధంగా అంతరిక్షంలోకి చేరిన ఉపగ్రహాలు ఒక్కచోట చేరితే భవిష్యత్‌లో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. అంతరిక్షంలో ఇస్రో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్న తర్వాత మన ప్రయోజనాల కోసం ప్రయోగించే ఉపగ్రహాలన్నీ ఒక సమూహంగా చేరి విలువైన సమాచారం సేకరించి భూమికి అందిస్తాయని శాస్త్రవేత్తల ధీమా. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాల తయారీలో కూడా ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత శక్తివంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అమర్చి ఉన్నారు. బెంగళూరు యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో ఈ రెండు ఉపగ్రహాలను రూపొందించారు. ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న స్పేడెక్స్ ఉపగ్రహాలు భూమికి 476 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. మొదట స్పేడెక్స్-బి ఉపగ్రహం 909 సెకన్లకు రాకెట్ నుంచి విడిపోతుంది. అనంతరం మరో మూడు సెకన్ల వ్యవధిలోనే స్పేడెక్స్-ఎ విడిపోతుంది. ఈ రెండు ఉపగ్రహాలు విడిపోయిన తర్వాత కక్ష్యను మార్చుకుంటూ ఉపగ్రహాలు కిందికి దిగే ప్రక్రియ మొదలవుతుంది.



**హీట్ షీల్డ్‌లో అమర్చిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలు, రాకెట్ నాలుగవ దశ చుట్టూ ఏర్పాటు చేసిన 24 పేలోడ్లు**

**అంతా పూర్తవడానికి 95 నిమిషాలు:** కీలక ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరిన తర్వాత కక్ష్యను మార్చుకునే కార్యక్రమం ఈ సారి ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. 15 నిమిషాలకు రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలు విడిపోయిన తర్వాత ఈ కక్ష్య మార్పు ఉంటుంది. సుదీర్ఘ సమయం అనంతరం రెండుసార్లు ఆర్బిట్ మార్పులో నాలుగవ దశ అంటుకోవడం, మళ్లీ కటాఫ్, మళ్లీ స్టార్ట్, మళ్లీ కటాఫ్‌లతో నాలుగవ దశ భూమికి దగ్గరగా ప్రవేశిస్తుంది. ఈ తరుణంలో రాకెట్ శీర్షభాగంలో అమర్చిన 24 పేలోడ్లు అక్కడక్కడా విసిరి వేయబడతాయి. ఈ 24 పేలోడ్లు భూమికి దగ్గర కక్ష్యలోకి చేరి రాకెట్ ప్రయోగం పూర్తి కావడానికి 95 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. అయితే మనకు అత్యంత ముఖ్యమైన స్పేడెక్స్ ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన వెంటనే ఈ ప్రయోగం దాదాపుగా విజయవంతమైనట్లే అని శాస్త్రవేత్తలు అంటున్నారు.

**స్ట్రాపాన్ బూస్టర్లు లేని ప్రయోగం:** ఉపగ్రహాల బరువు తక్కువగా ఉన్న కారణంగా పిఎస్ఎల్‌వి-సి60 స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా రూపొందించారు. ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు, 229 టన్నుల బరువు కలిగిన నాలుగు దశల పిఎస్ఎల్‌వి రాకెట్లో రెండు, నాలుగవ దశలు ద్రవ ఇంధనం కలిగి ఉంటాయి. ఒకటి, మూడవ దశలు ఇప్పటికే ఘన ఇంధనంతో నింపి ఉన్నారు. ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించిన శాస్త్రవేత్తలు రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనం నింపే పనిలో నిమగ్నమయ్యారు. 25 గంటల కౌంట్‌డౌన్ అనంతరం సోమవారం రాత్రి 9.58 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ముందురోజే షార్‌ను చేరుకున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కౌంట్‌డౌన్ సమయంలో ఇక్కడే ఉంటున్నారు. ఈ మధ్యలో ఆయన ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టు గురించి సీనియర్ శాస్త్రవేత్తలతో సమావేశం కానున్నట్లు తెలిసింది. షార్‌లో త్వరితగతిన నిర్మాణం జరుగుతున్న గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం తయారవుతున్న రాకెట్ హెచ్ఎల్‌విఎం3-జి1ను సందర్శిస్తారు. మరో భారీ రాకెట్ ఎల్‌విఎం3-ఎం5ను కూడా ఆయన సందర్శించే అవకాశం ఉంది. భవిష్యత్‌లో షార్‌కు వస్తున్న వివిధ ప్రాజెక్టుల గురించి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో కూడా ఇస్రో ఛైర్మన్ సమావేశం కానున్నారు. 31వ తేదీ ఉదయం వరకు ఇస్రో ఛైర్మన్ షార్‌లోనే ఉండి అనంతరం తిరుగు ప్రయాణమవుతారని తెలిసింది. జనవరిలో జరిగే 100వ రాకెట్ ప్రయోగం జిఎస్ఎల్‌వి- ఎఫ్15కు దేశంలోని ప్రముఖులు విచ్చేసే అవకాశం ఉన్న కారణంగా ఈ సారి ఛైర్మన్ మూడురోజుల పాటు షార్‌లో ఉండి కొన్ని ఏర్పాట్లలో పాలు పంచుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.

### భారత రాజ్యాంగంపై వినూత్న ప్రచారం చేపట్టిన కేంద్రం

## రాజ్యాంగం పీఠిక చదివి సర్టిఫికెట్ పొందే అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఓ వినూత్న ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టిని, ఈ పవిత్ర గ్రంథం రూపకల్పనలో వారు చేసిన విశేష కృషిని ప్రజలకు ముఖ్యంగా యువతకు తెలియజేసేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. రాజ్యాంగం పీఠికను చదివి ఆ వీడియోను రికార్డు చేసి వెబ్‌సైట్‌లో షేర్ చేయడం ద్వారా ఓ సర్టిఫికెట్‌ను పొందవచ్చు. ఈ క్యాంపెయిన్‌లో భాగస్వాములయ్యేందుకు వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లో హోమ్ పేజీ కి వెళ్లగానే హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్ పేరుతో రాజ్యాంగ పీఠికను ఉంచారు. అక్కడ పార్టిసిపేట్ అనే బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా ఎంచుకున్న భాషలో రాజ్యాంగ పీఠికను చదవవచ్చు. సర్టిఫికెట్ పొందాలంటే తొలుత వ్యక్తిగత వివరాలు ఎంటర్ చేయాలి. రాజ్యాంగ పీఠికను చదువుతున్న వీడియోను అక్కడే కెమెరా ఆన్ చేసి రికార్డు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వీడియోను అప్‌లోడ్ చేసి సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హోమ్ పేజీలో నోయువర్ కాన్స్టిట్యూషన్ అనే ట్యాబ్‌ని క్లిక్ చేస్తే భారత రాజ్యాంగంలోని విభిన్నమైన అంశాలపై ప్రశ్నలుఅడిగి సమాధానాలు తెలుసుకోవచ్చు. కాన్స్టిట్యూషన్ అనే బటన్‌పై క్లిక్ చేస్తే రాజ్యాంగ ప్రతిని పొందవచ్చు. నచ్చిన భాషను ఎంచుకుని రాజ్యాంగాన్ని చదవవచ్చు. తెలుగులో 423పేజీలతో కూడిన రాజ్యాంగం పుస్తకాన్ని పొందవచ్చు. మేకింగ్ ఆఫ్ కాన్స్టి ట్యూషన్ అనే ట్యాబ్‌పై క్లిక్‌చేస్తే భారత రాజ్యాంగ రూపకల్పన కోసం రాజ్యాంగ సభలో జరిగిన చర్చలు, అనేక అరుదైన నివేదికలను చూడవచ్చు.

## ఒడిశా నుంచి బస్సులో గంజాయి చాక్లెట్ల తరలింపు: యువకుడి అరెస్టు

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గోవా మద్యం పట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఒడిషా నుంచి ట్రావెల్స్ బస్సులో గంజాయి చాక్లెట్లు తరలిస్తున్న ఓ యువకుడిని కోదాడ వద్ద అబ్కారీ పోలీసులు అరెస్టు చేశారు, పట్టుబడ్డ యువకుడిని ఒడిషాకు చెందిన అనిల్ కుమార్‌గా గుర్తించారు. ఇతని వద్ద వెయ్యి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చూసేందుకు మామూ లు చాక్లెట్లుగా వున్న గంజాయి చాకెట్లలో లోపలి భాగంలో చిన్న మోతాదులో గంజాయిని వుంచుతారు. కాగా ఈ చాక్లెట్లను అనిల్ కుమార్ తనకు బాగా నమ్మకం వున్న వ్యక్తులకు 30 రూపాయలకు ఒక చాక్లెట్ అమ్ముతున్నాడని తేలింది. నిందితుడిని రిమాండుకు తరలించారు. కాగా మరో ఘటనలో గోవా నుంచి హైదరాబాద్‌కు అక్రమ మద్యం తరలిస్తుండగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. గోవా నుంచి సికింద్రాబాద్ వస్తున్న వాస్కోడిగామ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా 43 మద్యం బాటిళ్లను పలువురు ప్రయాణీకుల వద్ద గుర్తించి వాటిని జప్తు చేశారు. మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న వారిని అబ్కారీ సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

30-12Pg6exHMNWJQE.qxdo/p:30-12Pg6exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1



# కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల మృతి

## దుర్గంధంపై విచారణకు ఆదేశించిన డి.సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ తీరంలో ఇటీవల కాలంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళు మరణిస్తుండటంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తాబేళ్ళు మృతి చెందడానికి గల కారణాలను తెలుసుకొని, కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు.కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెలువడడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు విడుదల విషయంపై ఉప ముఖ్యమంత్రి పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ కృష్ణయ్య, పీసీబీ కాకినాడ రీజనల్ ఆఫీసర్ శంకరరావుతో ఫోన్లో మాట్లాడారు. యూనివర్సల్ బయోఫ్యూయల్స్ సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలన చేపట్టారు నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వెలువడుతున్నాయని తేలింది. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలియచేశారు.

# కూచిపూడి నాట్యానికి ప్రభుత్వం చేయూత

## మంత్రి దుర్గేష్ హామీ

**విజయవాడ, డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** కూచిపూడి నృత్యం అజరామరంగా విరాజిల్లే విధంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. . కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో ఆదివారం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో చిత్రపటాలను సందర్శించి, నూతన స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం నృత్య ప్రదర్శనలు వీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, మైన్స్ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణం రాజు, స్థానిక ఎమ్మెల్యే వర్లకుమార్ రాజు కల్చరల్ కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాటాడారు. 50 అడుగుల ఏకశిలపై కూచిపూడి నృత్య భంగిమలతో పతాకాన్ని ప్రపంచానికి సమర్పించడం అద్భుతమని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కూచిపూడి నృత్యం ఆవిర్భవించిన ఏపీలో ఆదరణ లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మనది అని చెప్పుకొని సాంస్కృతిక, సాంప్రదాయ కళలు అంతరించిపోకుండా చూసుకునే బాధ్యత అందరిపై ఉందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కూచిపూడి నృత్యాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత జిల్లా వాసిగా తాను తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కళల గురించి ఎప్పుడు మాట్లాడిన నోటి వెంట ముందుగా వచ్చేది కూచిపూడి గురించే అని గుర్తుచేశారు. కూచిపూడి నృత్య కళాకారులను ప్రోత్సహించేలా... ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.



సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో చిత్రపటాల ప్రదర్శన ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్, ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు

రాష్ట్రంలోని అన్ని శాఖల సమన్వయంతో, స్థలాలు కేటాయించి కూచిపూడి క్షేత్రాల ఏర్పాటుతో భావితరాలకు కూచిపూడి నృత్యాన్ని చేరువ చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

ఆంధ్ర సాంప్రదాయ నృత్య కళ కూచిపూడిని అత్యున్నత స్థాయికు తీసుకెళ్లడంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను అంకితం చేశారని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాల క్రితం సిద్ధేంద్ర యోగి క్షేత్రం మీదుగా ఆవిర్భవించిన కూచిపూడి నృత్యం నేడు ప్రపంచవ్యాప్తంగా దశదిశలా విరాజిల్లుతుందని తెలిపారు. భాషకు, సంస్కృతికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని చెప్పారు. దురదృష్టవశాత్తు మన భాషను, సంస్కృతిని, సాంప్రదాయాన్ని అంతం చేసే ప్రభుత్వమే ఐదేళ్లుగా ఉందని నాలాంటి వాళ్లు ఎంతో బాధపడే వాళ్లమని.. కానీ నేడు వాటిని కాపాడే ప్రభుత్వం రావడం ఎంతో సంతోషకరంగా ఉందని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# నేడు కొత్త డిఆర్ఎం బాధ్యతలు స్వీకరణ

## బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ పాసింజర్ రైలును తక్షణమే పునరుద్ధరించాలి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 29,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా నియమితులైన చంద్రశేఖర్ గుప్తా నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన రాకకై డివిజన్ పరిధిలోని కీలకమైన పలు సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర పునఃర్వ్యవస్థీకరణ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ డిమాండ్ సరిపడా రైళ్ల లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోవిడ్-19 మహమ్మారిలో రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మద్య నడిపిన పాసింజర్ 57333/34పాసింజర్ రైలు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే విజయవాడ-హుబ్లీ-విజయవాడ మధ్య తిరిగే 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ ఏడాది జనవరి 12నుంచి నర్సాపురం వరకు పొడిగించారు. కానీ స్లీపర్,జనరల్ క్లాస్ బోగీలను మాత్రం పెంచుకోవడంతో డిమాండ్ తగినన్ని బోగీలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతకల్లు మీదుగా తిరిగే రైలు సర్వీసులను గుత్తి మీదుగా మళ్లించడంతో గుంతకల్లుకు వచ్చే రైళ్ల సంఖ్య తగ్గడంతో రైల్వే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్ల రూపాయల



బడ్జెట్ గల స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్,గుండెజబ్బుల నిర్ధారణకు సంబంధించిన 2డి ఇకో,సిటి,ఎంఆర్ఐ స్కానింగ్‌లాంటి పరికరాలు/సదుపాయాలు లేకపోవడంతో వీటికై కర్నూలు, అనంతపురం,హైదరాబాద్‌లకు వెళ్లాల్సిన పరిస్థితి. గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ముఖ్యంగా వృద్దులు,హృద్రోగ పేషెంట్లు,గర్భిణిస్త్రీలు రిటైరింగ్ రూములకు వెళ్లేందుకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫాంలో లిఫ్ట్ సదుపాయం ఎలాగో ఉంది. ఈ లిఫ్ట్ నుంచి రిటైరింగ్ రూములకు వెళ్లేందుకు కనెక్టివిటీ లేదు. 25మీటర్ల పాత్ వే ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ప్రతి ఏటా కొత్త రైలు సర్వీసులు వస్తున్న అందుకనుగుణంగా సిబ్బంది సంఖ్య లేదు. ఖాళీల సమస్య సరే సరి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కరించవలసిన బాధ్యత నేడు డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న చంద్రశేఖర్‌గుప్తాపై ఎంతైనా ఉంది.

# కల్తీ లేని, రుచికరమైన ఆహారాన్ని అందించండి

## చిరు వ్యాపారులు, వీధి విక్రయదారులకు కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్ పిలుపు

**తిరుపతి కలెక్టరేట్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** కల్తీ లేని రుచికరమైన ఆహార పదార్థాలను ఆహార ప్రియులుకు అందించాల్సిన బాధ్యత తినుబండారాల విక్రయదారులు, వీధి విక్రయ,చిరు వ్యాపారులపై ఉందని కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ తెలియజేశారు. స్థానిక తిరుపతి కలెక్టరేట్‌లో ఆదివారం ఉదయం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, ఏపీ ఆహార భద్రత ప్రమాణాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆహార భద్రత, ప్రమాణాలపై తినుబండారాల చిరువ్యాపారులు, వీధి వ్యాపారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రసిద్ధ తిరుమల శ్రీవారు కొలువైన తిరుపతి పుణ్యక్షేత్రం నందు వీధి వ్యాపారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దేశంలో అమృత్ కాల్ సమయం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కొనసాగుతోందన్నారు. ప్రాజెక్టు క్లీన్ స్ట్రీట్ ఫుడ్ ఇనిషియేటివ్‌లో భాగంగా ప్రజలకు శుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా వీధి, చిరు వ్యాపాంస్తులకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 100 స్ట్రీట్స్ ఫుడ్ హబ్స్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, అందులో కడప, తిరుపతి, విజయవాడ, విశాఖ పట్నం జిల్లాల్లో ఏపి రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఇందులో భాగంగా వీధి, చిరు వ్యాపారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకుని లైసెన్సులు పొందవచ్చునని సూచించారు. అనంతరం వీధి, చిరు వ్యాపారులతో ఆయన ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారితో గ్రూపు ఫోటో తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సౌత్ రీజనల్ డైరెక్టర్ పంచమ్ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఐపీఎం ఏపీ ఎన్. పూర్ణ చంద్రరావు, తెలంగాణ డెప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ట్రైనర్ డాక్టర్ ఆంజనేయులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్, నర్మద, తదితరులు పాల్గొన్నారు.



వీధి, చిరు వ్యాపారులతో కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్

# డ్రోన్ల ద్వారా సూక్ష్మ పోషకాల పిచికారీ



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని హరిత రాజధానిగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది. ప్రభుత్వం ఆధునిక పద్ధతులను అవలంబిస్తోంది. సీడ్ యాక్సెస్ రహదారి వెంట ఉన్న బఫర్ జోన్ లో పది కిలోమీటర్ల పచ్చదనాన్ని సీఆర్ డీఏ అధికారులు గతంలో అభివృద్ధి చేశారు. డ్రోన్ల ద్వారా పచ్చదనం పరిరక్షణ ప్రయోగం ఫలితాన్ని ఇచ్చింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న చెట్లపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేశారు. దీంతో ఇకపై ఇదే విధంగా డ్రోన్ల సాయంతో సమర్థంగా పర్యవేక్షించాలని ఏడీసీ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీటి పర్యవేక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. రాజధానిలో డ్రోన్లతో పచ్చదనం, పరిరక్షణ పెంచే ప్రక్రియను సీఆర్ డీఏ అధికారులు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అమరావతి లోని సీడ్ యాక్సెస్ రహదారి పక్కనే ఉన్న చెట్లకు డ్రోన్ల ద్వారా సూక్ష్మ పోషకాలు అందించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు నిర్ణయించారు. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న బఫర్ జోన్‌లో గతంలో టీడీపీ ప్రభుత్వం 10 కి.మీ మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ సర్కారు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చెట్లు ఎండిపోయాయి. అమరావతి పునర్నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించింది. డ్రోన్లను విస్తృతంగా ఉపయోగించుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారథి రాజధానిలో పచ్చదనం పరిరక్షణకు ఉపయోగించాలని నిర్ణయించారు. ప్రయోగాత్మకంగా దాదాపు కిలోమీటరు మేర చెట్లపై డ్రోన్ సాయంతో పోషకాలను పిచికారీ చేయించారు. దీని వల్ల చాలా సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఒక్కో డ్రోన్ సుమారు 25 నిమిషాలు నిర్విరామంగా గాలిలో ఎగురుతూ పోషకాలు పిచికారీ చేస్తోంది. గంటకు దాదాపు 36 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. త్వరలో అమరావతిలో నిర్మించనున్న ప్రధాన రహదారులపై అభివృద్ధి చేయనున్న పచ్చదనం సంరక్షణకూ డ్రోన్లను వినియోగించనున్నారు.

# రికార్డు స్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబరు 29 ప్రభాతవార్త:** 'బాబోయ్ ఇదెక్కడి జనం. వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాయం కిట కిట.' ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఆదివారం 5వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. అయితే వరుస సెలవులతో రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది. అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు. శివరాత్రిని మరపించాయి. ఏ గేటు నుంచి చూసినా చీమల దండులా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.

**రికార్డు స్థాయిలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ఈనేపథ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 2831 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలు చేసుకున్న వారి సంఖ్య 1041 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 296, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్నవార 282, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 102 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 100 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 37 ఇక శనీశ్వరాభిషేకాలు 232 జరిగాయి. ప్రత్యేక దర్శన టిక్కెట్లు 6422 ప్రసాదాలు సుమారు 30 వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆలయానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలనుసేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

# దుర్గమ్మకు 3కిలోల వెండి కానుక

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ఆదివారం వినుకొండకు చెందిన ఎంవి ఫణీంద్ర, కుటుంబసభ్యులతో కలిసి 3కిలోల బరువైన 5 వెండి బార్లను కానుకగా అం దించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేష వస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**భక్తుల రద్దీ:** ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ అమ్మవారి నిత్యార్జిత సేవలైన శాంతికళ్యాణం, లక్ష కుంకుమార్చన, ఖడ్గమాలార్చన, చండీహోమం, తదితర సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు భక్తుల రద్దీకి తగ్గట్లుగా నిర్ణయం తీసుకుని త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఓ రత్నరాజు ఎం రత్నరాజు కూడా పాల్గొని భక్తుల రద్దీని పరిశీలించి సౌకర్యాలను పరిశీలించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం వేదోక్తంగా సూర్యఉపాసన సేవను నిర్వహించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రు1లక్షను, 1009 గ్రాముల వెండి బార్లను విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు ఆదివారం మదనపల్లికి చెందిన వి మురళీధర్ అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** రాష్ట్ర హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ బి ఎస్ భానుమతి ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అలాగే దుర్గమ్మవారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సన్నిధిలో నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. హైదరబాద్‌కు చెందిన అపర్ణ ధూళిపాళ నేతృత్వంలో 10 మంది శిష్యబృందం ప్రదర్శించిన జయము, జయము, జయజయదుర్గే తరంగం, నాట్యహేల, కందళాయతాక్షి, థిల్లానలు అద్భుత ప్రశంసలందుకుంది.

# పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హరినాథ్ బాబు ప్యానల్ ఏకగ్రీవం

**విజయవాడ.డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పే అండ్ అకౌంట్స్ (వర్క్స్ ఎకౌంటు) ఎంప్లాయిస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర సంఘం ఎన్నికలలో ఆర్ఎస్ హరినాథ్ బాబు మరియు రమణారెడ్డి ప్యానల్ కూడిన 15 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఎన్నికల అధికారి ఏ విద్యాసాగర్ ప్రకటించారు. స్థానిక గాంధీనగర్ ఎన్జీవో హోమ్ లో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పే అకౌంట్స్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని, మొత్తం 15 పోస్టులకు ఎన్నిక జరిగిందని 15 పోస్టులకు గాని ఆర్ఎస్ హరినాథ్ పానాలకు చెందిన 15 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేసినందున ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రకటనకు ముందు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులతో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శాసన మండలి సభ్యులు మాజీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి అశోక్ బాబు వ్యవహరించారు.

ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలపై దృష్టి సారిస్తామని వాటి అన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని అధ్యక్షుడు ఆర్ఎస్ హరినాథ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ యొక్క సమస్యలన్నీ ఈ మూడు సంవత్సరాల్లో పరిష్కారం అవుతాయి అన్న ఆశ భావన వ్యక్తం చేశారు. ఎన్నికల కార్యక్రమం తర్వాత ఎన్నికకాబడిన సభ్యులందరితో ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.


ఈ కార్య క్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా ఎన్జిజీవో సంఘ కార్యదర్శి డి సత్యనా రాయణ రెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా టి గోపాల కృష్ణ వ్యవహరించారు.



పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎన్జీవోస్ నాయకుడు విద్యాసాగర్

# ఆ కేసులు తప్పని నిరూపించుకుని గడ్డం తీసుకుంటా

## తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ హయాంలో ఎన్నో తప్పుడు కేసులు పెట్టి నన్ను ఇబ్బందులకు గురి చేశారని అందుకే నేను గడ్డం పెంచుతున్నాను ఊరికే కాదు, నా తప్పులు లేవని నిరూపించుకున్న రోజు నేను గడ్డం తీసేస్తానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ హయాంలో మా మీద ఎన్నో తప్పుడు కేసులు పెట్టించారని ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడని పేర్ని నానిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఆదివారం అనంతపురంలోని లక్ష్మినగర్‌లోగల తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆడవాళ్ల గురించి నువ్వా మాట్లాడేది.. మర్చిపోయావా పేర్ని నాని అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై జెసి ప్రభాకర్‌రెడ్డి విరుచుకు పడ్డారు. వైసీపీ హయాంలో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు సంబంధించి తనపై నమోదైన కేసులను చూపుతూ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ హయాంలో మామీద కేసులు పెట్టినప్పుడు మాకు ఆడవాళ్లు, కుటుంబం లేదనుకున్నావా అంటూ ఆయన పేర్ని నానిని ప్రశ్నించారు. నేను కూడా మీ ఆడవాళ్ల గురించి మాట్లాడగలను, అయినా సభ్యతతో మాట్లాడటం లేదు. విక్టోరియా ఎవరు బందరు, మచిలీపట్నంలో అడిగితే చెబుతారని ఆయన ఆరోపించారు. వైసీపీ హయాంలో నామీద, నా భార్య, కొడుకు, కోడలుపై మీరు కేసులు పెట్టడం కనపడలేదా అని ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. మా తల్లి భువనేశ్వరి ఎక్కడా బయట కనపడలేదు, మీరు బయటకు వచ్చేలా చేశారని ఆయన చెప్పారు. తమ నేత చంద్రబాబు వయస్సును కూడా చూడకుండా టైం కూడా ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టు చేశారు కదా అంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్ల చేసుకున్నాడు అని ఎన్నో సార్లు నీవు అనలేదా అంటూ ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ లీగల్‌గా పెళ్లి చేసుకున్నారు. నీ గురించి చెబితే చాలా ఉంది. నీ బ్యాటరీ సరిగా లేదు, మీ ఆడాళ్ల గురించి నేను మాట్లాడనని ఆయన వెల్లడించారు.

# విఆర్‌ఓల సమస్యలను పరిష్కరించాలి: భూపతి రాజు

**విజయవాడ, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఇతర శాఖాధికారుల పెత్తనంపై తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు లు తెలిపారు. పెరిగిన పనివత్తిడి వల్ల పలువురు విఆర్‌ఓలు మరణిస్తున్నారని, విఆర్‌వోలపై పని వత్తిడి తగ్గించాలన్నారు. విజయవాడలో మీడియాతో ఆయన ఆదివారం మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ బయోమెట్రిక్ ద్వారా జీతాల చెల్లింపుపై ఇచ్చిన మెమొను నిలిపేయాలన్నారు. గ్రేడ్1, 2 విఆర్‌వోలకు ఛీఫ్‌సెక్రటరీ ఇచ్చిన ఏపి ఎఫ్ఆర్ఎస్‌లో గ్రామ రెవెన్యూ అధికారుల బయోమెట్రిక్ వేసుకునే లా ఆదేశాలివ్వాలన్నారు. ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో అర్హులైన విఆర్‌వోలను నియమించాలని, ఖాళీగా వున్న 1200 గ్రేడ్1 విఆర్‌వో పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చేశారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ నుండి విఆర్‌వోలను వేరుచేసి, ప్రతి గ్రామ చావిడిల్లో వున్న విఆర్‌ఓ కార్యాలయాలను పునరుద్దరించి అక్కడ విధులు నిర్వహించే సదుపాయాలు కల్పించాలని, రెవెన్యూ లైన్ డిపార్ట్‌మెంట్‌కు విఆర్‌ఓలను బదిలీ చేయడం గురించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రేడ్1, 2 విఆర్‌వోలకు డిడిఓ గా తహాసీల్దార్ వుండేలా నిర్ణయం తీసుకోవాలని, విఆర్‌వోలు ఖర్చుచేస్తున్న బిల్లులకు నిధులు వెంటనే విడుదల చేయా లన్నారు.

ఎన్నికలహామీ మేరకు ఉపముఖ్యమంత్రి సిపిఎస్ పై శాశ్వత పరిష్కారం చేయాలని, తదితర తమ సమస్య లను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మిరియాల లక్ష్మినా రాయణ, బి మురళీకృష్ణ, రాష్ట్ర ఇసి మెంబర్ ఎం అప్పలనాయుడు, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ రాధాకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెఎస్‌వి చైతన్య, కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ అర్జునరావు, అని న్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న భూపతిరాజు రవీంద్రరాజు



## ఘనంగా గీతం పూర్వ విద్యార్థుల 'హోమ్ కమింగ్'

వివరాలు 8లో..



సింహాచలం దేవస్థానం వార్షిక కేలండర్‌ను ఆవిష్కరించిన గంటా

వివరాలు 8లో..




# నిబంధనలు పాటించని కిమ్స్ ఆసుపత్రికి నోటీసులు



**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

నిబంధనలను పాటించని కిమ్స్ ఆసుపత్రికి వివిఎంఆర్డిఏ నోటీసులు జారీ చేసింది. దీనిపై వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని కూడా ఆదేశించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ఆర్ఐ యాజమాన్యం వీఎమ్ఆర్డీఏ నుంచి కొన్ని నిబంధనలకు లోబడి ఆసుపత్రికి నిర్మాణానికి అవసరమైన భూమిని ప్రభుత్వం నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసింది . అదే సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగుల్లో పది నుంచి 20 శాతం మంది పేదలకు సామాజిక బాధ్యత కింద వైద్యం అందించాలని నిబంధనలలో స్పష్టంగా పేర్కొంది. 2 సంవత్సరాలలోపు నర్సింగ్ హెూం నిర్మాణం పూర్తి చేయాలని, 15 సంవత్సరాలలోపు యాజమాన్యపు హక్కులు బదలాయించకూడదన్నటువంటి తదితర నిబంధనలను విఎమ్ఆర్డిఏ సేల్ డీడ్ లో పేరుకొని భూమిని కేటాయించింది. ఈ నిబంధనలేవి పట్టించుకోకపోవడంతో సీతమ్మధార నార్త్ ఎక్స్టెన్షన్ లో ఉన్న ఎన్ఆర్ఐ హాస్పిటల్ ( కిమ్స్ ఆస్పత్రి) కి యాజమాన్యానికి విఎమ్ఆర్డిఏ అధికారులు నోటీసులు జారీ చేశారు.అదేవిధంగా 1998 సంవత్సరంలో ఎంవిపి కాలనీలో క్యాన్సర్ హాస్పటల్కి కూడా ఎన్ఆర్ఐ కోటాలోనే స్థలాన్ని పైన పేర్కొనబడిన షరతులతో పేదలకు తక్కువ ధరకు వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో వియంఆర్డిఏ కేటాయించింది. ఇక్కడ కూడా నిబంధనలు పాటించనందువలన వి.ఎం.ఆర్.డి.ఏ అధికారులు నోటీసులు జారీ చేయటమే కాకుండా ఏడు రోజుల్లోగా దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథ్ హెచ్చరించారు.



# రెండవ రోజు నేవీ రిహార్సల్స్



- వార్త 8లో..

# అనూహ్య విజయాలు.. ఊహించని పరాజయాలు

2024 రాజకీయ విశ్లేషణ

- ప్రభుత్వ కీలక పదవులలో ఉత్తరాంధ్ర నాయకులు
- రంగు మారిన విశాఖ రాజకీయం

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

రాజకీయల్లో ఏపార్టీకి శాశ్వత అధికారంకానీ, శాశ్వత పరాజయం కానీ ఉండదు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కొన్ని రాజకీయ పార్టీలు అనూహ్య విజయాలను అందుకుంటే.. మరికొన్ని పార్టీలు ఘోర పరాభవాన్ని చవిచూడాల్సి వచ్చింది. 2024 ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో సరిగ్గా ఇదే పరిస్థితులు కనిపించాయి. ఇక్కడ జరిగిన ఎన్నికల్లో కొంతమంది అనూహ్య విజయాలను అందుకుంటే.. మరి కొంతమంది ఊహించని పరాజయాలను చవిచూడవలసి వచ్చింది. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఒక్కసారిగా రాజకీయాలు రంగులు మార్చుకున్నాయి. ఈసారి విశాఖ జిల్లాలో జరిగిన ఎన్నికలలో విశ్లేషకులు అంచనాలకు అందకుండా ఫలితాలు రావడం గమనార్హం. ఖాయంగా విజయం సాధిస్తారనుకున్న అభ్యర్థులు పరాజయంపాలైతే, గెలుపు అవకాశాలపై ఇదమిద్దంగా ఉన్న అభ్యర్థులు విజయాన్ని దక్కించుకున్నారు. అంతేకాదు ఉమ్మడి విశాఖ నుంచి గెలిచిన కొంతమందికి ప్రభుత్వంలో అత్యున్నత పదవులు రావడం కూడా ఈ 2024 ఎన్నికల్లోనే జరగడం గమనార్హం. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే రాష్ట్రంలో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచిన అభ్యర్థి, అత్యంత ఓట్ల తేడాతో ఓడిన అభ్యర్థి కూడా ఇక్కడే ఉన్నారు.



విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వెలగపూడి రామకృష్ణ బాబు వైసిపి అభ్యర్థి ఎం.వి.వి. సత్యనారాయణపై భారీ విజయాన్ని నమోదు చేసుకోవటమే కాకుండా, వరుసగా నాలుగోసారి ఒకే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అయిన అభ్యర్థిగా వెలగపూడి రికార్డ్ సృష్టించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆడారి ఆనంద్ పై గణబాబు మరో వరుస విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థి కేకే రాజు పై పోటీ చేసిన బిజెపి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు రెండోసారి ఎమ్మెల్యే సరికొత్త రికార్డును నమోదు చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఘన విజయాన్ని సాధించడం గమనార్హం.

ఇక గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ

- తరువాయి 8లో..

### మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారుని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ బిజెపి నాయకులు...



వివరాలు 8లో..

## తిరుమల వైభవం కళ్ళకు కట్టినట్టు

### వేంకటేశ్వర ఉదయాస్తమాన సేవ!

### వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

స్థానిక ఎంవిపి కాలని సెక్టర్-6 భద్రం పార్కులో రుషిపీఠం సత్సంగం విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరుగుచున్న శ్రీ వేంకటేశ్వర వైభవం ఉదయాస్తమాన సేవ తిరుమల వెంకటేశుని వైభవాన్ని కళ్ళకు కట్టినట్టుందని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి .ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ఉత్సవాల నాలుగో రోజు ఆదివారం ఆయన భద్రం పార్కులోని శ్రీ వేంకటేశ్వర వైభవం ఉదయాస్తామాన సేవ ప్రాంగణాన్ని

- తరువాయి 8లో..



## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు



- వార్త 8లో..



### పేదల భూములకు నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం

- మిగతా 8 లో..

## చాపరాయిలో పర్యాటకుల తాకిడి



వివరాలు 8లో..



### స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

భీమిలి ఎమ్మెల్యే గంటా

వివరాలు 8లో..

### రెండు రోజులపాటు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు..

నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ



వివరాలు 8లో..

### అక్కయ్యపాలెం పోర్టు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఆత్మీయ కలయిక



**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ పాలెంలో గల శివాజీ పార్కులో పోర్ట్ స్టేడియం వాకర్స్ , వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయకలయిక (పిక్నిక్) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు వినోదాత్మకమైన ఆటలు, పాటలు, డాన్సులు పోటీలు నిర్వహించారు, అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జీ మేళాను సందర్శించిన ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

: విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ ఏఎస్ఆర్ మైదానంలో జరుగుతున్న స్వయం సహాయక సమూహాల (ఎస్‌హెచ్‌జీ) మేళాను ఆదివారం సందర్శించారు. డిసెంబర్ 25న ప్రారంభమైన ఈ ఐదు రోజుల మేళా, స్థానిక ఎస్‌హెచ్‌జీలు తయారీ చేసిన ప్రత్యేకమైన హస్తకళా ఉత్పత్తులు, రుచికరమైన ఆహార వస్తువులతో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ఎస్‌హెచ్‌జీల ప్రతిభ మరియు కృషి పట్ల తన అభినందనలు తెలియజేశారు. ఈ సమూహాలను సాధికారత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విధానాలు మరియు కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. "ఎస్‌హెచ్‌జీ మేళా మన సమాజంలోని మహిళల ప్రతిభను, పట్టుదలను ప్రతిబింబిస్తోంది. వారి కష్టానికి గుర్తింపు లభించడం చాలా గర్వకారణం. ఈ కార్యక్రమాలు ఎస్‌హెచ్‌జీలను కొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు ప్రోత్సహిస్తాయని నాకు విశ్వాసం ఉంది. మనమందరం ఈ ప్రయత్నాలను మద్దతు ఇస్తూ, బలమైన మరియు స్వావలంబన కలిగిన సమాజాన్ని నిర్మించడానికి తోడ్పడాలి," అని ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఎస్‌హెచ్‌జీ మేళా ప్రజల నుంచి అద్భుతమైన స్పందనను పొందుతోంది, ప్రతిరోజు వందల మంది సందర్శకులు స్టాళ్లను సందర్శిస్తున్నారు. ఎంపీ శ్రీభరత్ గారు పలువురు ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మాట్లాడి, వారి వ్యాపార ప్రయత్నాలను ప్రశంసిస్తూ, కొత్త అవకాశాలను అన్వేషించడానికి ప్రోత్సహించారు. విశాఖపట్నం అభివృద్ధికి తోడ్పడే స్థానిక కార్యక్రమాలను పూర్తి మద్దతు ఇస్తామని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు.

## కేంద్రమంత్రికి ఆటవిడుపు

### సీఎంఆర్ ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు సాదర స్వాగతం పలికిన మాఊరి వెంకటరమణ



వార్త 8లో..



## సింహాచలం దేవస్థానం వార్షిక కేలండర్ ను ఆవిష్కరించిన గంటా

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

సింహాచలం దేవస్థానం వార్షిక కేలండర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం ఎం.వి.పి. కాలనీలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 2025 లో దేవస్థానంలో నిర్వహించే స్వామి వారి విశేష వైదిక కార్యక్రమాల వివరాలతో కేలండర్ రూపొందించిన అధికారులను గంటా ఈ సందర్భంగా అభినందించారు. వేద పురోహితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఆలయ ఏఈఓ. ఎన్.ఆనంద్ కుమార్ స్వామివారి ప్రసాదాలను, కేలండర్లను ఎమ్మెల్యేకు అందజేశారు. సోమవారం నుంచి కేలండర్లను భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు.

## ఘనంగా గీతం పూర్వ విద్యార్థుల 'హోమ్ కమింగ్'

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

"హోమ్ కమింగ్" పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం తేది: 29.12%-%2024న ముగిసింది. ఉత్సాహంకు ముఖ్యఅతిథిగా హాజరైన గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ విలువలతో కూడిన విద్యావిధానాన్ని అమలు చేయడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గీతం పూర్వవిద్యార్థులు గీతం విజన్ సాధించడంలో తమ వంతు సహకారం అందించాలన్నారు. గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం స్టూడెంట్ లైఫ్ డీన్ బాలాకుమార్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి గీతం కు విశిష్ట సేవలు అందించిన ఓ.నరేష్ కుమార్, పలాస శాసన సభ సభ్యులు జి.శిరీష, ప్రముఖ ఎవోట్ కంపెనీలో బిజినెస్ ఆపరేషన్స్ లో డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న జి.గిరీష్, డిజైన్ కన్సల్టెంట్ గా రాణిస్తున్న ఎమ్.అమిత్‌లను గౌరవించారు. గీతం తో తమకు గల అనుబంధాన్ని వారు వివరించారు. ఈ సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజినీరింగ్, ఫార్మసీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహా హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్సరాలుగా విశాఖ, హైదరాబాద్ ప్రాంగణాలలో క్రమం తప్పకుండా హోమ్‌కమింగ్ పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గీతం పూర్వవిద్యార్థుల సంఘం డిప్యూటీ డైరెక్టర్ పి.నవీన్ తెలిపారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారుని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ బిజెపి నాయకులు...

**ఎలమంచిలి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

ఇటీవల వైయస్సార్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరిన మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి ని ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోగల బిజెపి నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమా కుమారి వారితో మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేయడానికి అందరితో కలిసి ముందుకు వెళ్లనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదల భూములకు నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం

**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం బుచ్చిరాజు పేట గ్రామంలో సర్వే నెంబర్ 224/2 లో యలమంచిలి పెద్ద వెంకట రమణ, యలమంచిలి అప్పారావు కుటుంబాలకు చెందిన పిల్లలు పది కుటుంబాలు వారు సుమారు 12 ఎకరాలు భూమిని సాగు చేసి కుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే ఈ భూములను ప్రభుత్వం వారు ఏపీ ఐఐసి ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్నారు, అయితే భూములకు పరిహారం చెల్లించకుండా ఏపీ ఐఐసి అధికారులు బల్క్ డ్రగ్స్ కంపెనీలు కొరకు ఈ భూములలో 135 అడుగుల వెడల్పుతో రోడ్డు వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు, ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు వెళ్లి సాగు దార్లు తో సహా భూములను పరిశీలించి సాగు దార్లు కు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని అధికారులు వారు ఏటువంటి రోడ్డు పనులు చేపట్టి వద్దని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీవో స్పందించి పేదలు సాగు చేసుకుంటున్న భూములకి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.సత్తిబాబు,వై.బాబూరావు,వై.కృష్ణ,వై.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చాపరాయిలో పర్యాటకుల తాకిడి

**డుంబ్రిగుడ రూరల్ డిసెంబర్, 29, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలివచ్చారు. ఆదివారం పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడిపారు. జలపాతం వద్ద కుటుంబ సమేతంగా స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు, అలాగే అంజోడా సిల్క్ ఫారం వద్ద పర్యటకులు ఎంతో ఉల్లాసం గడుపుతూ ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఉల్లాసం గడపారు. ఏదేమైనా పర్యాటక ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు ఆదివారం ఎంత లాభం వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

విశాఖపట్నం టిపిటి కాలనీ శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్, శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ సంస్థల ఆధ్వర్యములో డిసెంబర్ 28,29 తేదీలలో జిల్లా బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాస్కెట్ బాల్ అసోసియేషన్ స్థాపకులు టి.ఎస్.ఆర్ ప్రసాద్ గారు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ సునీల్ మోహంతీగారు బాస్కెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ హనుమంతురావుగారు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ భూషణంగారు, ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ (కాపులుప్పాడ), శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ (టి.పి.టి), శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ (పెందుర్తి) ప్రతిభ విద్యానిలయం, శ్రీ శారద విద్యానిలయం, సెయింట్ అలోషియస్ ఆంగ్లో ఇండియన్ హై స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ (చంద్రపాలెం), జిల్లా పరిషత్ హైస్కూల్ (తోటగరువు), సెయింట్ ఏన్స్ స్కూల్, గ్రీన్ డేల్ స్కూల్, విజ్ఞాన విహార్ రెసిడెన్షియల్ స్కూల్, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఈ క్రీడాకారులందరు మధ్య పోటీ చాలా ఉత్కంఠ భరితముగా సాగింది. ఈ పోటీలలో ప్రతిభా విద్యానిలయం ప్రథమ స్థానాన్ని దక్కించుకొంది. శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకొని కేవలం చదువుల్లోనే కాదు ఆటల్లో కూడా మేటి అని నిరూపించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ శ్రీ చిట్టూరి వాసు ప్రకాష్ గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భముగా వాసు ప్రకాష్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ప్రధానమేనని, వాటి ద్వారా శారీరక దారుఢ్యం పెంపొందడమే కాక, తెలివితేటలు,చురుకుదనం, పోటీ తత్వం అలవడతాయన్నారు. అందుకోసం ప్రతీ విద్యార్థి ఏదో ఒక క్రీడలో శిక్షణ పొందాలన్నారు.

## స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వ ప్రోత్సాహం


### భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

మహిళ స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి ప్రోత్సహించడానికి ప్రభుత్వం మేళాలు నిర్వహిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 25 నగరాల్లో రాష్ట్రం నుంచి విశాఖ, విజయవాడ ఉన్నాయని తెలిపారు. ఎం.వి.పి. కాలనీలోని ఆక్వార్ దాస్ (గ్రౌండ్స్) లో అయిదు రోజులుగా జరుగుతున్న సంక్రా ఉత్సవ్ – 2024 ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదు రోజుల్లో 67 వేల మంది మేళాలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పని చేసే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అన్ని వర్గాలకు న్యాయం జరిగే దిశగా నిర్ణయాలుంటాయని పేర్కొన్నారు. మహిళల కోసం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తామని చెప్పారు. ఇప్పటికే దీపం -2 కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, తొందర్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని వివరించారు. పారిశ్రామిక, ఐటీ, టూరిజం, ఇన్ ఫ్రా రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ వైపు దేశమంతా చూస్తోందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత భీమిలి అభివృద్ధి ఊపందుకుంటుందని తెలిపారు. భీమిలి ప్రధాన రోడ్ల విస్తరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, యూసీడి పీడీ సత్యవాణి, ప్రేమ ప్రసన్న వాణి, కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి ఎమ్మెల్యే గంటా ప్రశంసా పత్రాలను అందజేశారు.

## హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ 28వ సర్వసభ్య సమావేశం

**మాధవదార, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ 28వ సర్వసభ్య సమావేశం ఆదివారం మాధవదారలో గల మాధవస్వామి తోటలో జరిగింది. ఈ కార్యక్రమమునకు హార్బర్ పోర్టు పెన్షనర్స్ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా జనరల్ సెక్రటరీ శివ ప్రకాష్ రావు,మాజీ పోర్ట్ ట్రస్టీ సి.హెచ్. మసేన్,హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ సనపల బంగార్రాజు పాల్గొన్నారు. పోర్టు పెన్షనర్స్ కు వచ్చే ఏరియర్స్, వారికి రాబోయే ఆర్థిక ఫలితాలు గురించి వివరించారు. ఈ సందర్బంగా సనపల బంగార్రాజును,పలువురు మహిళ పెన్షనర్స్ ను మాజీ పోర్ట్ ట్రస్టీ సి.హెచ్.మసేన్ సత్కరించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి ఆటవిడుపు

### సీఎంఆర్ ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు

### సాదర స్వాగతం పలికిన మావూరి వెంకటరమణ

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



నిత్యం పని ఒత్తిడిలో సతమతమయ్యే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు ఆటవిడుపు కోరుకుంటారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ఆదివారం శ్రీకాకుళంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ సంస్థలు అధినేత మావూరి వెంకటరమణ ఆయనని శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి షాపింగ్ మాల్ లో అన్ని విభాగాలు సందర్శించారు.

# హెటిరో సేవలు అమోఘం

### హోంమంత్రి "వంగలపూడి అనిత" పలు సి ఎస్ ఆర్ అభివృద్ధి పనులను ప్రారంభించిన హెూం మంత్రి అనిత..!

**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**





నక్కపల్లి మండలంలో ప్రజల అవసరాలను గుర్తించి ఆయా గ్రామాలలో హె ట్టిరో సంస్థ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అమోఘమని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత కొనియాడారు. ఆదివారం మండలంలోని హెటిరో పరిశ్రమ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ అభివృద్ధి నిధుల ద్వారా మత్స్యకార గ్రామాలైన పెదతీనార్ల, దొండవాక, రాజయ్యపేట సుమారు నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ భవనాలు 2200 మీటర్ల రహదారి ఆర్ఓ ప్లాంట్ ను ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు సంస్థ జిఎంలు సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డి, రాజారెడ్డి, సుధాకర్ ఎం. సత్యనారాయణ రెడ్డి లతోపాటు సంస్థ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా ఆయా గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన హెూంమంత్రి వంగలపూడి అనితమ్మకు మహిళలు పెద్ద ఎత్తున పువ్వుల వర్షం కురిపించి స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రభుత్వం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడితే దానికి మరింతగా తోడ్పాటు ఇచ్చే విధంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ఇటువంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంతంలో హెటీరో చేపట్టిన అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నానని విద్యా వైద్యం, త్రాగునీరు, రహదారులు అభివృద్ధి కాకుండా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా కంపెనీ జీఎంలు సుబ్బారెడ్డి కు ల్లయ్య రెడ్డి, సి ఎస్ ఆర్ ప్రత్యేక ప్రతినిధి సుధాకర్ లు చేపడుతున్న అనేకమైన సేవ కార్యక్రమాలను ఆమెకు వివరించారు. మరింతగా ప్రాంతాన్ని సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేయాలని విద్య ఉద్యోగాల విషయంలో సహకరించాలని మంత్రి అనిత వారికి సూచించారు. అభివృద్ధి చేపడుతున్న సంస్థకు ఎప్పుడు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోశల కాసులమ్మ, సర్పంచులు పిక్కి అప్పలనరస, మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఎక్కడ పిక్కి సత్తయ్య, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జడ్పిటిసి కురుందాసు నూకరాజు, దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, ఓసిపిల్ల అప్పలస్వామి, గింజల లక్ష్మణరావు, మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు, పిక్కి శ్రీనివాసరావు, గంగరాజు, కొర్లయ్య ,బొందు దేవుడు ,సిఎస్ఆర్ ప్రతినిధులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రెండు రోజులపాటు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు..

### నగర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని నగరంలో ఈ నెల 31, వచ్చే నెల ఒకటో తేదీన ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ చెప్పారు. వేమన మందిరం నుండి డిఎల్ఓ జంక్షన్ వరకు ఉన్న ఫ్లైఓవర్ పై 31వ తేదీ రాత్రి 8 గంటల నుంచి ఒకటో తేదీ ఉదయం ఐదు గంటల వరకు పాదచారులకు, వాహనదారులకు అనుమతి లేదని తెలిపారు. సంపత్ వినాయగర్ ఆలయం వద్ద 1వ తేదిన వాహన పూజ చేయించుకునేవారు వారి వాహనాలను గోటి సన్స్ నుండి కళామందిర్ వరకు రోడ్డుకి ఎడమ వైపున వాహన రాకపోకలకు ఆటంక%శీ% కలుగ కుండా ఒకే ఒక వరుసలో పార్కింగ్ చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధముగా రోడ్డుకు కుడి వైపున జి.వి.యం.సి కమీషనర్ బంగ్లా నుండి వేమన మందిరం వరకు ఒకే ఒక వరుసలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పార్క్ హెూటల్ నుండి బీచ్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు 31 తేదీ రాత్రి 8 గంటల నుండి 1 తేదీ ఉదయం 5గంటల వరకు ఎలాంటి వాహనాల రాకపోకలు, పార్కింగ్ అనుమతించరు. 31వ తేదీ రాత్రి రాత్రి 8గంటల నుండి ఒకటో తేదీ ఉదయం 5గంటల వరకు బి.ఆర్.టి.ఎస్ రోడ్ హనుమంతవాక నుండి అడవివరం జంక్షన్, గోశాల జంక్షన్ నుండి వేపగుంట జంక్షన్, పెందుర్తి జంక్షన్ నుండి ఎన్ఏడి జంక్షన్ మీదుగా కాన్వెంట్ జంక్షన్ వరకు ఉన్న బిఆర్టిఎస్ రోడ్లో మధ్య లైన్ ను మూసివేసి ఉంచుతామని అత్యవసర వాహనాలు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డు మీదుగా ప్రయాణించాలని సూచించారు. వాహనదారుల భద్రత దృష్ట్యా 31వ తేదీ రాత్రి 10 గంటల నుండి ఒకటో తేదీ ఉదయం 5 గంటల వరకు మద్దిలపాలెం జంక్షన్ నుండి రామా టాకీస్ వరకు ఉన్న బి ఆర్ టి ఎస్ రోడ్ మధ్య లైను, ఆర్ టి సి కాంప్లెక్స్ వద్ద ఉన్న అండర్ పాస్ వే ను మూసివేయునట్టు సిపి వివరించారు

**బీచ్ రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలు**

బీచ్ సందర్శకులు తమ వాహనాలను సి.ఆర్ రెడ్డిజంక్షన్ వద్ద, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ వైపు నుండి వచ్చు వాహనదారులు తమ వాహనములను జాయింట్ కలెక్టర్ బంగ్లా పక్కన నున్న పార్కింగ్ స్థలము లోను, ఏపీఐఐసీ గ్రౌండ్ లోను పార్క్ చేసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సూచించారు. కలెక్టర్ ఆఫీస్, కోస్టల్ బాటరీ, నౌరోజీ రోడ్, పందిమెట్ట వైపు నుండి వచ్చే వాహనదారులు వారి వాహనాలను గోకుల్ పార్క్ వద్ద పార్కు చేసుకోవాలి. సిరిపురం, పార్క్ హెూటల్ వైపు నుండి వచ్చు వాహనచోదకులు తమ వాహనము లను ఆంధ్ర యూనివర్సిటీ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోను, పోలీస్ ఆఫీసర్ మెస్ వెనుకవైపున పార్క్ చేసుకొని బీచ్ రోడ్డు లోకి కాలినడకన రావాలని ఆదేశించారు.

## అనూహ్య విజయాలు... ఊహించని పరాజయాలు

చేసిన అప్పటి మంత్రి గుడివాడ అమర్నాథ్ ను సుమారు 95 వేల ఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఓడించారు. ఇది రాష్ట్రంలోనే ఒక రికార్డుగా నిలిచింది. రాష్ట్రంలో అత్యధిక ఓట్లు వచ్చిన వారిలో పల్లా మొదటి స్థానంలో నిలిస్తే, రెండవ స్థానంలో లోకేష్, మూడో స్థానంలో గంటా శ్రీనివాసరావు నిలవడం విశేషం. పెందుర్తి నియోజకవర్గం నుంచి పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి నియోజకవర్గ నుంచి కొణతాల రామకృష్ణ, మాడుగుల నియోజకవర్గ నుంచి అప్పటి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుమార్తె అనురాధపై చివరి నిమిషంలో టిడిపి టికెట్ దక్కించుకొన్న బండారు సత్యనారాయణమూర్తి అను విజయ%శీ% సాధించారు. చోడవరం నియోజకవర్గం నుంచి ఏ ఎస్ ఎం ఎస్ రాజు, భీమిలి నియోజకవర్గం నుంచి గంటా శ్రీనివాసరావు, పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వంగలపూడి అనిత, నర్సీపట్నం నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్ సునాయాస విజయాలను కైవసం చేసుకున్నారు. అలాగే పాడేరు నియోజకవర్గం నుంచి మత్స్యరాజ విశ్వేశ్వరరాజు, అరకు నుంచి మత్స్య లింగం వైసీపీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. ఇదిలా ఉండగా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ పై భరత్ ఘన విజయాన్ని సాధించారు. అలాగే అరకు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనుజారాణి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనకాపల్లి ఎంపీగా బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ గెలుపొందారు. కాగా ఉమ్మడి విశాఖ జిల్లాల నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వంలో విశేష పదవులు లభించాయి. వీరిలో నర్సీపట్నం నుంచి గెలుపొందిన అయ్యన్నపాత్రుడికి అత్యంత కీలకమైన శాసనసభ స్పీకర్ పదవి లభించింది. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి గెలుపొందిన వంగలపూడి అనితను ఏకంగా హెూం మంత్రి పదవి వరించింది. వీటన్నిటికీ మించి గాజువాక లో ఘన విజయం సాధించిన పల్లా శ్రీనివాసరావుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి లభించడం గొప్ప విషయం. తాజాగా మారుతున్న రాజకీయ పరిణామాలలో పల్లాకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందన్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అలాగే విశాఖ పశ్చిమ నియోజకవర్గ నుంచి గెలుపొందిన సీనియర్ ఎమ్మెల్యే గణబాబుకు విప్ పదవి దక్కింది. కాగా పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన గొల్ల బాబురావుకు వైసిపి అధిష్టానం కొద్ది నెలల కిందటే రాజ్యసభలో స్థానం కల్పించింది.

## తిరుమల వైభవం కళ్ళకు కట్టినట్టు

సందర్శించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తుల మనసు దోచేలా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. నాలుగు రోజులు నిర్విరామంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొని చేసిన ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులను ఆకట్టుకున్నాయన్నారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉన్న భక్తులకు ఏలోటూ ఉండదన్నారు. తనని నమ్మి కొలిచే భక్తులకు స్వామి సకల భోగ భాగ్యాలు ప్రసాదిస్తారని ప్రణవగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జనసేన కార్పొరేటర్ పి.ఉషశ్రీ, ఉత్సవ కమిటీ సభ్యులు కందాల అరుణ గాయత్రి, వి.వి.ఆదినారాయణ మూర్తి, డి.శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# రెండవ రోజు నేవీ రిహార్సల్స్

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



భారత నావికాదళం ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ లో రిహార్సల్స్ ఆదివారం నిర్వహించారు. ఇందులో హాక్ యుద్ధ విమానాలు, చేతక్ హెలికాప్టర్లతో విన్యాసాలు చేశారు. వాస్తవానికి ప్రతి ఏడాది డిసెంబర్ 4న నిర్వహించే ఈ కార్యక్రమం ఈ ఏడాది ఒడిస్సాలో చేశారు. దీంతో జనవరి 4వ తేదీ ప్రతి ఏడాది మాదిరిగానే ఆర్కే బీచ్ లో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా హాజరుకానున్నారు. వీటికోసం నేవీ అధికారులు రాష్ట్రప్రభుత్వ అధికారులు సంయుక్తంగా కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## రాజ్యాధికారంతోనే బీసీల సమస్యలు పరిష్కారం

**విశాఖపట్నం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



బీసీలకు రాజ్యాధికారం ద్వారానే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించిన కార్యక్రమానికి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వార్డ్ మెంబర్ నుండి పార్లమెంటు మెంబర్ వరకు జరిగే అన్ని ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించబడాలన్నారు. కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం వైసీపీలు ఓసి సామాజిక వర్గాల ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నాయని మైనార్టీ ప్రజల జీవితాలలో ఆర్థిక సామాజిక ఎదుగుదల జరుగుతలేదని అందుకు అవసరమైనటువంటి వృత్తుల ఆధునికరణ పారిశ్రామికరణ ఆర్థిక వెసులుబాటును కల్పించే ప్రణాళికలు తయారు చేయబడుతలేవని బిసిలకు దక్కవలసిన వాటాన్ని ఓసి సామాజిక వర్గాలు అన్ని రంగాలలో లాక్కుంటున్నాయని అన్నారు. అందుకోసం జనగణన జరపాలని ఆ జనాభా కులాల లెక్కల ఆధారంగానే అన్ని రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 29లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తుందని బీసీల చేత స్థాపింపబడ్డ రాజకీయ పార్టీ వైపై బీసీలందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లూ ఇండియా పార్టీ ఉపాధ్యక్షుడు అమీనోద్దిన్, పార్టీ ప్రధాన కార్యదర్శి కామేట భూపాల్ పార్టీ కార్యదర్శి బానోతు లింగన్న అధికార ప్రతినిధి మధు భూంపల్లి, యువజన నాయకులు రావణ్ గారు రాంబాబు సందీప్ గౌడ్ కొత్త జంగయ్య గౌడ్ అయిన వెల్లి నారాయణ గౌడ్ పాల్గొన్నారు.


## జీ తెలుగు డబుల్ బొనాంజా

**ఆరిలోవ, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైందని ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుందని వీడియో ప్రతినిధి తెలిపారు . ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టులతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే అంశంతో సాగే చామంతి సీరియల్ను నూతన సంవత్సర కానుకగా అందిస్తోందన్నారు. 'సరిగమప పార్టీకి వేళాయెరా' డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న(బుధవారం) ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథాంశంతో చామంతి సీరియల్ ప్రేక్షకులను అలరించనుందని తెలిపారు. ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోందని యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారన్నారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించిందన్నారు.

## 13వ వార్డు లో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ఆరిలోవ, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు స్థానిక 13 వ వార్డు ఆరిలోవ లో వార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు అధ్యర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 11, 12, బూత్ లో నిర్వహించారు. వంద రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షలు ఇన్సూరెన్స్ తో పాటు విద్యా వైద్యం వర్తిస్తాయని అర్హులైన ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి,బూత్ కన్వీనర్ మోహన్ కృష్ణ, గంటానా రమేష్ మరియు తదితరులు పాల్గున్నారు.

## స్టీల్ ప్లాంట్ పై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలి సిపిఎం

### రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్

**పెందుర్తి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

వచ్చేనెల 8వ తేదీన విశాఖకు వస్తున్న ప్రధాని మోడీ విశాఖ స్టీల్ ప్లాంట్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సుజాతనగర్ లో ఆదివారం జరిగిన విశాఖ జిల్లా సిపిఎం 24వ మహా సభలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఎన్నిసార్లు విశాఖ వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారంపై ఎటువంటి ప్రకటన చేయకపోగా ప్రైవేటీకరణకు అనుకూలంగా అన్ని పనులు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని కలిసినప్పుడు మిట్టల్ ప్లాంట్ గురించి ప్రస్తావించారు తప్ప, విశాఖ ఉక్కు కర్మగారాన్ని ప్రైవేటీకరించవద్దని చెప్పలేదని శ్రీనివాస్ అన్నారు. స్టీల్ ప్లాంట్ ను ఏదో విధంగా నష్టపరిచి మిట్టల్ ప్లాంట్ ఎదుగుదలకు మార్గం సుగమం చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు ఈ విషయమై 8వ తేదీన ప్రధానమంత్రి చేసిన ప్రకటనపై తదుపరి కార్యాచరణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## పద్మనాభం మండలంలో వర్షాలకు తీవ్రంగా దెబ్బతినన్న కూరగాయ పంటలు.

**పద్మనాభం, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన బారీ వర్షాలకు పద్మనాభం మండలంలో వివిధ గ్రామాలలో రబీసీజనులో వేసిన పలు రకాల కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆర్థిఖంగా కుదేలయ్యారు. గద్దపేట, కోరాడ, సుంకరపేట,నర్సాపురం, రెడ్డిపల్లి, దువ్వపేట, కొవ్వాడ, గందవరం, అనంతవరం గ్రామాలలో వేసిన టమోటో , వంగ, మిరప, బెండ, దొండ,కాబేజీ తదితర పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. కాయలు కుళ్లిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు వేలాది రూపాయలు వర్షం పాలయ్యాయని రైతులు కంటనీరు పెడుతున్నారు. రెండవసారి పంటలు పెట్టడానికి చేతిలో చిల్లిగవ్వలేదని రైతులు వాపోయారు. కాబేజీ పువ్వులు వర్షానికి కుళ్లిపోయాయని, దీంతో ఎకరానికి సుమారు ముప్పై వేల రూపాయలు నష్టం వచ్చిందని రైతులు వాపోయారు. ఈ వర్షాలు తమను తేరుకోలేని దెబ్బతీసాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కూరగాయల పంటలకు నష్టపరిహారం ఇచ్చి రెండవసారి పంటలను వేసుకోవడానికి సహకరించాలని రైతులు కోరుతున్నారు

## ఓపెన్ పికిల్ బాల్ టోర్నమెంట్ విజేతలుగా చిరాగ్, కరణ్


**జగదాంబ, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



విశాఖ ఓపెన్ పికిల్ బాల్ టోర్నమెంట్ విజేతలుగా చిరాగ్, కరణ్ లు నిలిచారు. ఆదివారం నూతనంగా ప్రారంభించిన స్పోర్ట్స్ ఏరినా లో జరిగిన విశాఖ జిల్లా పికిల్ బాల్ ఓపెన్ టోర్నమెంట్ లో వాల్త్ ర్ క్లబ్ కు చెందిన చిరాగ్ అద్భుత ప్రతిభ కనపరిచి సింగిల్స్, డబల్స్, మిక్స్ డబల్స్ విభాగలలో విజేతగా నిలిచారు. ఈ సందర్బంగా అత్తిలి స్పోర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ శశి కిరణ్ మాట్లాడుతూ విశాఖ లో పికిల్ బాల్ క్రీడను ప్రోత్సహించేందుకు తాము ఎండడా, మాధవధార, సిరిపురం తదితర ప్రాంతాలలో పికిల్ బాల్ కోర్టులను ప్రారంభిస్తున్నాం అన్నారు. నగరంలోని క్రీడాకారులకు తాము నిర్వహించబోయే మెగా టోర్నమెంట్ ను కుడా ఆదరించారాలని అయన కోరారు ఈ పోటీలలో డబల్స్ విభాగం లో కరణ్ ల జోడి ఫైనల్స్ లో అఖిల్ పృథ్వీ జోడి పై విజయం సాధించారు. మహిళల విభాగం లో సింగల్స్ విజేతగా కీర్తి,రన్నెరప్ గా శిరీష లు, పురుషుల సింగిల్స్ లో చిరాగ్ ప్రథమ స్థానం లో, డాక్టర్ రామ్ నవీన్ ద్వితీయ స్థానం లో నిలిచారు, మిక్స్ డబల్స్ లో చిరాగ్, రష్మిక విన్నెర్స్ గా సాయి నిఖిల్ శిరీష లు రన్నెర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్య లో క్రీడా అభిమానులు హాజరయ్యారు.

## అంతర్జాతీయ తెలుగు మహా సభలకు చలపతి రావు కు ఆహ్వానం

**గాజువాక, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



ప్రపంచ తెలుగు సమైక్య 12 వ వార్షిక అంతర్జాతీయ మహా సభల సందర్భంగా జనవరి 5 వ తేదీ న హైదరాబాద్ లో జరిగే కార్యక్రమం లో హాజరు కావాల్సిందిగా విశాఖ చిత్ర కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి,ప్రముఖ చిత్ర కళా విమర్శకుడు సుంకర చలపతి రావు కు ఆహ్వానం అందింది. ప్రచురించిన తెలుగుదనం – తెలుగుధనం ప్రత్యేక తెలుగు సంచిక కు చలపతి రావు తెలుగు చిత్రకారులు ఒక వ్యాసం రాసి పంపించారు. ఈ సంచిక ను తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సమక్య అధ్యక్షురాలు . డా. ఇందిర దత్ తెలిపారు. పారిశ్రామిక ప్రాంతం జింక్ ప్రధాన ద్వారం,సేవామార్గం సమీపంలో నివాసం ఉంటున్న చలపతి రావు కు ఆహ్వానం వచ్చినందు కు పలువురు చిత్రకారులు,రచయితలు, కళాభిమానులు మిత్రులు ఆయన్ను అభినందించారు.

## ఎమ్మెల్యే ఓటమికి పనిచేసిన వ్యక్తులతో కార్పొరేటర్ సత్కారాలు.....

**అగనంపూడి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఓటమి కోసం పనిచేసిన వైసీపీ నాయకులకు తో సన్మానాలు చేయించుకోవడం సిగ్గుచేటని 79 వ వార్డు జనసైనికులు టిడిపి నాయకులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే 7 9వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాసరావు అగనంపూడి, గల్లవానిపాలెం గ్రామాల్లో పల్లా శ్రీనివాసరావుకి వ్యతిరేకంగా పనిచేసే అమర గెలుపుకు కృషి చేసిన వ్యక్తుల చేత సత్కరించడం మరియు వారి చేత సత్కరించుకోవడం వార్డులో జనసైనికులు, టిడిపి నాయకులు బహిరంగంగానే విమర్శ చేస్తున్నారు. పార్టీ విలువలను భంగం కలిగించడం ఎంతవరకు నాయమని కోరుచున్నారు. ఇరువురి నాయకులు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ పరువు తీస్తే సహించేది లేదని పార్టీ కోసం త్యాగాలు చేసిన కార్యకర్తలను విస్మరించిన పట్టించుకోవడంలేదని వైసీపీ పార్టీ కార్యకర్తలను అందం ఎక్కిస్తే మాత్రం సహించేలేదని బహిరంగంగానే వాట్సాప్ గ్రూప్ లో హెచ్చరిస్తున్నారు ఇప్పటికైనా పార్టీ పెద్దలు దృష్టి సారించాలని వైసిపి నాయకులతో వ్యవహారాలకు అడ్డుకట్ట వేయాలని జనసైనికులు టిడిపి నాయకులు కోరుచున్నారు.

## రోడ్ల సమస్య పరిష్కారానికి ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి : సిపిఐ హెచ్చరిక



**చోడవరం డిసెంబర్, 29, ప్రభాతవార్త**

చోడవరంలో రోడ్లు అద్వానంగా ఉన్న నేపథ్యంలో ఈ నెల 31వ తేదీన చోడవరం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వెంకన్న పాలెం నుండి నర్సీపట్నం వెళ్లే రహదారిలో ఇరుకుమాదాల మీద పైన రక్షణ గోడలు నిర్మించాలని, గౌతులు పడిపోయిన రోడ్డు నిర్మించాలని పలు సందర్భాల్లో ఆర్ అండ్ బి అధికారులకు రాతపూర్వకంగా, పత్రికా రూపంగా తెలియజేసిన ధర్నాలు నిరసనలు చేసి అధికారులకి తెలియజేసిన నేటికీ కూడా పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారాన్నారుఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారనీ, వెంకన్నపాలెం ఇరుకు మధుం దగ్గర ప్రతినిత్యము యాక్సిడెంట్లు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు నిద్రమత్తులో ఉండి కనీసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి కార్యాలయాన్ని చోడవరంలో ఉన్న లేకపోయినా ఒకటే అనే భావంతో సిపిఐ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం చేపడతామని ముందుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజానదొర బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు రెడ్డిపల్లి అప్పలరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా కుంచా వారి గౌరీ పరమేశ్వర ఉత్సవం

**అనకాపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



పట్టణములో ప్రసిద్ధి చెందిన కుంచావారు శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. 1811 స్థాపించారు. అప్పటినుండి ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని రథంపై ఊరేగించారు. ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాలు, బుర్రకథ, ఆర్కెస్ట్రా, భారీ విద్యుత్ అలంకరణ మధ్య గౌరీ పరమేశ్వరి జాతర అశేష జనాభా వాళ్ళ మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు) కుంచా వారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వలంటీరు విభాహ అధ్యక్షుడిగా కవి నియామకం



**గొలుగొండ డిసెంబర్, 29, ప్రభాతవార్త**

నర్సీపట్నం నియోజవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ వాలంటీర్ విభాగ అధ్యక్షుడిగా పరవాడ కపిలేశ్వర రావు నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. నర్సీపట్నం వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఈ మేరకు నియామక పత్రాన్ని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం అందజేశారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ బలోపేతానికి వాలంటీర్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు అప్పగించిన బాధ్యతలను వంచన లేకుండా నెరవేరుస్తానని తెలిపారు. తను గుర్తించి ఇంతటి బాధ్యతకు సిఫార్సు చేసిన మండల నాయకులు చిటికెల భాస్కర్ నాయుడు, జడ్పిటిసి వెంకటగిరి బాబు,ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కష్టించిన ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం : ప్రగడ...

### త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ...



**ఎలమంచిలి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారధ్యం లో ఉన్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంను అభివృద్ధి పథంలో నడిపిస్తారని, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, అవినీతి రహిత పరిపాలన జరుగుతుందని, కష్టపడిన ప్రతీ కార్యకర్తకు త్వరలోనే న్యాయం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని, త్వరలోనే కార్యకర్తలకు మరిన్ని నామినేషన్ పదవులు , పార్టీ పదవులు లభిస్తాయని, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు మరిన్ని త్వరలోనే అందుతాయని, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ఈ ఆరు నెలల పాలనలో చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం పై దృష్టి పెట్టి, త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి నానాజీ, జనసేన పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, బొద్దపు నాగేశ్వరరావు, వెంకటస్వామి, నమ్మి రమణ, పందల సూరిబాబు , తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశంతోనే గవర సామాజిక వర్గానికి న్యాయం



**అనకాపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

తెలుగు దేశం హయాంలో గవర సామాజిక వర్గానికి న్యాయం జరిగిందని, ఇపుడు కూటమి ప్రభుత్వ హయాంలో కూడా గవర్లకు సముచిత స్థానం లభిస్తుందని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ఆదివారం అనకాపల్లిలో జరిగిన గవర సామాజిక అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గవర సమాజానికి తెలుగుదేశం ప్రభుత్వంలో శ్రీకృష్ణుల వల్లి రామారావు ముఖ్యమంత్రి ఉండగా అనకాపల్లి విశాఖ ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యే ఎంపీ [illegible] డైరీ సెంట్రల్ బ్యాంక్ ఆంధ్ర యూనివర్సిటీ అన్ని పోస్టులు గవర సామాజిక వర్గానికి కేటాయించి సముచితస్థానం స్థానాన్ని ఇచ్చారని, అదే పంథాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని బీసీల ప్రయోజనాలు కాపాడడానికి అన్ని విధాలుగా వారి తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తున్నారని అన్నారు. బీసీ డి నుండి బీసీ ఏ గా మార్చడానికి బీసీ కమిషన్ ముందు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గవర సమాజం కృషి చేస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, బొడ్డేడ ప్రసాద్, బొడ్డేడ అప్పారావు, కర్రీ సన్యాసినాయుడు, కొణతాల శ్రీనివాసరావు, పిల్లా దుర్గారావు, బొడ్డేడ జోగినాయుడు, విల్లూరి శ్రీనివాసరావు, కాండ్రేగుల అప్పారావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, మల్ల శ్రీను, పెంటకోట శ్రీనివాసరావు, కొణతాల భాస్కరరావు, పెంటకోట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 'కొల్నాటి సాయి'ని సత్కరించిన యూనియన్ ప్రతినిధులు

**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో అనకాపల్లి యూనియన్ ఆదివారం అనకాపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలనాటి సాయిని ఘనంగా సత్కరించారు.

## నర్సీపట్నంలో తండ్రి చేతిలో కొడుకు దారుణ హత్య



**నర్సీపట్నం డిసెంబర్, 29, ప్రభాతవార్త**

నర్సీపట్నం మున్సిపాలిటీ బీసీ నగర్ లో ఆదివారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. కన్న తండ్రి చేతిలోనే కొడుకు దారుణ హత్యకు గురైన సంఘటన పట్టణంలో తీవ్ర సంచలనం సృష్టించింది. తండ్రి కొడుకు రమణ ఇద్దరూ ఒకే ఇంట్లో పని చేస్తూ కలిసి ఉంటున్నారు. శనివారం రాత్రి తండ్రి, కొడుకులిద్దరూ మద్యం సేవించి ఉన్నారని, టౌన్ సిఐ గోవిందరావు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కుటుంబ వ్యవహారాలకు సంబంధించి తండ్రి కొడుకుల ఇద్దరి మధ్య మాట మాట పెరిగి కొట్లుకున్నారని అంటున్నారు. గత కొంత కాలంగా వీరిద్దరి మధ్య గొడవలు ఉన్నాయని తెలిసింది. ఈ కొట్లాటలో తండ్రి రమణ ఇంట్లో ఉన్న రుబ్బు రాయితో కొడుకు భాస్కర్ (32) తలపై కొట్టాడు. గాయపడిన భాస్కర్ కు తీవ్రంగా రక్తస్రావం జరిగి ఇంటిలోనే మరణించాడు. హతుడు భాస్కర్ కు వివాహం కాలేదు. తల్లి కూడా లేదు.



తండ్రి, కొడుకు ఇద్దరూ ఒక ఇంట్లో నివసిస్తున్నారు. శనివారం రాత్రి 10 నుంచి 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఆదివారం ఉదయం పని మనిషి వచ్చి చూసేసరికి భాస్కర్ శవమై పడి ఉన్నాడు. రాత్రి జరిగిన గొడవ గురించి తండ్రి రమణ పని మనిషికి చెప్పాడు. వెంటనే చుట్టుపక్కల వారు ఆదివారం ఉదయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ పోతన సీఐ గోవిందరావు, ఎస్సైలు ఉమామహేశ్వరరావు, రమేష్ సంఘటన స్థలానికి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ గోవిందరావు చెప్పారు. తండ్రి రమణను అదుపులో తీసుకుని స్టేషన్ తరలించినట్లు తెలిపారు.

## రాజయ్యపేటలో ఆర్వో ప్లాంట్ను ప్రారంభించిన హోంమంత్రి అనిత

**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో హెట్రో పరిశ్రమ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో 1 కోటి 15 లక్షల రూపాయలు సిఎస్ఆర్ నిధులు ద్వారా రూపాదలు, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. జీవీఎల్ సుబ్బారెడ్డి, కుట్టయ్య రెడ్డి, రాజారెడ్డి, సుధాకర్, ఎం. సత్యనారాయణ రెడ్డి లతోపాటు సీఎస్ఆర్ ప్రతినిధులు అరుణ్ కుమార్, శ్రీనివాసులు ఉన్నారు.



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మత్స్యకారుల గ్రామమైన పెద్ద తీనార్ల గ్రామానికి వచ్చిన ఆమెను ఆ గ్రామ ఎంపీటీసి మేరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## బల్క్ డ్రగ్స్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి వీలు లేదు: మంత్రికి వినతి



**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

. నక్కపల్లి మండలంలో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కొరకు భూముల సేకరించారు, ఆ సేకరించిన భూములలో ప్రభుత్వం బల్క్ డ్రగ్స్ యూనిట్లు ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు తక్షణమే ఆ ప్రయత్నం మానుకోవాలని ఆ గ్రామాలకు చెందిన యువకులు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు విన్నవించుకున్నారు మత్స్యకార గ్రామాల్లో పర్యటనకు వచ్చిన ఆమెకు ఈ బల్క్ డ్రగ్స్ యూనిట్లను మన పక్కనే ఉన్నటువంటి కాకినాడ జిల్లా ప్రజలు వ్యతిరేకించడం జరిగింది, అంతేకాకుండా అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఈ బల్క్ డ్రగ్స్ యూనిట్లను వ్యతిరేకించడం జరిగింది. పర్యావరణానికి ప్రజల ఆరోగ్యాలకు తీవ్రంగా నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ యూనిట్లను మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం వలన మన ప్రాంతం కూడా అభివృద్ధి ,ఉద్యోగాలు కంటే ఈ ప్రాంతం అంతా కాలుష్యమయమై ప్రజలందరూ అనారోగ్యాలు బారిన పడి తీవ్రంగా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని చెప్పి ఈ ప్రయత్నాన్ని మానుకోవాలని ఆమెకు వినతి పత్రం అందజేస్తూ యువకులు పరిస్థితులను వివరించారు. పరిశ్రమలు అభివృద్ధి అంటే ఒక బల్క్ డ్రగ్స్, రసాయన కంపెనీలు ఏర్పాటు మాత్రమే కాదు పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి ఉపాధికి నష్టం కలిగించని అనేక పరిశ్రమలు ఉన్నాయి ఆ విధమైన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యాలు ,ప్రాణాలు, పర్యావరణాన్ని, ఉపాధిని కాపాడాలని మంత్రిని కోరారు స్పందించిన ఆమె కాలుష్యానికి సంబంధించిన అన్ని అనుమతులు పక్కాగా ఉండకపోతే క్షమించేది లేదని పూర్తిస్థాయిలో పరిశీలిస్తానని ఆమె వారికి తెలిపారు. ముందుగా హెూం మంత్రి రాజయ్య పేట లో పర్యటించన సందర్భంగా రాజయ్య పేట మత్స్యకార యువకులు ప్లే కార్డ్ లు చేతిలో పట్టుకుని బల్క్ డ్రగ్స్ కంపెనీ లు ఏర్పాటు చేయవద్దని, మత్స్యకారుల జీవితాలు నాశనం చేయవద్దని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎం.మహేష్ బాబు, ఎం.భయ్యన్న, అంజి,కె.కాళీరావు,జీ.సోమేశ్వరరావు,సిహెచ్ సోమేష్,కె.భూలోక, ఎం.అప్పలరాజు, ఎం.బాపూజీ,సిహెచ్ రాజు,వి.శ్రీను, చొక్కా గోపి,బి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

### భూములు ఇచ్చిన రైతులకు

## హామీ ఇచ్చిన హోంమంత్రి "అనిత"



**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం పెదబోదిగలం వద్ద ప్రభుత్వం సేకరించనున్న భూములను ఇచ్చి రైతులంతా అభివృద్ధికి సహకరించాలని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఏపీఐఐసీ నిర్వాసితుల కోసం ఇక్కడ తీసుకుంటున్న భూములకు సంబంధించి ప్రభుత్వం ఖరారు చేసిన ఎకరా ధర కంటే మరింత ఎక్కువ చెల్లించాలని భూములు ఇచ్చే రైతులు హెూం మంత్రిని సారిపల్లిపాలెం ఆమె నివాసంలో కలిసి కోరారు. స్పందించిన మంత్రి ప్రభుత్వం మంచి ధర ఇచ్చిందని మీరు ముందుకు రావాలని మంత్రి అన్నారు. ఇల్లు లేని వాళ్ళకి ప్రభుత్వం ఇల్లు ఇస్తుందని, ఇక్కడ వచ్చే పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా ఈప్రాంతంలో పరిశ్రమలు రాకతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని హెూం మంత్రి అనిత అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా మన ప్రాంతం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని నక్కపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.కార్యక్రమంలో పెదబోదిగలం సర్పంచ్ మునిషా,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావును కలిసిన వైకాపా నాయకులు..

**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ను పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలానికి చెందిన వైకాపా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సిరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో కలిశారు. రాజమండ్రి నుంచి విశాఖ వెళ్తుండగా అడ్డరోడ్డు వద్ద కొద్ది సమయం ఆగిన ఆయనను కలిసిన పార్టీ నాయకులు గొర్ల బాబురావు, ఎలమంచిలి తాతబాబు, ఎరుపల్లి నగేష్ ,గొర్ల నాగ అప్పలరాజు తదితరులు కలసి నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను ఆయనతో మాట్లాడారు. మళ్ళీ మంచి రోజులు వస్తాయని అందరూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని బాబురావు సూచించారు.

## 2024 వరల్డ్ యోగ కప్ సాధించిన చిన్నారి ముత్యాల దైవజ్ఞ




**చోడవరం డిసెంబర్, 29, ప్రభాతవార్త**

ఈనెల 28 న యూనివర్సల్ హీరో యోగ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం రిషికొండ సాయి ప్రియ రిసార్ట్ లో జరిగిన వరల్డ్ యోగ కప్ 2024 యోగ పోటీలలో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం విద్యార్థిని ముత్యాల దైవజ్ఞ వరల్డ్ యోగ కప్పు సాధించింది.యోగ గురువు పుల్లేటి సతీష్ దగ్గర యోగ విద్యను అభ్యసిస్తున్న 6 ఏళ్ల చిన్నారి ముత్యాల దైవజ్ఞ ప్రథమ స్థానం సాధించి యోగ కప్ కైవసం చేసుకుని మన దేశానికి మన రాష్ట్రానికి మన జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిందని, అలాగే మత్స్య ఆసనం, పద్మ సర్వంగాసనం, గండ బేరుండా ఆసనం లో మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించిందని యోగ గురువు పుల్లేటిసతీష్ తెలిపారు. ఈ చిన్నారిని ప్రపంచ యోగ విజేతగా తీర్చుదునందుకు యోగ గురువు సతీష్ ని దైవజ్ఞ తల్లిదండ్రులు ముత్యాల నవీన్ కుమార్ ముత్యాల రమ్య అభినందించారు ప్రపంచ యోగ విజేత దైవజ్ఞను పతంజలి యోగ శిక్షణ కేంద్రం సభ్యులు చోడవరం పెద్దలు ప్రముఖులు ప్రజలు అభినందించారు.

## చోరీ కేసులో ఒక వ్యక్తి అరెస్టు

**చోడవరం డిసెంబర్, 29, ప్రభాతవార్త**



చోరీ కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి 1000 రూపాయలు నగదు, 10 సెల్ఫోన్లు స్వాధీన పరుచు కున్నట్టు ఎస్సై జోగారావు ఆదివారం తెలిపారు. బస్సు ఎక్కుతుండగా ఒక వ్యక్తి తన పర్స్ దొంగలించారని ఒక మహిళ ఈనెల 28న చేసిన ఫిర్యాదు మేరకు ఇద్దరు మధ్యవర్తులతో దర్యాప్తు జరుపుతుండగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా అతని వెంబడించి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అతడు గోనుపట్టి సువార్త రాజు గా గుర్తించి అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

## ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**అనకాపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

తమ తోటి స్నేహితుని కుటుంబం కష్టాల్లో ఉన్నారని వారిని ఆదుకున్న పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. 1994 95 పదవ తరగతి బ్యాచ్ పిక్నిక్ విశాఖపట్నం రుషికొండ, తోట్ల కొండ బీచ్, వుడా పార్క్ తదితర ప్రాంతాలలో ఉత్సాహంగా ఉల్లాసంగా పాత జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకుంటూ ఆదివారం సరదాగా గడిపారు. ఈ సందర్భంగా తమ తోటి పూర్వ మిత్రులు జువ్వల రామకృష్ణ, చనిపోతే వారి కుటుంబానికి 50,000, ఆడారి తాత నాయుడు చనిపోతే వారి కుటుంబానికి 60 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండ్లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఆడారి పోలికరణ్, ఆడారి రాజు, పెంటకోట విజయ్, దొడ్డి రమణ, డాక్టర్ రవి, కుదురేళ్ల ప్రసాద్, గుప్త, మల్ల పరదేశి, కొయిలాడ శివాజీ, పెంటకోట కమాండర్ పట్టాభి తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాసరావు, కర్రీ భాస్కరరావు, ఎల్లపు నాగేష్, దొడ్డి చంద్రావు, పెంటకోట గోపీనాథ్, మా ఊరి సాంబశివరావు, క ర్రీ రాము,దొడ్డి కృష్ణ ( బుజ్జి)పి మంగారెడ్డి, పెంటకోట సాజా, బి శెట్టి,లక్ష్మణరావు, ఎల్లపు మోహన, దాడి వెంకట సూరి అప్పారావు, బోజ అప్పారావు, దొడ్డి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## బుక్ రీడింగ్పై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

**గొలుగొండ డిసెంబర్, 29, ప్రభాతవార్త**

విద్యార్థులు బుక్ రీడింగ్ పై ఆసక్తి పెంచుకొవాలాలని గ్రంథాలయ అధికారి రాజు బాబు అన్నారు. ఆదివారం సెలవు సెలవు కావడంతో గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం విద్యార్థులచే నిర్వహించారు. విద్యార్థులు చదువుపై మక్కువ పెంచుకొని పాఠశాలల సెలవులు రోజున గ్రంథాలయాన్ని సందర్శించి ఎన్నో విషయాలను అధ్యయనం చేసే అవకాశం ఉందన్నారు. చరిత్రను తెలియజేసే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని వాటిపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం బుక్ రీడింగ్,స్టోరీస్ టెల్లింగ్ పై విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.






## పుణ్యకోటిపై పక్షివాహనుడు





**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పుణ్యకోటి వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది.ముందుగా ఆలయం లో ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భాగవతం సాయి గోపాలా చార్యులు నిత్య హెూమాలు నిర్వహించారు.అనంతరం పుణ్యకోటి వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని పల్లకిలో గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధులలో తిరువీధి సేవను నిర్వహించారు.తదుపరి గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పవన్ కుమార్, జ్ఞాన ప్రమోద్, సింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి..

### ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

### రూ.39,060 నగదు స్వాధీనం..

**ఎలమంచిలి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం గోవిందపాలెం గ్రామ శివారు జీడి తోటలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో రాంబిల్లి ఎస్ఐ నాగేంద్ర తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పేకాటాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 39060 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలియజేశారు. మీరు పై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కశింకోట డిసెంబర్, 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కశింకోట డీ.పీ.ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–93లో పదో తరగతి చదువుకున్న పూ ర్వవిద్యార్థులు ఆదివారం పడమటమ్మ లోవ సమీప తోటలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డ వారంతా కలిసి హెూదాల ను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగ క్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్ర్యమంలో ఆళ్ల వెంకట అప్పారావు,నంబారు సత్యారావు,(ఎస్పీల్), యర్రంశెట్టి శ్రీనివాసరావు, కోన గంగరాజు,నంబారి రమణ, పెంటకోట సైదునాయుడు,వేగి పాపారావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు,మెడిసెట్టి నూకరాజు,పైలా ప్రసాద్, మళ్ళ రాంబాబు, దాడి ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..!





**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**

జనసేన పార్టీ రాజయ్యపేట జనసేన పార్టీ అధ్యక్షులు పీక్కి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన శిబిరంలో శ్రీ కుసుమ కావ్య ఫౌండేషన్ సహకారంతో జనసేన పార్టీ నిర్వహించిన శిబిరంలో మాహాత్మ గాంధీ ఆసుపత్రి, కేర్ ఆస్పత్రిలో ఉన్నత డాక్టర్లు వి. సుభద్ర, రాహుల్, వినయ్, పాల్, వారిచే స్త్రీలకు గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్ అన్ని రకముల క్యాన్సర్స్ 6000 వేలు విలువ గల పరీక్షలు చేసి, గుండెకు ఎముకులకు సంబంధిత పరీక్షలు డెంటల్ సంబంధించిన పరీక్షలు, జనరల్ పరీక్షలు చేయడం జరిగింది. అందులో క్యాన్సర్ టెస్టలు 170 మందికి, గుండె మరియు ఎముకూరు సంబంధిత టెస్టులు 200 మందికిడెంటల్ పరీక్షలు 70 మందికి, మొత్తంగా440 మందికి ఉచిత వైద్య శిబిరన్ని సద్వినియం చేసుకున్నారు, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినటువంటి కుసుమ ఫౌండేషన్ సభ్యులను, పిక్కి స్వామికి, జనసేన పార్టీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ శివదత్ బోడపాటి అభినందించారు . ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా ఆటో సర్వీస్, ఇంటి దగ్గర నుంచి నడవలేకపోతున్న ప్రజలకు బోయపాడు, రాజయ్యపేట వారికి ఇంటి వరకు ఆటో సర్వీస్ కూడా ఉచితంగా సర్వీస్ చేయడం సంతోషదాయమన్నారు. ప్రజల ఆదరణ ఉండటం వల్ల అనేక ఉచిత శిబిరాలనులి ఏర్పాటు చేస్తారని పిక్కి స్వామి తెలియజేశారు. ఇంతటి చక్కటి కార్యక్రమానికి విజయవంతం చేసినటువంటి కుసుమ ఫౌండేషన్ లను రాజయ్యపేట గ్రామ ప్రజలకు అభినందించారు.

## "బోడపాటి"ని అభినందించిన జనసేన నాయకులు...

**నక్కపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త**



రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ,రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివధత్ ను జనసేన పార్టీ రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు, సేనాపతి బాబురావు ,మాస్టర్ నక్కపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## వర్గీకరణలో రెళ్ళీలకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలి..

**గొలుగొండ డిసెంబర్, 29, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ ఆందోళన చేపట్టారు. ఏ ఎల్ పురం లో ఆదివారం నిర్వహించిన రెల్లిగర్జన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి అప్పన్నబాబు డిమాండ్ చేశారు. రెల్లి సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని కులగన్నుల్లో అయిదు శాతం రిజర్వేషన్ కేటాయిచాలంటూ గర్జనలో స్పష్టం చేశారు ఎస్సీ వర్గీకరణ జరుగుతున్న తరుణంలో ఢిల్లీలను గుర్తించి తగు న్యాయం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోన నారాయణరావు డిమాండ్ చేశారు. గొలుగొండ, కోయ్యూరు, నాతవరం, జీకే వీధి మండలాలకు చెందిన రెండు కులస్తులు గర్జనలో పాల్గొని తమ డిమాండ్లను వ్యక్తం చేశారు. ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి రిజర్వేషన్ కల్పన కోసం అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి సత్యనారాయణ, బంగారు లక్ష్మీనారాయణ, సింగారపు కృష్ణ, నాగరాజు బంగారు కృష్ణ, తో పాటు ఆయా సంఘాల మండల సభ్యులు, వెల్లి కులస్తులు పాల్గొన్నారు.

# అల్లూరి మన్యం గజ.. గజ!

**ఏజెన్సీలో పడిపోతున్న ఉష్ణోగ్రత:**
**ఎముకలు కొరికే చలి:**
**పాడేరు లో 11.9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు:**



పాడేరు, డిసెంబర్, 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు పాడేరు ఏజెన్సీలో చలితీవ్రత పెరుగుతూ ఉష్ణోగ్రత రోజు రోజుకు పడిపోతూ ఉంది.మన్యంలో ఎముకలు కొరికే చలితో ప్రజలు గజ గజ వణుకు తున్నారు.చలి తీవ్రత పెరగటంతో చేతులు,కాళ్ళు చల్లబడిపోతు తిమ్మిర్లు పడుతున్నాయి.దీంతో మన్యంలో చలి తీవ్రత ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.మన్యంలో దారుణంగా ఉష్ణోగ్రత పడిపోతుంది. మన్యంలో చలితో పాటు మంచు సాయంత్రం ఐదు గంటల నుంచి కురుస్తు మరుసటి రోజు ఉదయం సుమారు 10 గంటల వరకూ సూర్యుడు కనిపించలేదు. దీంతో మన్య ప్రజలు చలి తీవ్రతకు తట్టుకోలేకపోతున్నారు. ఏజెన్సీలో చలి ఎక్కువ కావడంతో మన్య ప్రజలు స్వెట్టర్లు, జర్కీన్లు, మంకీ టోపీలు, శాలువాలు, మఫ్లర్లు ధరిస్తూ చలికి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వీటితో కొంత ఉపసమనం పొందుతున్నారు.అలాగే ఏజెన్సీలో ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. మన్యంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది చలి తీవ్రత పెరుగుతూ వస్తూ ఉంది. అంతేకాకుండా మన్యంలో ఎన్నడూ లేని విధంగా ఆదివారం తెల్ల వారు జాము నుంచే మంచు వర్షంలా కురుస్తు ఉంది.మంచు కురుస్తూ దట్టమైన పొగ మంచు కురుస్తుండటంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు చాలా అప్రమత్తంగా ఉంటూ రహదారి క్లియరెన్స్ లేక ప్లైట్లు వేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నారు. ఒకవేళ వాహన చోదకులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు అవకాశం కల్పించే వారవుతారు.వాహన దారులు ఎల్లో లైట్లు వేసుకుంటూ వచ్చిన దగ్గరకు వచ్చే వరకూ ఎదురుగా వచ్చే వాహనాలు లేదా మనుషులు కనిపించే పరిస్థితులు మన్యంలో ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. అయితే స్కూల్ వెళ్లే విద్యార్థులు స్వెట్టర్,మంకీ టోపీలు ధరిస్తూ చలి వెతుకుతున్నారు. గిరిజన మహిళలైతే ఇంటి పనులు అలాగే గ్రాగునీరు తెచ్చుకోవడానికి సుదూరు ప్రాంతాలకు వెళ్లే చలిలో గ్రాగునీటిని తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు మాత్రం ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న చలికి వణుకుతూ విధులకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ద్విచక్రవాహన దారులైతే క్యాంపులకు వెళ్లాలనుకుంటే జర్కీనీలు చేతులకు గ్లౌజులు ధరించి హెల్మెట్ పెట్టుకుంటూ వెళుతున్నారు. ద్విచక్రవాహన దారులకు మాత్రం ఎదురెదురుగా వచ్చే వాహనాలు మంచుకు కనిపించకపోవడంతో అప్రమత్తంగా లైట్లు వేసుకుంటూ వెళుతున్నారు. పాడేరు ఘాట్ రోడ్డులో మధ్యాహ్నం నుంచే మంచు పొగ పూర్తిగా రహదారులను కమ్మేయడంతో వాహన చోదకులు అలాగే ఆర్టీసి బస్సులు అప్రమత్తంగా ఘాట్ డ్రైవింగ్ చేస్తున్నారు.చలి తీవ్రతతో మన్యంలో ఎక్కడ చూసినా మంటలు వేసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు.మన్యంలో చలి తీవ్రత పెరుగుతూ ఉష్ణోగ్రత పడిపోతుండటంతో జీరో ఉష్ణోగ్రత నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్తున్నారు. పాడేరు ఏజెన్సీలో నమోదు ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాడేరు లో 11.9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, అనంతగిరి 13.0 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా అరకు వ్యాలీలో 9.4 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా,చింతపల్లి 10.5 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా డు%శీ%బ్రిగూడ లో 10.5 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 9.3 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా జికే వీధి10.4 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, హుకుంపేట11.5 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు 14.2డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, ముంచంగిపుట్టు 13.1డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబయలు 12.1 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయింది. రానున్న రోజుల్లో చాలా తీవ్రత మరింత ఎక్కువై ఉష్ణోగ్రత జీరో స్థాయికి పడిపోయే ప్రమాదం ఉందని మన్యంలో నివసిస్తున్న వృద్ధులు ఇక్కడ పరిమితం కావాలని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు.








## పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

పాడేరు, డిసెంబర్, 29, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి దర్శనానికి భక్తులు బార్లు తీరారు.దీంతో ఆదివారం అమ్మ వారి ఆలయంలో భక్తులతో కికికిటలాడింది.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆలయం వద్దకోటలు దాన్యులతో అలరించారు. కోలాటాల బృందం నృత్యాలను వందల మంది భక్తులు వీక్షించారు. అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్మన్ వ%శీ%జంగి కాంతమ్మ, శ్రీ ఉమా నీలకంఠేశ్వర ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట,వడ్డాది మాడుగుల వార్త విలేకరి పుట్టా శ్రీనివాసరావు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆధ్వర్యంలో జరగగా ఆలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ, కిల్లు చంద్రమోహన్, లకే రత్న బాయ్, దన్నేటి పలాస రాము, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, దంపతులు, గబలంగి శంకర్ రావు, కారం దేముడు, మెకానిక్ రమణ,చిన్ని, సమ్మర్ల గోపాల్, కోరారాము,ఆలయ కమిటీ గుమస్తాలు సూర్య ప్రకాష్, సత్యనారాయణ పాల్గొన్నారు

## లంబసింగికి పోటెత్తిన పర్యాటకులు

**వీకెండ్ లో కుటుంబాలతో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులు.**

చింతపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త



ఆంధ్రకశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. వీకెండ్ ఆదివారం లంబ సింగి ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు భారీ సంఖ్యలో కుటుంబాలతో కలిసి పర్యాటకులు తరలి వచ్చారు. లంబసింగి జంక్షన్, చెరువులవేనం, తాజంగి జలాశయాల్లో ఉదయం ఐదు గంటల నుంచి పర్యాటకుల సందడి ప్రారంభమైంది. ఈ సంవత్సరాంతపు చివరి ఆదివారం కావడంతో చెరువులవేనం వ్యూపా యింట్ వద్దకు భారీ సంఖ్యలో పర్యాటకులు రావడంతో జాతర వాతావరణం తలపించింది. నూతన సంవత్సరాన్ని కూడా ఈ అందాల మధ్య జరుపుకుని అవకాశం కనిపిస్తుంది. మంచు అందాలను తిలకిస్తూ పర్యాటకులు భార్య పిల్లలతో ఎంజాయ్ చేశారు. శ్వేత వర్ణంలో మంచు సోయగాల సరసన ఫొటోలు తీసుకునేందుకు పోటీప డారు. సాయంత్రం వరకు పర్యాటక ప్రాంతాలు రద్దీగా కనిపించాయి. ఈ వాతావరణం జనవరి వరకు కనిపించే అవకాశాలు ఉన్నాయని పర్యాటకులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో సంక్రాంతి పండుగను జరుపుకోవడం చాలా మంచి అనుభూతిని ఇస్తుందని అభిప్రాయాన్ని పర్యాటకులు వెలిబుచ్చారు. కుటుంబాలతో వచ్చి మంచు సోయగాలను, ప్రకృతి అందాలను, సాంప్రదాయ లను గుర్తు చేసుకోవాలంటే ఈ ప్రాంతానికి రావాల్సిందేనని వారు చర్చించుకుంటున్నారు.

## ఆంధ్రుల ఆరాధ్య నటుడు అక్కినేని

**శతవసంతాల స్వరాంజలి సభలో ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్..**

చింతూరు, డిసెంబర్, 29, ప్రభాతవార్త



ఆంధ్రుల ఆరాధ్య అభిమాన నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని ఆయుర్వేద వైద్యం జమాల్ ఖాన్ అన్నారు. ఏలూరు సి ఆర్ ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం అక్కినేని శాతజయంతి ఉత్సవం కనుల విందుగా జరిగింది. ఘంటసాల స్వర పీఠం ఎస్ ఎం సుభాని వ్యవస్థాపక కార్యదర్శి అధ్వర్యంలో నిర్వహించిన సభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు,జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. జమాఖాన్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో నవల నాయకుడిగా ప్రేమ విషాద కథ చిత్రాలకు అభినయ రారాజుగా వెలుగొందిన పద్మ విభూషణ్ నట సామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాలు ఆంధ్రుల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన మాజీ శాసన మండలి చైర్మన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఏఎన్ఆర్ అంటే ఎదురులేని నటన అని రంగస్థలం నుండి చిన్నచిన్న వినోద కార్యక్రమాలు ప్రారంభించి అనతి కాలంలోనే ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న గొప్ప నటుడు అని అన్నారు. అనంతరం జమాల్ ఖాన్, షరీఫ్, ఇతర అతిరథ మహారధులను ఘంటసాల స్వరపీఠం వ్యవస్థాపక కార్యదర్శి సుభహాని , మైనారిటీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ మాబు సుభాని, దేవరకొండ కోటేశ్వరరావు ,ఆలపాటి నాగేశ్వరరావు, రెడ్డి అప్పలనాయుడు, ఎండి మస్తానమ్మ, గారపాటి సీతారామాంజనేయ చౌదరి లను షాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్రీమతి జి నీలిమ, కార్యక్రమంలో ఆ పాత మధుర గాన రంజని కార్యక్రమంలో పలు గేయాలను వీటి అర్జున్ రావు, శ్రీమతి ఆశ ఆలపించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా మైనారిటీ సాధికార కమిటీ కన్వీనర్ షేక్ సుభాన్. షేక్ ఇబ్రహీం, నూర్ భాషా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, కార్యక్రమ నిర్వహణ కమిటీ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ద్వారా పశుగ్రాస సాగుకు సహకారం..

రాజవొమ్మంగి డిసెంబర్, 29, ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకం ద్వారా ఐదు ఎకరాలు భూమి గల ఎస్సీ, ఎస్టీ రైతులు , సన్న చిన్నకారు రైతులు పశు గ్రాస సాగుకు సహకారం అందించడం జరుగుతుందని యం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 10 సెంట్లు నుండి 50 సెంట్లు వరకూ సాగుచేయనున్న రైతులు దరకాస్తు చేసుకోవచ్చునని అన్నారు.జాబ్ కార్డు, ఒన్ బి, ఆధార్, బ్యాంకు, రేషన్ కార్డు జిరాక్సు కాపీలను రైతు భరోసా కేంద్రానికి కాని, పశు వైద్యాధికారికి కానీ అర్జీలు అందించాలని వెల్లడించారు. 10 సెంట్లుకు రూ.6, 599లు, 20 సెంట్లుకు రూ.13, 197లు, 30 సెంట్లుకు రూ.19, 795లు, 40 సెంట్లుకు రూ.26, 394లు, 50 సెంట్లుకు రూ. 32, 992లను వేతనాలు, మెటీరియల్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని ఏ. పి.ఓ సురేష్ కుమార్ తెలిపారు.

## బీటి రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధి

**ఎంపీపీ బోయిన కుమారి**



గూడెం కొత్తవీధి, డిసెంబర్, 29, ప్రభాతవార్త

బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. ఆదివారం మండలంలో మారుమూల ప్రాంతమైన అమ్మవారి దారకొండ గ్రామంలో ఆరు లక్షల వ్యయంతో మంజూరైన 135 మీటర్ల బీటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. దశాబ్దాలుగా కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణంతో మోక్షం కలుగుతుందని ఆమె అన్నారు.దపాల వారిగా పూర్తిస్థాయి అభివృద్ధికి సహకరిస్తామని మండలంలో మంజూరైన నిధులను అభివృద్ధి పనులకు వినియోగిస్తామని ఆమె తెలిపారు.స్థానిక సర్పంచ్ ముర్ల సత్యవతి,ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ దావూద్,గాయకొండ సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు,ముర్ల చంటిబాబు, కూటమి నాయకులు పండ చిన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు బిడ్డలు గంజాయి సాగు, రవాణకు దూరంగా ఉండాలి: ఎస్ఐ వెంకటేశ్వర్లు

చింతపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త



ఆదివాసీలు గంజాయి సాగు, రవాణకు దూరంగా ఉండాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పెదబరడ గ్రామ పంచాయతీలో గిరిజనులతో ఆయన మమేకమయ్యారు.గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గంజాయి వల్ల యువత విలువైన జీవితాలను నాశ నం చేసుకుంటున్నారన్నారు. దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా దాని మూలాలు గిరిజన ప్రాంతంవైపు చూ పిస్తున్నారన్నారు. గంజాయి వల్ల గిరిజన ప్రాంతానికి చెడ్డపేరు వస్తుందన్నారు. గిరిజనులు అసాంఘిక కార్యక్రమాల వైపు మొగ్గుచూపుటమే కాదు , సమాజంలో ఒక స్థాయిని చూపించే శక్తి కలవారిని నిరూపణ చాలా సందర్భాల్లో అయిందన్నారు. ఆ దిశగా గిరిజను లు ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. గిరిజనులు గంజాయి సాగు, రవాణ చేస్తూ పట్టుబడితే కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుందన్నారు. గంజాయితో పట్టుబడిన వ్యక్తుల ఆస్తులను సైతం జప్తు చేస్తామన్నారు. గిరిజనులు గంజాయి వ్యాపారులకు సహకరించరాదని, సాగు, రవాణను పూర్తిగ విడిచిపెట్టాలనారు. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా సమీపంలోనున్న పోలీసు స్టేషన్కి వచ్చి ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. గ్రామాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసులు గుర్తించి సంబంధి తశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## రెండు సచివాలయాల్లో ప్రభుత్వ ఆధార్ సేవలు

రాజవొమ్మంగి డిసెంబర్, 29, ప్రభాతవార్త

మండలంలో దూసరపాము, జడ్డంగి గ్రామ సచివాలయాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్న ట్లు ఎం. పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు ఆధార్ తీసుకొని10 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఆధార్ డాక్యుమెంట్ తో అప్డేట్ చేసుకోవాలన్నారు. ఫింగర్ ప్రింట్ అప్డేట్, జిల్లా మార్పు, మొబైల్ నంబర్ లింకు.ను కూడా చేసుకోవచ్చునని తెలిపారు. లేనిచో ప్రభుత్వ నుండి పొందే పథకాలు ఆగిపోయే అవకాశం ఉంటుందని ప్రజలకు ఎంపీడీఓ తెలియజేస్తున్నారు.

## భాజాపా మండల అధ్యక్షునిగా కాకూరు శేఖర్ ఎన్నిక

**పదవికి న్యాయం చేస్తా పార్టీ బలోపేతానికి కృషి చేస్తా :కాకురి శేఖర్**



గూడెం కొత్తవీధి, డిసెంబర్, 29, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా కాకూరి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మాజీ మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు ఇంటి వద్ద భారతీయ జనతా పార్టీ ఎన్నికల పరిశీలకులు సీనియర్ నాయకులు కుడుముల వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో కాకూరి శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ పెద్దలు తెలిపారు.పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఆయనకు మండల అధ్యక్ష పదవి వరించడం సంతోషకరమైన అంశమని జిల్లా నాయకులు భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్ అన్నారు.పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించబడుతుందని కార్యకర్తలతో మమేకమై మరింత బలోపేతానికి కృషి చేయాలని ఆయనన్నారు. గత ఎన్నికలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేసిన మండల బిజెపి నాయకులను ఆయన కొనియాడారు గ్రామాలలో పర్యటించి సంక్షేమం అభివృద్ధి గురించి వివరించాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన కాకూరి శేఖర్ మాట్లాడుతూ పదవికి న్యాయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. అనంతరం పార్టీ పెద్దలు అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి,అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు,సన్యాసయ్య, లక్ష్మణ్,రాము,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన జెడ్పీ స్కూల్ విద్యార్థిని చాందిని

చింతపల్లి, డిసెంబర్, 29, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గోపి నాయక్ చాందిని ఎంపికైనట్లు జిల్లా కోఆర్డినేటర్ పి. రమణ మూర్తి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదోవ తరగతి చదువుతున్న గోపి నాయక్ చాందిని మండల, జిల్లా స్థాయి కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిందన్నారు. ఈనేపథ్యయంలో ఈనెల 30తేదీన విజ యవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్లో జరిగే రాష్ట్ర సాయి క్వీజ్ పోటీలకు హాజరుకానుందన్నారు. జెడ్పీ స్కూల్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికకావడంపై ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు. ఉ పాధ్యాయులు చిట్టినాయుడు, సన్యాసిరావు. ప్రకాశ్రావులు విద్యార్థిని అభినందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఒకనికి తీవ్రగాయాలు



హుకుంపేట, డిసెంబర్ 29. ప్రభాతవార్త:

ఆగి ఉన్న ద్విచక్ర వాహనమును కారు ఢీకొన్న సంఘటనలు ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల రోడ్డులో ఆదివారం ఉదయం కోట్నాపల్లి నుంచి ద్విచక్ర వాహనంతో హుకుంపేటకు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయుటకు వస్తూ రోడ్డు ప్రక్కన తమ ద్విచక్ర వాహనము ఆపి దిగుతుండగా పాడేరు నుంచి అరకు వైపు వెళుతున్న కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం నడిపిన బీహార్ రాష్ట్రానికి చెందినలాల్ దాస్ కుడికాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన పాడేరు ఏరియా హాస్పిటల్ కి క్షతగాత్రులను తరలించారు. ఈ విషయం తెలుసుకున్న హుకుంపేట ఎస్సై సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసివివరాలు సేకరిస్తూ ఉన్నారు.

## పర్యాటకులతో కిక్కిరిసిన వంజంగి, కొత్తపల్లి పర్యాటక కేంద్రాలు



ప్రముఖ పర్యాటక కేంద్రాలైన వంజంగి మేఘాల కొండకు కొత్తపల్లి జలపాతం కు ఆదివారం సెలవు రోజు కావడంతో పర్యాటకులు వేలాది సంఖ్యలో తరలి రావడంతో పర్యాటకులతో కిక్కిరిసి పోయింది.దీంతో మేఘాల కొండ జలపాతం వద్ద సందడి వాతావరణంతో పాటు ప్రకృతి ప్రసాదించే వ%శీ%జంగి మేఘాలు,సూర్య కిరణాలు తాకిడిని చూస్తూ పర్యాటకులు కేరింతలతో ఎంతో సందడి నెలకొంది.అంతే కాకుండా పర్యాటకులు వేలాదిగా రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసాయి. పాడేరు,ప్రభాతవార్త

## రికార్డులు లేని కారణంగా కుంటుపడుతున్న పద్మాపురం పంచాయతీ అభివృద్ధి

**సర్పంచ్ - పెట్టలి సుస్మిత**

అరకులోయ,డిసెంబర్, 29, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో రికార్డులు లేని కారణంగా అభివృద్ధి కుంటుపడుతుందని ఆ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ పద్మాపురం పంచాయతీ పరిధి లో పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అయితే విచారణ పేరుతో రికార్డులను జిల్లా పంచాయతీ అధికారులు తీసుకువెళ్లడంతో , అభివృద్ధి పనులు కుంటుపడ్డాయాన్నారు. పంచాయతీ పరిధిలోని భీముడు వలస గ్రామంలో ఒక బోరు , పద్మాపురంలో రెండు, ప్రధాన పుట్టు గ్రామంలో ఒకటి, బొందుగుడ గ్రామంలో ఒక బోరు మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. అలాగే ఇతర అభివృద్ధి పనులు కూడా చేపట్టాల్సి ఉందని , అధికారులు త్వరితగతిన రికార్డులను తమకు అందజేసినట్లయితే అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఆమె చెప్పారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద గిరిజనులకు రగ్గుల పంపిణీ

పాడేరు, డిసెంబర్, 29, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఆదేశాల మేరకు మారుమూల పి వి టి జి గ్రామంలో సొసైటీ కార్యవర్గం చలి రగ్గులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ పేద గిరిజనులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాడేరు మండలం గొండెల్లి పంచాయితీ మారుమూల బొడ్డ పుట్టు గ్రామం లో పేద గిరిజనులకు, వృద్ధులకు,మహిళలకు చలికాలం కావడంతో రగ్గులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పి సూర్యరావు, జిల్లా కోఆర్డినేటర్ వి లోహితస్, సభ్యులు జయలక్ష్మి, పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకులకు ముందుగా పోలీస్ శాఖ అనుమతులు తప్పని సరి: పాడేరు డీఎస్పి. పి.ప్రమోద్

పాడేరు, డిసెంబర్, 29, ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అనుకు%శీ%టే ముందుగా పోలీస్ శాఖ అనుమతులు ముందుగా తీసుకోవాలని పాడేరు డీ ఎస్ పి. పి.ప్రమోద్ స్పష్టం చేశారు. ఆదివారం పాడేరు పోలీస్ సమావేశ మందిరంలో పాడేరు పట్టణంలో ఉన్న లాడ్జి యజమానులు,వంజంగి వద్ద ఉన్న అన్నీ రిసార్ట్స్ యజమానులతో డీఎస్పి ప్రమోద్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీ ఎస్ పి. మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు సంబంధించి యజమానులు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఎవరైనా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అనుకు%శీ%టే పోలీస్ శాఖ అధికారుల నుండి తగు అనుమతులు ముందుగానే పొందాలను అయన సూచించారు.ఈ సందర్భంగా పలు సూచనలు లాడ్జి యజమానులకు, రిసార్ట్స్ యజమానులకు చేసారు.లాడ్జ్/ రిసార్ట్స్ లకి ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో తప్పనిసరి సి సి కెమేరాలను ఏర్పాటు చేయాలని,అతి పెద్ద శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్స్ లను వినియోగించరాదని, భహిరంగా ప్రదేశాలలో మద్యం సేవించరాదని, లాడ్జీల్లో,రిసార్ట్స్ ల్లో మద్యం అమ్మరాదని,గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు వినియోగించకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లో వారిని ప్రోత్సహించరాదని పోలీసుల నిబంధనలు పాటించని యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ డీ ఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. శాంతి భద్రతలు విఘాతం కలగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ప్రజలందరూ కూడా శాంతి భద్రతలులకు విఘాతం కలుగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ డి.దీనభందు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక సీజ్.. తహాశీల్దార్ సుబ్బారావు..

ఎటపాక, డిసెంబర్, 29, ప్రభాతవార్త



చింతూరు ఐటీడీఏ పీవో ఆదేశాలు మేరకు మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో ఇటుక బట్టి లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ అన్న ఇసుక ను స్థానిక తహసీల్దార్ కారం సుబ్బారావు, సిఐ కనప రాజు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు అని పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి ని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనింగ్ కొత్త ఇసుక పాలసి 1996 నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రకారం ఈ దాడుల్లో పోలీస్ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## పిహెచ్‌సిల్లో ప్రసవాలు కంటే రిఫర్లు అధికం

రాజవొమ్మంగి డిసెంబర్, 29, ప్రభాతవార్త




రాజవొమ్మంగి మండలంలో మూడు పి.హెచ్.సి లో జరిగే ప్రసవాలు కంటే రిఫర్లు చేసే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. వివరాలు ఇలా ఉన్నాయి . 2022...23 సం. నుండి 2024 సం. డిసెంబరు వరకూ రాజవొమ్మంగి పి.హెచ్.సి పరిధిలో 623 నమోదు కాగా 197 ప్రసవాలు జరిగి 95 మందిని రిఫర్ చేశారు. జడ్డంగి పి.హెచ్.సి పరిధిలో 567 మందికి 180 ప్రసవాలు జరిగి 116 మందిని రిఫర్ చేశారు.లాగరాయి పి.హెచ్.సి పరిధిలో 406 మందికి 95 ప్రసవాలు జరిగి 121 మంది రిఫర్ చేశారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి లో బర్త్ వెయిటింగ్ హాలు ఉన్నా కనీస ప్రసవాలు జరగటం లేదని గణాంకాలు బట్టి తెలుస్తోంది. 2022-23సం లో రాజవొమ్మంగి పిహెచ్ సి పరిధిలో 243 నమోదు అవ్వగా కేవలం 57 ప్రసవాలు జరిగాయి. 25 రిఫర్ చేశారు. 2023-24 లో 263కు 85మాత్రమే పి.హెచ్.సి లో జరిగాయి. 63 మంది ప్రసవం కోసం రిఫర్ చేశారు. 2024 సం. డిసెంబర్ వరకూ రాజవొమ్మంగి పి.హెచ్.సి లో 186 నమోదుకు 50 మాత్రమే ప్రసవాలు జరిగాయి. 62 రిఫర్ చేశారు. జడ్డంగి పి.హెచ్.సిలో 2022-23 సం.లో 252 నమోదు కాగా 111 ప్రసవాలు జరిగి 62 రిఫర్ చేశారు. 2023-24 సం. లో 201నమోదు కాగా 75 ప్రసవాలు జరిగి 43 రిఫర్ చేశారు. 2024సం. డిసెంబర్ వరకూ 146 నమోదు కాగా 35 ప్రసవాలు జరిగి 54 రిఫర్ చేశారు. 2022-23 సం.లో లాగరాయి పి.హెచ్.సి పరిధిలో 128 నమోదు కాగా 29 ప్రసవాలు జరిగి 8మందిని రిఫర్ చేశారు. 2023-24 సం.లో 103 నమోదు కాగా 20 ప్రసవాలు జరిగి 10 రిఫర్ చేశారు. 2024 సం.డిసెంబర్ వరకూ 77 నమోదు కాగా కేవలం 10 ప్రసవాలు జరిగాయి 5 రిఫర్ చేశారు. ప్రసవాలు సంఖ్య కనీస స్థాయి జరగక పోవడానికి పలుసమస్యను జిల్లా వైద్యాధికారి జమాల్ భాషాను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా వెల్లడించారు. జడ్డంగి, లాగరాయి పి.హెచ్.సీలకు బర్త్ వెయిటింగ్ హాల్ సౌకర్యం లేకపోవడం, గర్భిణీ నిపుణులు లేకపోవడం, అత్యవసర బ్లడ్, అపరేషన్ థియేటర్ సౌకర్యం అందుబాటులో లేదన్నారు. ప్రమాద కర లక్షణాలు గల ప్రసవాలు నిర్వహించు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలతో ప్రసవాలు సంఖ్య తగ్గుతుందని అన్నారు.

# సందడిగా జరిగిన కంది కొత్తల పండుగ

కురుపాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్యదైవమైన భాగమైన కంది కొత్తల పండుగ ఘనంగా నిర వ్వహించారు. ఆదివారం ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని హెచ్ గ్రౌండ్‌లో కంది కొత్తల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వం విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు. వీరికి పూలమాలలు అందజేస్తూ ఆదివాసి గిరిజనులు స్వాగతం పలికారు. డప్పు వాయించి ఉత్స వాలను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఉత్స హంగా ప్రారంభించారు. ప్రభుత్వం విప్ జగదీశ్వరి, జిల్లా కలెక్టర శ్యాంప్రసాద్ గిరిజన మహిళతో కలిసి దింసానృత్యం చేశారు. కందికొత్తల ఉత్స వాలు అనంతరం గిరిజనులు కందికాయలు కొత్త కలవడం వారి ఆనవాయితీ. ఈ కార్య క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జిల్లా అధికారులు, ఆదివాసి, గిరిజన నాయకులు నాగభూషణం మాస్టర్, లోవరాజు, ఆరిక చంద్రశేఖర్, వెంపటాపు భారతి, పద్మావతి, పలువురు గిరిజన నాయకులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణం ఎప్పుడు బాబు : మహిళలు

సాలూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



కూటమి సర్కార్ తాము గెలిస్తే మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం అని ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. అనుకున్నట్లే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచింది. దీంతో మహిళలు ఎప్పుడు ఉచిత ప్రయాణం చేస్తామని ఆశగా ఎదురు చూస్తున్నారు. చూస్తూ ఉండగానే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు గడిచిపోయిన ఇప్పటికీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీపై స్పష్టత లేకపోవడంతో మహిళల్లో నిరాశ మొదలైంది. ఎన్నికల హామీలలో సూపర్‌సిక్స్ పథకాలలో ఇదోక మహిళలకు సంబందించిన ప్రత్యేకమైన హామీ కాబట్టి చంద్రబాబు నుంచి ఇప్పుడు గెలిచిన మంత్రులు ఎమ్మెల్యేలు ప్రచారంలో మోత మోగించారు. అనుకున్నట్లుగా ఈ హామీకి మహిళలు ప్రభావితం అయ్యి ఎలన్ రిజల్ట్‌లో స్పష్టమైంది. ఇది ఇలా ఉంచిఏ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న మహిళలపై ఫ్రీ బస్సు స్కీమ్ నివేదికలు అధ్యయనం చేస్తున్నామని ప్రకటించి త్వరలో అమలు చేస్తున్నామని ప్రకటించడం దీనికోసం మహిళలు ఎదురు చూడటం పరిపాటుగా సాగుతుంది. ఈ సంక్రాంతి ఉగాది కైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తామా లేకపోతే కూటమి సర్కార్ ఉత్తర కుమారుడు ప్రగల్బాల్లా మిగిలిపోతుందో అని మహిళలు ఎప్పుడు మా ఉచిత ప్రయాణం బాబు అని అడుగుతున్నారు.

# టీటీడీ చైర్మన్‌ను కలిసిన గొంపకృష్ణ

శృంగవరపుకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



టీడీపీ చైర్మన్ బి.ఆర్.నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానంలో తన చాంబర్‌లో టీడీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి గొంపకృష్ణ ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ చైర్మన్‌గా బిఆర్ నాయుడు ఎన్నికైన రువాత గొంపకృష్ణ మొట్టమొదటిసారిగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా గొంపకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# వాడని విద్యుత్‌కు లక్షల్లో బకాయిలా



చీపురుపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

వాడని విద్యుత్‌కు కూడా బకాయిలు చెల్లించాలంటూ ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు నోటీసులు జారీ చేయడం హాస్యస్పదంగా ఉందని మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ గద్దె బాబూరావు అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2021 సంవత్స రం నుంచి 2023 వరకు ఆ శృాఖ వారి అమరిచన స్మార్ట్ మీటర్లు తిరగలేదంటూ పెనాల్టీల పేరుతో చీపురుపల్లి ప్రాంతంలో సుమారు వంద మంది వరకు లక్షలాది రూపాయల్లో విద్యుత్ బకాయిలు చెల్లించాలంటూ నోటీసులు ఆజరీ చేయడం విచారకరమని ఆయన అన్నారు. ప్రత్యేకించి సినిమా థియేటర్లు, షా మిల్లులు, రైస్ మిల్లులతో పాటు పైపు హెచ్‌పి కెపాసిటీ మోటారు వినియోగించిన వారందరికీ ఏపి ఈపీడీసీఎల్ అధికారులు నోటీసులు జారీ చేయడం దురదృష్టకరమన్నారు. రెండు లక్షల రూపాయల నుంచి సుమారు ఏడు లక్షల రూపాయల వరకు ఒక్కొక్కరికి పెనాల్టీలు చెల్లించాలంటూ నోటీసులు జారీ చేశారన్నారు. 2021 నుంచి 2023 వరకు మద్యకాంలో కరోనా రెండవ దశ కూడా వ్యాప్తి చెందడంతో చాలా మేరకు వ్యాపార సంస్థలు మూతపడ్డాయన్నారు. అదే కాలానికి తిరగని మీటర్లకు కాలనీ విద్యుత్‌కు బిల్లులు చెల్లించాలంటూ నోటీసులు జారీ జారీ చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు మీటర్లు తనిఖీ చేసిన కాలంలో కనీసం సంస్థలకు సంబందించిన వ్యక్తుల వద్ద నుంచి ఎటువంటి సంతకాలు తీసుకోకుండా మీటర్లు తిరగలేదంటూ ఫెనాల్టీలు విధించడం తగదన్నారు. గత ప్రభుత్వం ఎస్.ఆర్.సి వద్ద అడ్డగోలుగా వాడిన 32 వేల కోట్ల అప్పులను తీర్చాలన్న దురద్దేశ్యంతో ఇటువంటి తప్పుడు బిల్లులును పంపించాచారని గద్దె ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు విధిగా ప్రస్తుతం ప్రభుత్వం తీరచక తపపదు గనుక ఇటువంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు ఇటువంటి తప్పుడు బిల్లులను సృష్టించి సర్థుబాటు అనే ముద్దుపేరుతో వినియోగదారులపైన పెనుబారం మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యేకు ఈ విషయమై ఫిర్యాదు కూడా చేశామన్నారు. ముఖ్యమంత్రి సంబందిత అధికారులు సమస్యను పరిష్కరించాలని సిఫార్సు చేసినట్లు గద్దే వివరించారు.

# ఇంటర్ విద్యార్థి అదృశ్యం

మక్కువ, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



మండలంలోని కాశీపట్నం పంచాయతీ కొండ రేజేరు గ్రామానికి చెందిన వాకాడ హర్ష అనే ఇంటర్ విద్యార్థి ఈ నెల 23వ తేదీన అదృశ్యమయ్యాడు. వాకాడ హర్ష తండ్రి పైడపునాయుడు తెలిపిన వివరాల ప్రకారం హర్ష బొబ్బిలి ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్స రం చదువుతున్నాడని ఈ నెల 18వ తేదీన ఇంటికి వచ్చి 23వ తేదీన కళాశాలకు తిరిగి వెళ్ళాడని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం హర్ష స్నేహితుడు ఫోన్ చేసి హర్ష గుర్తించి అడుగుగా హర్ష కళాశాలకు వెళ్ళలేదని తెలిసిందని ఆయన అన్నారు. హర్ష తల్లిదండ్రులు కళాశాలకు వెళ్ళి విచారించగా కళాశాలకు వస్తే తమ రిజిస్టర్లో ఎంటర్ అవుతుందని విద్యార్థి కళాశాలకు రాలేదని వారు తెలిపారని ఆయన అన్నారు. హర్ష కనబడకలేదని స్థానిక పోలీస్టేషన్ ఫిర్యాదు చేసేందుకు వచ్చామని ఆయన తెలిపారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

చీపురుపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



పేదబడుగు బలహీన వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా రాష్ట్రంలో తెలుగుదశం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్‌నాయుడు అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో వివిధ రకాల అనారోగ్యాల కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక స్థోమత లేని వారికి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మల్లిక్‌నాయుడు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి చూడలేక మాజీ ముఖ్యమంత్రి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. గడచిన ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేసి ్రజలు గుణపాం చెప్పినప్పటికీ వైసిపి నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. వైసిపి పాలనలోనే విద్యుత్ చార్జీలను పెంచి వారి మళ్లి దర్నాలు రాస్తారోకోలు చేయడం హాస్యస్పందంగా ఉందన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండలం అలజంగి గ్రామానికి చెందిన మీసాల సూరప్పడుకు మంజూరైన 51,531 చెక్కులను మలల్లిక్ నాయుడు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, తెలుగుదేశంపార్టీ మండలాధ్యక్షుడు రౌతు కామునాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి పట్టణ పార్టీ అద్యఒఉడు గవిడి నాగరాజు, అలజంగి తెలుగుదేశం పార్టీ నాయకులు శనపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన తీర్థం పుచ్చుకున్న వైకాపా కార్యకర్తలు

గరివిడి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



మండలంలోని తాటిగూడ గ్రామ వైకాపా కార్యకర్తలు, ఆపార్టీని వీడిని ఆదివారం చీపురుపల్లి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. తాటిగూడకు చెందిన యడ్ల రమణ నేతృత్వంలో చేరికలు జరిగాయి. పది కుటుంబాలకు శ్రీనివాసరావు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన నేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో విసినిగిరి జనసేనకు సంబంధించి పలు అంశాలపై ప్రసంగించారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి : ఎమ్మెల్యే

రామభద్రపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సూచించారు. మండల కేంద్రంలోని శ్రీరామంనగర్ కాలనీకి యూత్ నిర్వహించిన ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంటు ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పట్ల యువతి ఆసక్తి కనబరచాలన్నారు. క్రీడల్లో నైపుణ్యం సాధించడం ద్వారా నైపుణ్యతను వెలికి తీయవచ్చన్నారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంటు ప్రారంభించారు. కాగా పార్వతీపురం బొబ్బిలి టీఎం సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ క్రీడా ప్రాంగణంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోడూరు షణ్ముఖ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, తెలుగుదేశంపార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, ఎస్.ఐ వెలమల ప్రసాదరావు, సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, టోర్నమెంటు నిర్వాహకులు కొల్లి బాస్కరరావు, బెల్లాన క్రాంతి కుమార్, రాందేవ్, బెల్లాన రవికుమార్, శ్రీరాంనగర్ కాలనీ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్.కోట మండల బిజెపి అధ్యక్షునిగా కోన మోహన్ ఎన్నిక

లక్కవరపుకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఎల్.కోట మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా కోన మోహన్ ఎన్నిక అయ్యారు. ఆదివారం ఎల్.కోట మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేటు పంక్షన్ హాల్‌లో భారతీయ జనతాపార్టీ ఎల్.కోట మండల నూతన అధ్యక్షుని ఎన్నికకు ఎల్.కోట మండలం క్రియాశీల సభ్యుడు అలాగే బూత్ అధ్యక్షుల ముఖ్య సమావేశం మండల అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల పరిశీలకులు విశాఖ పార్లమెంటు జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరంగ దానేష్ ఎల .కోట మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి దొడ్డి సూర్యరావు నియోజకవర్గ సభ్యత్వ సహ ప్రముఖ బి.సత్యనారాయణ హాజరై నూతన మండల అధయక్షుని ఎన్నిక జరపడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎల్.కోట మండల అధ్యక్షునిగా కోన మోహన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జి.సత్యనారాయణ పార్టీ ముఖ్య నాయకులు కె.ఎల్. రామకోటి వి.చిరంజీవి చంద్రరావు, ఎస్.కిరణ్, క్రియాశీల సభ్యుడు బూత్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# టీడీపీలో భారీ చేరికలు

బొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని బిళ్లలవలస వైకాపా గ్రామ సర్పంచ్ నెట్టి యేసు రత్నం ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన 250 కుటుంబాలు వైకాపా నుంచి ఆదివారం టీడీపీలో చేరారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో 250 కుటుంబాలు పెద్దలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో వైకాపా పార్టీకి మండలంలో బారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో వైకాపా నుంచి టీడీపీలోకి చేరుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందని ఇంకా చాలా మంది తమ పార్టీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోరాడ కృష్ణ, బోర్లె అప్పలనాయుడు పాల్గొన్నారు.

# 31న ఉత్తరాంధ్రా తెలగ సామాజికవర్గ సమన్వయ సదస్సు

విజయనగరం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఈనెల 31వ తేదీన ఉత్తరాంధ్రా తెలగ సామాజికవర్గ సమన్వయ సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎజ్జు మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం నుంచి గంట్యాడకు వెళ్ళే దారిలో సూర్య ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న రోడ్డులో జగదాంబ నగర్‌లో తమ స్వగృహంలో నిర్వహిసా ్తమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన తెలగ సంఘం ప్రతినిధులు ఈ సదస్సు కు హాజరవుతారని తెలిపారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

## టీడీపీ విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు రవిశేఖర్



నెల్లిమర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్త

టిడిపి విశాఖపట్నం అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీని ఆయన కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ ఆదివారం కలిసి సభ్యత్వ నమోదు గురించి చర్చించారు. ఈ నెల 31తో సభ్యత్వ నమోదుకు గడువు ముగుస్తున్న దృష్ట్యా లక్ష్యాని ్న సాదించేందుకు మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎంపీ భరత్‌తో కూడా రవిశేఖర్ మాట్లాడారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

గజపతినగరం, డిసెంబరు 29 ప్రభాతవార్త

ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికే తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ గజపతినగరం నియోజక వర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దుర్గా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక మంత్రిగా, ఆర్‌బిఐ గవర్నర్‌గా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పారిశ్రామిక రంగంలో లక్షలాది ఉద్యోగ కల్పనచేసి ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. భారత్‌ను వృద్దిపదంలో నడిపించి, ప్రపంచ ఆర్థిక వ్యాపార శృాఖగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.

# కబడ్డీ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన బాలబాలికలకు ఎమ్మెల్యే అభినందనలు

విజయనగరం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంలో జరిగిన 50వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో విజయనగరం జిల్లా బాలుర, బాలికల జట్లు విజయం సాధించి ద్వితీయ స్థానం పొందారు. దీనిపై విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు స్పందిస్తూ బాల బాలికలు విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన క్రీడాకారులను ఆమె ఆదివారం అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# 'బొంతలకోటి'కి అరుదైన గౌరవం

## బొంతలకోటి కళాబోధనకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు

గజపతినగరం, డిసెంబరు 29 ప్రభాతవార్త



గజపతినగరానికి చెందిన బొంతలకోటి శంకరరావు మాస్టారుకు మరో అరుదైన గౌరవం దక్కింది. ఇప్పటికే దేశంలో ఎన్నో ఉత్తమ అవార్డులు స్వంతం చేసుకున్న బొంతలకోటి అవార్డుల జాబితాలో మరోకటి చేరింది. గత 25 సంవత్స రాలుగా నిరి ్విరామంగా , జానపద కళారూపాలతో బోధిస్తూ, కళా రంగానికి విద్యారంగానికి, సాహిత్య రంగానికి చేసిన కృషికి గుర్తింపుగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. ఈ విషయాన్ని ఆయన ఆదివారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు శంకరరావు మాస్టారు మెంటాడ మండలం జిటి పేట ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. గత 25 సంవత్స రాలుగా జానపద కళారూపాలతో సంగీత వాయిద్య పరికరాలతో కళా బోధన చేస్తూ అతి చిన్న వయసులోనే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడుగా, అంతర్జాతీయ శాంతి సంస్థ ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీతగా, కామన్‌వెల్త్ బంగారు పతక విజేతగా, రాష్ ్ట ,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 350కు పైగా అవార్డులు అందుకున్నారు ముగ ్గరు రాష్ట్ర పతులు నుంచి ప్రశంసలు, అవార్డులు కూడా పొందారు. గత మూడు సంవత్స రాలుగా గంగచోళ్లపెంట, గుర్ల తమ్మిరాజుపేటల్లో బొంతలకోటి కళారూపాలతో విద్యాబోధన విధానాన్ని పరిశీలించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు బొంతలకోటి అనన్యమైన విశేషకృషిని గుర్తించి 2024 వ సంవత్స రంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేవారు. 5000పాటలు రచించి, 100 బుర్రకథలు , 87 వీది నాటికలు రచించి జానపద కళారూపాలతో విద్యాబోధన విదానాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ బొంతలకోటి ఘనతను గుర్తించినసంస్థ చైర్మన్ డాక్టర్ అవినాష్ శకుండే బొంతలకోటి గుర్తింపును దృవీకరిస్తూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ప్రశంసా పత్రంతో పాటు బంగారు పతకం అందజేశారు. ఈ సందర్భంగా బొంతలకోటి స్తానిక విలేకర్లతో మాట్లాడారు. ప్రపంచంలోనే మొదటగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లో పేరు నమోదు కావడం ఒక గొప్ప విశేషంగా వివరించారు. అనితర సాధ్యం కాని విశేష ప్రాచుర్యం పొందిన ప్రతిభావంతులకు ఈ చోటు దక్కుతుంది. మరుగున పడిపోతున్న జానపద కళారూపాలను ఒక పక్క బ్రతికిస్తూ మరో పక్క ప్రస్తుత తరానికి జానపర కళారూపాల యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, ఇంకో పక్క సంగీత వాయిద ్య పరికరాలు హార్మోనియం, కీబోర్డ్ , కంజర, గిటార్, తబల వంటి సంగీత వాయిద్య పరికరాలతో తరగతి గదిలో బోధిస్తూ సంగీత పాఠాలు వివరిస్తూ దేశంలో ప్రప్రదమంగా వినూత్నమైన నూతన ఒరవడిని దేశంలో ప్రవేశ పెట్టినందుకు ఈ అవార్డుకు తనను ఎంపిక చేశారని, ఈ అవార్డు తనను వరించిందని ఆయన వివరించారు. భారత దేశం నుంచి కళాబోధనలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేసుకున్న ప్రథమ వ్యక్తిగా గుర్తించడం 25 సంవత్స రాలుగా విద్యా ్య రంగానికి చేసిన సేవలు ఈ రోజు ప్రపంచ స్థాయిలో గుర్తించడం అదృష్ట ంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల హెచ్.ఎం కె.శ్రీనివాస రామారావు, జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు, ఉప విద్యాశాఖాధికారి కె.మోహనరావు, బి.వెంకటరమణ, స్థానిక చైతన్య భారతి ప్రతినిదులు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, జిటిపేట పాఠశాల ఉపాధ్యాయులు బొంతలకోటిని అభినందించారు.

# జరజాపుపేటలో రక్తదాన శిబిరం సక్సెస్

నెల్లిమర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్త



రక్తదానం చేసేందుకు యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని గరివిడి ఎంఇఓ పోలుబోతు రామారావు, ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్ అవనాపు భానుప్రకాష్ సూచించారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆ గ్రామ సాధన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు, డాక్టర్ భాను ప్రకాష్ మాట్లాడారు. రక్తదానం చేయడం సామాజిక సేవ గా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. రక్తదానంలో అపోహలు తొలగించుకోవాలని అన్నారు. పూర్తి ఆరోగ్య వంతులు, కనీసం 50 కిలోలు బరువు ఉన్న వారు ప్రతి మూడు నెలలకు రక్తదానం చేయవచ్చని సూచించారు. రక్తదానం తో ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చన్న విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ శిబిరానికి యువకుల నుంచి మంచి స్పందన లభించింది. సుమారు 48 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విశాఖపట్నానికి చెందిన ఎన్.టి.ఆర్ బ్లడ్ బ్యాంకు వైద్య సిబ్బంది హాజరై రక్తసేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, ఎంఎం నాయుడు, కాళ్ల రాజశేఖర్, తుమ్ము వెంకటరమణ, అవనాపు మురళీకృష్ణ , పలువురు ఉపాధ్యాయులు, జనసేన నాయకులు, టిడిపి నాయకులు , గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాధన యువజన సంఘం ప్రతినిధులు పోలుబోతు దుర్గాప్రసాద్, బెల్లాన వెంకటరావు, పసుమర్తి వెంకటరమణ, తుము ్మ అశోక్ ,సంఘం సభ్యులు పాల్గొన్నారు

# నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి శ్రీనివాసరావు

నెల్లిమర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్త



నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌ను విజయనగరం డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలపై ఆరా తీశారు. ఏ తరహా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్న విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ప్రధానంగా గంజాయి వినియోగం, అక్రమ రవాణా, కొనుగోళ్లు, అమ్మకాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే మహిళలపై నేరాల నియంత్రణకు కూడా కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ ,నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ పాల్గొన్నారు.

# నెల్లిమర్ల హెచ్‌సి అల్లూరి మురళీకి ఎస్‌పి ప్రశంసలు





నెల్లిమర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్త

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేందుకు కృషిచేయడంతో పాటు పరిష్కారమయ్యేందుకు తోడ్పడిన నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అల్లూరి మురళీ (రాజు)కు ఎస్‌పి వకుల్ జిందల్ ప్రశంసించారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఎస్ఐ గణేష్‌కు ఆదివారం ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మంచి సేవలు అందించాలని, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషిచేయాలని ఎస్‌పి వకుల్ జిందల్ సూచించారు.

# సీఎం సహాయ నిధి చెక్ అందజేసిన ప్రభుత్వ విప్

కురుపాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



అందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉందని దాంతోనే వైద్యం చేయించుకోలేని పేదవాడికి ఆదుకునేందుకు సీఎం సహాయనిధి నుంచి నిధులు అందజేస్తున్నామ ని ప్రభుత్వం విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం కురు పాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలం అలమండ గ్రామ పంచాయతీ అప్పన్నదొరవలస గ్రామానికి చెందిన ఏలూరుప మధుమతి నోటి క్యాన్సర్‌తో బాదపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల 76 వేల 279 రూపాయలను బాదిత కుటుంబానికి ముఖ్యమంత్రి మంజూరు చేశారు. మంజూరైన మొత్తం చెక్కును తోయక జగదీశ్వరి చేతుల మీదుగా మండల నాయకుల సమక్షంలో చెక్కును బాదిత కుటుంబానికి అందించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరుకు పార్లమెంటు అధికారి ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఎంపిపి బొంగు సురేష్, వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఎం.సత్యం నాయుడు, పాల్గొన్నారు.

# రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.సి.హెచ్.మహంతి

శ్రీకాకుళం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఇటీవల తిరుపతిలో పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా శాఖకు గత నెల ల3న 13వ సారి అధ్యక్షునిగా ఎన్నికైన కె.సిహెచ్. మహంతి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొని రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన కె.సిహెచ్.మహంతి నిస్వార్ధ సేవలను, సంఘం పట్ల, ఉద్యోగులకు అండగా నిలుస్తున్న మహంతి అంకితభావం,పట్టుదలతో సమస్యలను పరిష్కరించే ధైర్యం, తెగువ, నేర్పరితనంలను వక్తలు శ్లాఘించారు. ఇంతటి ఘన సన్మానం చేసిన తోటి ఉద్యోగుల గూర్చి సన్మాన గ్రహీత కె.సిహెచ్.మహంతి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శ్యాఖ తనకు స్వగృహం అని, అందులోని ఉద్యోగులు అందరూ తన కుటుంబ సభ్యులని అన్నారు. నా ప్రతి అడుగులో ఆలోచనలో మీరే స్ఫూర్తి అని అన్నారు. ఇకపై మరింత ఎక్కువగా సేవచేసే భాగ్యం వచ్చిందని తప్పక రుణం తీర్చుకుంటానని చెప్పారు. శ్రీకాకుళం, టెక్కలి ఈఈలు ఎస్.రామకృష్ణ, ఎఎస్ ప్రకాశరావు, పదవీ విరమణ చేసిన పర్యవేక్షక ఇంజనీర్లు ఎ.ప్రభాకరరావు, జీఎస్ఆర్ గుప్తా, కెఎంవి ప్రసాదరావు, అనే మంది డీఈఈలు, ఏఈలు, పంచాయతీరాజ్ జెఎసి కో-చైర్మన్లు ఎస్.శ్రీరాములు, ఎవిఎ పోలినాయుడు, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 'యూజీనిక్స్ హెయిర్ సైన్సెస్‌లో బోనీ కపూర్

గార, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

భారత్‌లో ప్రముఖ హెయిర్ రెస్టోరేషన్ క్లినిక్ యూజీనిక్స్ హెయిర్ సైన్సెస్‌లో బాలీవుడ్ ఐకాన్ బోనీకపూర్ తన అద్భుతమైన హెయిర్ ట్రాన్స్‌ప్లెంట్ ప్రయాణాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బోనీకపూర్ మాట్లాడుతూ సెల్ఫ్‌కేర్, ఆత్మవిశ్వాసం చాలా విలువైనవన్నారు. ఈ హెయిర్ ట్రాన్స్‌ప్లెంట్ నా రూపాన్ని సరికొత్తగా చేసిందన్నారు. నా ఆత్మాభిమానం మెరుగుపడిందన్నారు. నేను ఇంకా యంగ్‌గా ఫీలవుతున్నానని తెలిపారు.

# వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ మూడో ఎడిషన్‌కు సిద్ధం

టెక్కలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

వినూత్న గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో తన ఫ్లాగ్‌షిప్ సిఎస్ఆర్ ప్రోగ్రామ్ వివో ఇగ్నైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఇనిషియేటివ్ (టి అండ్ ఇనిషియేటివ్) మూడవ ఎడిషన్‌ను ప్రకటించింది. భారతదేశ యువతకు సాధికారత కల్పించడానికి, సృజనాత్మక సంస్కృతిని పెంపొందించడానికి స్థిరమైన నిబద్ధతతో సాంకేతిక ఆధారిత పరిష్కారాల ద్వారా తీవ్రమైన సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి దేశ వ్యాప్తంగా 8-12 తరగతుల విద్యార్థులను ప్రేరేపించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. సాఫ్ట్ వేర్-టెక్ ఇన్నోవేషన్స్, అగ్రికల్చర్, క్లైమేట్ ఛేంజ్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్స్ సహా వివిధ థీమ్‌ల కింద ప్రోటోటైప్ కేటగిరిలో వ్యక్తిగత లేదా గ్రూప్ ఎంట్రీలను (ప్రతి గ్రూపుకు గరిష్టంగా ముగ్గురు సభ్యులతో) సమర్పించే అవకాశం విద్యార్థులకు ఉంటుంది. ఈ పోటీ మూడు దశల్లో జరుగుతుంది. జూన్ 8, 2025న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది.

# విద్యుత్ చార్జీలు పెంచిన పాపం ముమ్మాటికీ మాజీ సీఎం జగన్‌రెడ్డిదే : ఎమ్మెల్యే ఎంజీఆర్

కొత్తూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త



గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో చేసిన తప్పులు, పాపాలే విద్యుత్ చార్జీల పెంపునకు కారణమని, విద్యుత్ చార్జీలు పెంపు పాపం జగన్‌రెడ్డిదేనని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ చార్జీల పెంపుపై వైకాపా నేతలు చేస్తోన్న ధర్నాల గురించి ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. ఈ ఐదేళ్లలో విద్యుత్ కొనుగోలు, ఇందుకు సంబంధించిన విషయాల్లో జగన్ చేసిన అవినీతి వల్లే రాష్ట్రంలో రూ.1,29,000 కోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై పడ్డాయని ఆయన ఆరోపించారు. అలాగే 2019-24 మధ్య అవగాహన లేని పరిపాలన వల్ల రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మామిడి గోవిందరావు ధ్వజమెత్తారు. 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ప్రజలపై భారం మోపాలని జగన్ ప్రభుత్వం ఆ చార్జీలను ఆమోదం తెలిపి ఈఆర్‌సికి పంపిందని, అంటే ఆ చార్జీలు రెండేళ్ల క్రిందటే జగన్ హయాంలోనే వేయాల్సి ఉందని, ఐతే ఈఆర్సీ మాత్రం రెండేళ్ల వరకు వాయిదాల పద్ధతిలో గత వైసీపీ ప్రభుత్వం నెట్టుకొని వచ్చిందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వివరించారు. ఇప్పుడు పెంచాల్సి ట్రూఅప్ చార్జీలు జగన్ ప్రభుత్వంలో పెంచాల్సినవని, వారి హయాంలో పెంచాల్సిన చార్జీలపై ఇప్పుడు జగన్, వారి బృందాలే నియోజకవర్గం కేంద్రాల్లో ధర్నాలు, ఆందోళన, నిరసనలు చేయడమనేది హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పడాల భూదేవితో పాటు ఐదు మండలాల అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# అటవీశాఖ కనుసన్నల్లో కలప అక్రమ రవాణా

## పట్టపగలే వాహనాల్లో మైదాన ప్రాంతాలకు తరలింపు

సీతంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతాల నుంచి విలువైన టేకు, గుగ్గిలం కలప పట్టపగలే వాహనాల్లో మైదాన ప్రాంతాలకు తరలించుకుపోతున్నప్పటికీ అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో లభ్యమయ్యే టేకు కలపకు మైదాన ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. నాణ్యతతో కూడిన కలప కావడం, తక్కువ ధరకు లభ్యం కావడం మైదాన ప్రాంతాలకు చెందిన కర్రల వ్యాపారులు ఈ ప్రాంతంలో కర్రలను సేకరించి మైదాన ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. ముందుగానే తమకు అనుకూలమైన కొంతమంది అటవీశాఖకు చెందిన సిబ్బందికి సమాచారం అందజేసి అటవీశాఖ విజిలెన్స్ అధికారులు ఎవరు ఈ ప్రాంతానికి రాలేదని సమాచారం చేరవేసిన తర్వాతనే ఈ కలప తరలిస్తున్నారని స్పష్టమవుతుందని కలప నియంత్రణ కోసం అటవీశాఖకు చెందిన సిబ్బందిని ఏర్పాటు చేసిన అక్రమ కలపను నియంత్రించలేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా జిల్లా అటవీశాఖ అధికారులు దృష్టి సారించి అక్రమ కలప నియంత్రణపై చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రవి బేకరిపై విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు

రాజాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త




రాజాం-పాలకొండ రోడ్డులో ఉన్న రవి స్వీట్ నాశి రకమైన స్వీట్లు, బూజు పట్టిన కేకులు అలాగే ఇతర తినుబండారాలు అమ్ముతుండడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గతంలో కూడా ఇదే విధంగా నాశి రకమైన తినుబండారాలు తయారు చేసి అమ్మడం కూడా జరిగింది. అప్పుడు కూడా అధికారులు ఆ బేకరిపై తనిఖీలు చేపట్టినప్పటికీ వారి తీరు మారలేదు. మరల ఇప్పుడూ బేకరిపై ఫిర్యాదు రావడంతో తనిఖీలు చేపట్టవల్సి వచ్చిందని తెలిపారు. ఈ బేకరీపై తనిఖీలు చేపట్టిన అనంతరం నాశిరకమైన స్వీట్ పదార్ధాలను, తూనిక యంత్రాలను, అలాగే వంట గ్యాస్ సిలెండర్లు స్వాధీన పర్చుకున్నామని తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదు

కంచిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



2025 నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఈ నెల 31 రాత్రి ప్రజలు ఎవరూ బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదని సోంపేట పోలీసులు హెచ్చరించారు. అలాగే నూతన సంవత్సర వేడుకల పేరిట మద్యం సేవించి వాహనాలు నడపడం, సైలెన్సర్ లేకుండా అత్యధిక శబ్ధం వచ్చేలా వాహనాలు నడపరాదు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలెవ్వరూ గుంపులుగా రహదారులపై తిరగరాదు.బహిరంగ ప్రదేశాల్లో కేక్‌లు కట్ చేయడం, మందుగుండ సామాగ్రి కాల్చడం, బహిరంగ పార్టీలు, డీజే మరియు లౌడ్ స్పీకర్ ఉపయోగించి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా పెద్ద పెద్ద శబ్దాలు పెట్టి నృత్యాలు చేయడం చేయకూడదన్నారు. మద్యం దుకాణాలు మరియు బార్‌లు ప్రభుత్వం నిర్ణయించిన సమయం వరకు మాత్రమే తెరిచి ఉంచాలని అన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరిట హోటల్స్, రెస్టారెంట్లల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి పోలీసు పికెట్, రాత్రి గస్తీలు, వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై రాస్ డ్రైవింగ్ చేసే వారిపై, బైక్ రేసింగ్‌లో పాల్గొనేవారిపై ట్రిబుల్ రైడింగ్ చేసే వారిపై, మైనర్ డ్రైవింగ్ చేసేవారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి యొక్క వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, మహిళలు, యువతులు, పిల్లలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలతో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు వారి ఇళ్ల వద్ద జరుపుకోవాలని కోరారు.

# మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త




యుటిఎఫ్ మహాసభల పోస్టర్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆదివారం తన చాంబర్‌లో యుటిఎఫ్ జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కాకినాడలో జనవరి 5వ తేదీ నుంచి 8 తేదీ వరకు జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు హాజరు కావాలని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు యుటిఎఫ్ నాయకులు ఆహ్వానం పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మహాసభలకు హాజరు అవుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కోశాధికారి బి.రవికుమార్, జిల్లా కార్యదర్శి జి.నారాయణరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.సురేష్, డి.గణపతి, ఎం.మన్మధరావు, పి.సింహాచలం, ఎల్.కోదండరామయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిది

కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ప్రస్తుత పరిస్థితుల్లో సనాతన ధర్మం కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రవచనకారులు పార్వతీపురం గీతా ప్రచారకులు కంచుమోజు రామమోహనరావు, సిరిపురంనకు చెందిన అల్యాన వినయ్‌కుమార్, ఒరిస్సా రాష్ట్రం అడవకు చెందిన కృష్ణారావు అన్నారు. మండలం ఊడికలపాడు శ్రీరామ మందిరంలో శ్రీరామకృష్ణ రమణాకరుణ గీతాశ్రమం ప్రవచనకారులు సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్సంగ సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కాగా సత్సంగ సమావేశానికి హాజరైన భక్తులకు నారాయణసేవ (అన్న ప్రసాదం) నిర్వహించిన సీపాన అన్నయ్య, రత్నాలమ్మ హనుమంతు సత్యన్నారాయణ 'సుశీల గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే ఉదయం 8 గంటలకు కోటబొమ్మాళి అర్య సమాజం వారిచే గాయత్రీ మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలు గిరిజన మంత్రికి పట్టవా?

సీతంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త




మన్యం జిల్లాలో గిరిజన విద్యార్థులు మరణిస్తుంటే గిరిజన శాఖ మంత్రికి పట్టడం లేదని సీపీఎం జిల్లా నాయకులు ఎం.తిరుపతిరావు ఆరోపించారు. ఆదివారం స్థానిక సీపీఎం పార్టీ మండల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ పోస్టులు నియామకం చేపడతామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లోనే ప్రకటించి ఆరు నెలలు గడుస్తున్నా ఇంత వరకు నియామకాలు జరగలేదని అన్నారు. ఆరునెలలు కావస్తున్నా ఇంత వరకు ఐటీడీఏ ప్రభుత్వ బాడీ సమావేశాలు నిర్వహించే పరిస్థితి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐటీడీఏలకు రెగ్యులర్ ప్రాజెక్ట్ అధికారి నియామకం చేపట్టకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.భాస్కర్‌రావు, ధారపాడు సర్పంచ్ జీలకర్ర సుందరమ్మ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో ఆదివారం సందడి చేసిన కలెక్టర్

సీతంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి సీతంపేటలో ఉన్న పర్యాటక ప్రాంతాన్ని సందర్శించారు. ఆడలి వ్యూపాయింట్, ఎన్టీఆర్ అడ్వంచర్ పార్కు, బెనరాయి జలపాతాలను సందర్శించారు. ఎన్టీఆర్ అడ్వంచర్ పార్కులో పలు సాహస క్రీడలను ఆనందించారు. హ్యాంగింగ్ బ్రిడ్జి, ఆర్చరీ, షూటింగ్ వంటి క్రీడలను తిలకించి ఆనందంగా గడిపారు. కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలోనే ఆడాలి వ్యూ పాయింట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు భరోసాగా నిలిచిన ఎమ్మెల్యే కొండ్రు

## యువత వివాహానికి రూ.2లక్షలు ఆర్థిక సమాయం అందించిన కోండ్రు

రాజాం/సంతకవిటి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



సంతకవిటి మండలం సిరిపురం గ్రామం పొందరవీధిలో శనివారం సంభవించిన అగ్నిప్రమాదంలో 11 ఇళ్లు అగ్నికి ఆహుతి అవ్వడంతో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అగ్నికి ఆహుతైన ఇళ్లలో మంచిరెడ్డి ఈశ్వరి అనే యువతి ఇటీవల వివాహం నిశ్చయం కావడంతో వివాహానికి దాచుకున్న సొమ్ము, బంగారం, బట్టలు ఆహుతి కావడంతో కోండ్రు చలించి బాధితులకు 10 వేలు నగదుతో పాటు వివాహానికి రూ.2లక్షలు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేసి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. అలాగే ఎంపీ కూడా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. అలాగే కొండ్రు మురళీమోహన్ సూచనల మేరకు తెదేపా సీనియర్ నాయకులు 15 బియ్యం ప్యాకెట్లును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ నియోకవర్గంలో సొంత ఇల్లు లేని పేదలకు ఇల్లు స్థలాలు అందిస్తామని తెలిపారు. అలాగే రోడ్డు పక్కన ఉన్న ప్రజలకు టిడ్కో గృహాలు మంజూరు చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే బాధితులు సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులుగా వాబ యోగి

జలుమూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వాబ యోగిని కలెక్టర్ శ్రీకాకుళం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా వాబ యోగి మాట్లాడుతూ ఆదివాసి, దళిత సామాజిక వర్గంనకు చేసిన సేవలను గుర్తిస్తూ నన్ను ఎంపిక చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నా ఆదివాసి ప్రజల కోసం మరిన్ని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈయన ఎంపిక పట్ల సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, చిన్నాల వెంకట సత్యనారాయణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ కమిటీ సభ్యులు పడాల మాదయ్య, జిల్లా అధ్యక్షులు గురాడి అప్పన్న, జిల్లా కార్యదర్శి సింహాచలం, గణేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీకాకుళం వార్త



# నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్‌కు 226 మంది హాజరు

వీరఘట్టం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీగాయత్రీ జూనియర్ కళాశాలలో జరిగిన నవోదయ మోడల్ గ్రాండ్‌టెస్ట్ 2025కు 226 మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 20 మండలాల నుంచి ఈ గ్రాండ్ టెస్ట్‌కు భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

**విజేతలు వీరే...**

ఈ మోడల్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థుల్లో విజేతలను నిర్వాహకులు ప్రకటించారు. ఇందులో ప్రథమస్థానం వై.కీర్తిక (కోటబొమ్మాళి), ద్వితీయస్థానం ఆర్.కేతన్ (శ్రీగాయత్రి స్కూల్, వీరఘట్టం), వి.వినీత్ (కోటబొమ్మాళి), తృతీయ స్థానం జి.కేశవ (గాయత్రి స్కూల్, పొందూరు), ఎన్.నివేదిత (జి.సిగడాం) విజేతలుగా నిలిచారు. వీరికి వీరఘట్టం యుటిఎఫ్ మండల శాఖ బహుమతులు అందజేశారు. ఈ పరీక్షలో మొదటి 30 స్థానాలు పొందిన 33 మంది విద్యార్థులకు 12 జనవరి 2025 ఆదివారం వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవోదయ ఫైనల్ మోడల్ గ్రాండ్‌టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా జిల్లా, మండల బాధ్యులు మజ్జి పైడిరాజు, కురమాన గోవిందరావు, బోనంగి దుర్గాప్రసాద్, మహేష్, గౌరునాయుడు, స్వామిబాబు, సూర్యప్రకాష్, అన్నాజీరావు, వాసుదేవరావు, ముకుందరావు, రాంబాబు, చంద్రమోహన్, రాజేష్, గోవిందరావు, సింహాచలం, వెంకటరమణ, గణేష్, రవీంద్ర, నర్సింగరావు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో అక్రమ వసూళ్లు?

ఆముదాలవలస, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



మున్సిపాలిటీలో రోడ్డు పక్కన ఉన్న టిఫిన్ షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో వైకాపా నేత వర్తక వ్యాపారి ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని రోడ్‌సైడ్ ఉన్న టిఫిన్‌షాప్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా పేదవారు రోడ్డుసైడ్ టిఫిన్ షాప్ పెడితే వెంటనే వాళ్లను పిలిపించి ఫుడ్ సేఫ్టీ అధికారులు డబ్బులు ఇవ్వాలని లేకపోతే మీపై కేసులు నమోదు చేస్తారని భయపెట్టి వాళ్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తారని వారి ఆరోపణ. ఎవరైనా కొత్తగా టిఫిన్ షాపు పెట్టాలంటే ముందుగా ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ అవసరం.క అనీ రోడ్‌సైడ్ పెట్టిన ఏ టిఫిన్ షాప్‌కు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ ఉండదు. దీన్ని అదనుగా భావించిన ఈ వర్తక సంఘం నాయకుడు ఎవరైనా కొత్తగా షాప్ పెట్టిన వాళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈరోజు మీ షాప్‌పై దాడులు చేయడానికి వస్తున్నారని వాళ్లను భయపెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో అక్రమ వసూళ్ల పాల్పడుతున్నా అప్పట్లో అధికార పార్టీ నేత కాబట్టి ప్రశ్నించే వాడే లేకపోవడంతో ఆయన అడిగింది ఇచ్చుకునే వాళ్లమని టిఫిన్ షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఈ అక్రమ వసూళ్లపై దృష్టి పెట్టాలని పలువురు టిఫిన్ యజమానులు కోరుతున్నారు.

# చిరంజీవి నాగ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ బొత్స

ఆముదాలవలస, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మాజీ స్పీకర్, వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం యువనేత చిరంజీవి నాగ్‌కు ఇటీవల హైదరాబాద్‌లో శస్త్రచికిత్స జరిగింది. చిరంజీవి నాగ్‌ను శాసనమండలి విపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మునుపటిలా ప్రజాక్షేత్రంలో పార్టీ కార్యక్రమాల్లో ముఖ్యభూమిక పోషించాలని కోరారు. ప్రస్తుతం పార్టీ స్థితిగతులతో పాటు భవిష్యత్తులో అనుసరించాల్సిన అంశాలపై మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కాసేపు చర్చించారు. ఈ పరామర్శలో బొత్స వెంట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, ఇతర నాయకులు ఉన్నారు.

# ముగ్గురు పేకాటరాయుళ్లు అరెస్ట్

కొత్తూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

కొత్తూరు రెల్లివీధికి చెందిన ముగ్గురు యువకులు కోల తిరుపతి, మజ్జి సాయి, మజ్జి నవీన్‌లు ఆదివారం కొత్తూరు-పారాపురం గ్రామాల నడుమ అసంపూర్ణంగా ఉన్న ఓ భవనంలో పేకాట ఆడుతూ పట్టుబడినట్లు కొత్తూరు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ తెలిపారు. గత రెండు రోజులుగా మాటు వేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన ముగ్గరు యువకులు నుంచి రూ.1020లతో పాటు 4 సెల్‌ఫోన్లు స్వాధీన పర్చుకున్నారు. ముగ్గరు యువకులను అరెస్ట్ చేసి అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వాబ యోగి

జలుమూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వాబయోగిని శ్రీకాకుళం జిల్లా ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులుగా నియామకమైనట్లు పాఠకులకు తెల్సిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి మర్యాదపూర్వకంగా కలిసి వాబ యోగి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగపట్నం అప్పన్న, టీడీపీ సీనియర్ నాయకులు చల్ల ఆనంద్, ఇప్పిలి అంజనేయప్రసాద్, ఇప్పిలి బాల, సురేష్, ఆదివాసీ సంఘ సభ్యులు బెజ్జి కృష్ణ, భాస్కరరావు, మన్మథ, లచ్చుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో యూనివర్శల్ స్కూల్ విద్యార్థులు

మెళియాపుట్టి, డిసెంబర్ 29 ప్రభాతవార్త




శ్రీకాకుళం వేదం ఇంటర్నేషల్ అకాడమీ నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో యూరివర్శల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ సాధించారు. సీనియర్ లెవల్‌లో మొదటి బహుమతి ధర్మాన శృతి బంగారు పతకం, సివిల్ సర్వీస్ ఫౌండేషన్ ఎగ్జామ్ సీనియర్ లెవల్‌లో ద్వితీయ బహుమతి టంకాల రమ్య వెండి పతకం, జూనియర్ లెవల్‌లో ద్వితీయ బహుమతి కొల్లి జయకుమార్ వెండి పతకం గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్శల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.సి.శేఖర్, ఉపాధ్యాయులు, శివ బెహరా పాల్గొన్నారు.





కేంద్ర పౌర విమాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆదివారం శ్రీకాకుళంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌కి విచ్చేసారు. సీఎంఆర్ షాపింగ్‌మాల్ సంస్థలు అధినేత మావూరి వెంకటరమణ ఆయనకు శాలువతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు షాపింగ్ మాల్‌లోని అన్ని విభాగాలు సందర్శించారు.

# మెగా వారసుడి చిత్రానికి ముహూర్తం ఫిక్స్!



మెగా వారసుడు వరుణ్ తేజ్ కొత్త చిత్రానికి ముహూర్తం ఫిక్సైందా అంటే అవుననే తెలుస్తోంది. వరుణ్ తేజ్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది అన్న దానిపై ఇంతవరకూ సరైన క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సినిమా ప్రారంభానికి ముహూర్తం పెట్టినట్లు సమాచారం. అనంతరం మార్చిలో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.

రాయలసీమ నేపథ్యంలో సాగే హారర్ కామెడీ థ్రిల్లర్ చిత్రమిది. దీనిలో భాగంగా వరుణ్ తేజ్ రాయలసీమ మాండలికం నేర్చుకుం టున్నాడట. అలాగే సినిమాలో న్యూలుక్‌లోనూ కనిపించబోతున్నాడుట. లుక్ మార్చుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. మొత్తంగా వరుణ్ తేజ్ సీమ బిడ్డ అవతారంలోకి మారుతున్నాడని తెలుస్తోంది. రాయలసీమ మనుషులు, మనసుల్లో కలిసిపోయే పనిలో బిజీగా ఉన్నాడు.

ఓవర్సీస్‌లో బాద్ షా ఎవరంటే? ఈ సినిమా సక్సెస్ కూడా వరుణ్ తేజ్‌కి అంతే కీలకం. ఈ మధ్య కాలంలో వరుణ తేజ్ కి వరుసగా హ్యాట్రిక్ ఫ్లాప్‌లు పడ్డాయి. ఆయన హీరోగా నటించిన గాండీవదారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా చిత్రాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమాలు వాటిని అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. వరుస పరాభవాలతో వరుణ్ మార్కెట్ పై ప్రభావం చూపుతుందనే విమర్శలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తదుపరి సినిమాతో సక్సెస్ కొట్టాల్సిన అవసరం ఏర్పడింది. మేర్లపాక గాంధీకి కూడా సరైన సక్సెస్ లేదు. ఎక్స్ ప్రెస్ రాజా తర్వాత చేసిన మూడు సినిమాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో రెండేళ్లగా ఖాళీగానే ఉంటు న్నాడు. లైక్ షేర్ సబ్ స్క్రైబ్ తర్వాత గాంధీ సినిమాలు చేయలేదు. వరుణ్ స్టోరీ పైనే కూర్చున్నాడు. కానీ వరుణ్ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉండటం వల్ల సాధ్యపడలేదు. ఎట్టకే లకు 2025 ఆరంభంలో మొదలవు తున్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' నుండి రెండవ గీతం విడుదల

'మ్యాడ్ స్క్వేర్' చిత్రం కోసం తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 2023 లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే రెండవ భాగంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా 'మ్యాడ్ స్క్వేర్' ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా 'మ్యాడ్' విజయంలో సంగీతం కీలక పాత్ర పోషించింది. దీంతో 'మ్యాడ్ స్క్వేర్' పాటలపై ప్రేక్షకుల్లో ఎంతో ఆసక్తి ఉంది. 'లడ్డు గాని పెళ్లి' అంటూ ఈ చిత్రం నుంచి విడుదలైన మొదటి గీతంకి విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతంగ 'మ్యాడ్ స్క్వేర్' అంటూ సాగే పాటను విడుదల చేసింది చిత్ర బృందం. పాట ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించడం ఖాయంగా కనిపిస్తోంది.

మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. ఈ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రానికి ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు

'లడ్డు గాని పెళ్లి'



తరహాలోనే విన్న వెంటనే కట్టిపడేసేలా ఎంతో ఉత్సాహంగా ఈ గీతం సాగింది. మొదటి భాగంలో 'కళ్ళజోడు', 'కాలేజ్ పాప' వంటి బ్లాక్ బస్టర్ పాటతో ఒక ఊపు ఊపిన భీమ్స్ సిసిరోలియో, 'స్వాతి రెడ్డి'తో మరోసారి తన సత్తా చాటారు. రాబోయే రోజుల్లో ఈ పాట తెలుగునాట ఒక ఊపు ఊపడం ఖాయంగా చెప్పవచ్చు. ఉత్సాహభరితమైన సంగీతం అందించడమే కాకుండా, అంతే ఉత్సాహంగా స్వాతి రెడ్డితో కలిసి ఈ పాటను ఆలపించారు భీమ్స్. ఇక సురేష్ గంగుల సాహిత్యం ప్రేక్షకుల నాడిని పట్టుకున్నట్టుగా ఉంది. అందరూ పాడుకునేలా తేలికైన పదాలతో అద్భుతమైన సాహిత్యం అందించారు. సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్‌ల త్రయం మరోసారి నవ్వించడానికి వస్తున్నారు. మొదటి భాగానికి మించిన వినోదాన్ని పంచడానికి ఈ ముగ్గురు సిద్ధమవుతున్నారు. అదే ఉత్సాహం తాజాగా విడుదలైన రెండవ గీతంలోనూ కనిపించింది. ఇక ఈ పాటలో రెబా మోనికా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగ వంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై శ్రీకర స్టూడియోస్ తో కలిసి హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సీక్వెల్ ఫిబ్రవరి 26, 2025న థియేటర్లలో అడుగు పెట్టనుంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతాయి.

# జనవరి 3న వస్తున్న 'పా..పా'



తమిళ బ్లాక్ బస్టర్ మూవీ మూవీ తెలుగులో 'పా.. పా' టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. జనవరి 3న ఈ మూవీ ఆంధ్ర,తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల డైరెక్టర్ మారుతి విడుదల చేసిన 'పా.. పా'.. మూవీ ట్రైలర్‌కు భారీ రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. గత ఏడాది తమిళంలో విడుదలైన 'డా..డా'మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన 'డా..డా 'చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్ అని చెప్పుకోవచ్చు. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కిన తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన డా..డా చిత్ర 'పా.. పా' పేరుతో తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుం దని నిర్మాత నీరజ కోట తెలిపారు. భావోద్వేగం, ప్రేమ, కామెడీ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్టు అవుతుందని, బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. జనవరి 3న విడుదలయ్యే ఈ మూవీని తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదల చేయబోతున్నారని చెప్పారు.

# జ్ఞానేశ్వరి హై వోల్టేజ్ గ్లామర్..



టాలీవుడ్ క్యూట్ బ్యూటీ, వైజాగ్ అమ్మాయి జ్ఞానేశ్వరి కండ్రేగుల గురించి అందరికీ తెలిసిందే. పెళ్లి చూపులు షోతో మంచి పాపులారిటీ సొంతం చేసుకున్న ఆమె.. ఫుల్ ఫేమస్ అయ్యారు. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ అటు సినిమాల్లో.. ఇటు వెబ్ సిరీసులతో బిజీగా ఉన్న జ్ఞానేశ్వరి.. సోషల్ మీడియాలో చేసే సందడి మాములుగా ఉండదు.నెట్టింట ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే జ్ఞానేశ్వరి.. తన పర్సనల్ విషయాలతో పాటు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలు అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. తరచూ తన గ్లామర్ పిక్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారును హీటెక్కిస్తుంటారనే చెప్పాలి. తన వయ్యారంతో మైమరిపించే అమ్మడు.. సెగలు రేపుతుంటారు. తాజాగా ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో అదిరిపోయే పిక్స్ షేర్ చేయగా.. ఒక్కోటి ఒక్కో జెమ్. అందాల ఆరబోత అంటే అదే అన్నట్లు పోజులిచ్చారు జ్ఞానేశ్వరి. స్కిన్ టైట్ ఫిట్ డ్రెస్సుల్లో సందడి చేసిన జ్ఞానేశ్వరి ఇచ్చిన ఎక్స్ప్రెషన్స్ మాములుగా లేవు. ఎవరైనా కచ్చితంగా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఆమె పిక్స్ వైరల్ గా మారాయి. మోడ్రన్ డ్రెస్‌లో అమ్మడు తన థైస్ షోతో సింపుల్‌గా అగ్గిరాజేశారు. మిర్రర్ ముందు కొంటెగా చూస్తూ పోజులిచ్చిన ఆమె.. తన గ్లామరస్ స్కిన్ తో ఫిదా చేసేశారు. కొత్త కొత్త స్టిల్స్ తో అదరగొట్టిన బ్యూటీ.. తన నవ్వుతో మైండ్ బ్లాక్ చేయడం పక్కా. దీంతో నెటిజన్లు ఓ రేంజ్‌లో సందడి చేస్తున్నారు. ఫొటోస్ సూపర్ అని చెబుతున్నారు. చూస్తూ ఉండిపోవాలనిపిస్తుందని అంటున్నారు. లైకులు కొడుతూ.. కామెంట్స్ పెడుతూ.. షేర్ చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్నారు. అయితే మోడల్‌గా కెరీర్ స్టార్ట్ చేసిన జ్ఞానేశ్వరి.. షార్ట్ ఫిల్మ్స్‌తో మంచి ఫేమ్ సంపాందిచుకున్నారు. ఆ తర్వాత పెళ్లి చూపులు షోలో విజేతగా నిలిచి మరింత దగ్గరయ్యారు. వరుసగా సినిమా అవకాశాలు అందుకున్న ఆమె.. పలు చిత్రాలతో మెప్పించారు. మిస్టర్ అండ్ మిస్‌లో లిప్ లాక్స్ తో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారారు. ఇప్పుడు మరిన్ని ప్రాజెక్టుల్లో భాగమయ్యారు.



రాశీ ఖన్నా

# జనవరి 1న 'హిట్లర్' గ్రాండ్ రీ రిలీజ్

హిట్లర్ చిత్రానికి మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ప్రత్యేక స్థానం ఉంటుంది. ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలోని చెల్లెళ్ళ సెంటిమెంట్‌కి కంటతడి పెట్టని ప్రేక్షకులు ఉండరు. అలాంటి చిత్రం నూతన సంవత్సరం కానుకగా జనవరి 1న రీ రిలీజ్ అవుతోంది. దీనితో చిత్ర యూనిట్ రీరిలీజ్ కి ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి దర్శకుడు ముత్యాల సుబ్బయ్య, సంగీత దర్శకుడు కోటి, కమెడియన్ బాబు మోహన్ హాజరయ్యారు. అదే విధంగా డైరెక్టర్ మోహన్ రాజా, యువ హీరో సత్యదేవ్ అతిథులుగా హాజరయ్యారు. ఎడిటర్ మోహన్ కూడా హిట్లర్ రీ రిలీజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు.

ఎడిటర్ మోహన్ మాట్లాడుతూ, హిట్లర్ తో పాటు మరో రెండు చిత్రాలని కూడా తాను రీ రిలీజ్ చేస్తానని మోహన్ తెలిపారు. క్షేమంగా వెళ్లి లాభంగా రండి, హనుమాన్ జంక్షన్ చిత్రాలనికూడా రీరిలీజ్ చేయబోతున్నట్లు తెలిపారు. హిట్లర్ చిత్రాన్ని తెలుగులో తెరకెక్కించాలి అనుకున్నప్పుడు నేను డిసైడ్ అయింది చిరంజీవితోనే చేయాలి అని. చిరంజీవి తప్ప ఇంకెవరూ ఈ పాత్రకి న్యాయం చేయలేరు అని భావించినట్లు మోహన్ తెలిపారు. దర్శకుడు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ,ఇండస్ట్రీకి వచ్చిన



తక్కువ సమయంలోనే చిరంజీవి గారితో సినిమా చేసే అవకాశం రావడం తన అదృష్టం అని తెలిపారు. హిట్లర్ సినిమా ప్రారంభానికి ముందే కొందరు ఫ్యాన్స్ నాకు లెటర్స్ రాశారు. సినిమా బాగా రావాలి. ఏమైనా తేడా వస్తే ఊరుకోము అంటూ లెటర్స్ పంపారు. దేవుడా ఇదెక్కడి గొడవ అని అనుకున్నట్లు సుబ్బయ్య సరదాగా తెలిపారు. ఈ చిత్రంలో సెంటిమెంట్ సీన్లు, హాటీటి సాంగ్ అన్నీ విపరీతంగా నచ్చాయి. చివరికి సెంటిమెంట్ సాంగ్స్ కూడా సూపర్ హిట్ అని సుబ్బయ్య గుర్తు చేసుకున్నారు.

బాబు మోహన్ మాట్లాడుతూ, ఎడిటర్ మోహన్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఒక కథ ఎంచుకున్నారు అంటే అది తప్పకుండా హిట్ అవుతుంది. హిట్లర్ రీ రిలీజ్ అవుతున్నట్లు లేదు.. ఇప్పుడే ఫస్ట్ రిలీజ్ అవుతున్నట్లు హంగామా ఉంది. డ్యాన్స్‌లో చిరు అన్నని మించిన వాళ్ళు లేరు. చిరంజీవి ఈ చిత్రంలో చాలా సింపుల్ కాస్ట్యూమ్స్‌తో కనిపించారు. రాముడు మంచి బాలుడు అన్నట్లుగా ఉంటారు. మరోసారి హిట్లర్ చిత్రం మీ అందరిని అలరిస్తుంది అని బాబు మోహన్ అన్నారు.

హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, మోహన్ రాజా సార్ నన్ను ఈ ఈవెంట్‌కి ఇన్వైట్ చేశారు. నేను గెస్టుగా రాలేదు. ఫ్యాన్ బాయ్‌గా వచ్చాను అని తెలిపారు. నా చిన్నతనంలో హిట్లర్ చిత్రానికి మా అమ్మానాన్న నన్ను తీసుకెళ్లారు. ఇప్పుడు రీ రిలీజ్‌అవుతుంది కాబట్టి వాళ్ళిద్దరిని నేను సినిమాకి తీసుకెళతా అని సత్యదేవ్ తెలిపారు.

# 'లైలా' ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' వాలంటైన్ డే కానుకగా ఫిబ్రవరి 14 విడుదల కానుంది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అబ్బాయిగా, అమ్మాయిగా రెండు క్యారెక్టర్స్ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే స్ట్రయికింగ్ ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్‌తో దృష్టిని ఆకర్షించింది.

మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ పాట విశ్వక్సేన్ పాత్ర, సోను మోడల్‌ను పరిచయం చేస్తుంది. అతని పర్సోనాపై ఒక గ్లింప్స్ అందిస్తుంది. ఇది సోను చార్మ్, తన ప్రత్యేక స్కిల్స్‌తో అమ్మాయిల మనసులని ఎలా గెలుచుకుంటాడో హైలైట్ చేస్తుంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ట్యూన్ ఆకట్టుకునే బీట్‌లతో మెస్మరైజ్ చేస్తుంది.

ఈ వైబ్ ఏంథమ్‌కి విశ్వక్సేన్ స్వయంగా లిరిక్స్ రాస్తూ ఫన్ నంబర్‌కు పర్సనల్ టచ్ జోడించారు. ఈ పాటను సింగర్స్ నారాయణ్ రవిశంకర్, రేష్మా శ్యామ్ ఎనర్జిటిక్‌గా పాడారు. విశ్వక్సేన్, ఎనర్జీతో నిండి, తన డైనమిక్ డ్యాన్స్ మూమెంట్స్ ని ప్రజెంట్ చేశారు. లావిష్ గా చిత్రీకరిం చిన ఈ పాట విజువల్ ఫీస్ట్‌ను



అందిస్తుంది. ఈ సాంగ్ చార్ట్‌బస్టర్ బిగినింగ్‌తో మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్‌కి స్టేజ్ ని సెట్ చేసింది.

ఈ మూవీతో ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.

**నటీనటులు:** విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ,

# జనవరి 3న 'దిల్ రూబా' టీజర్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దిల్ రూబా' చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'దిల్ రూబా' సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా మేకర్స్ 'దిల్ రూబా' సినిమా టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. జనవరి 3న ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇటీవలే 'దిల్ రూబా' సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'దిల్ రూబా' సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. 'క' సూపర్ హిట్ తర్వాత కిరణ్ అబ్బవరం చేస్తున్న చిత్రంగా 'దిల్ రూబా'పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.

# వరల్డ్ ఛాంపియన్‌గా హంపి

## తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత

## వెనుకబడిన హారిక, అర్జున్





**ఢిల్లీ:** తెలుగు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అద్భుతమైన ఘనత సాధించింది. ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ర్యాపిడ్ ఛాంపియన్‌గా కోనేరు హంపి నిలిచింది. టోర్నీలో 8.5 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లి విజయం సాధించింది. 2019లోనూ హంపి ఛాంపియన్ అయింది. చైనా గ్రాండ్‌మాస్టర్ జు వెంజున్ తర్వాత ఒకటి కంటే ఎక్కువసార్లు విజేతగా నిలిచిన ప్లేయర్‌గా హంపి ఘనత సాధించింది. మరో తెలుగు గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక ఐదో స్థానంలో నిలిచింది. పురుషుల విభాగంలో తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి అగ్రస్థానంలో ఉన్న భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి చివర్లలో వెనుకబడిపోయాడు. పురుషుల ర్యాపిడ్ ఈవెంట్‌లో 18 ఏళ్ల వోలాదర్ ముర్జిన్ విజేతగా నిలిచాడు. రష్యాకు చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్ 10 పాయిట్లు సాధించి ఛాంపియన్‌గా అవతరించాడు. అర్జున్ (9 పాయింట్లు) ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అంతకు ముందు తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి రష్యా గ్రాండ్ మాస్టర్లు వొలొడర్ ముర్జిన్, అలెగ్జాండర్ గ్రిస్చుక్, జాన్ క్రిజ్‌స్టోఫ్ (పోలండ్)లతో కలిసి భారత ఆటగాడు ఏడు పాయింట్లతో ఉమ్మడిగా ఆధిక్యంలో వచ్చాడు. ఇక 13 రౌండ్ల ఈ ర్యాపిడ్ ఈవెంట్లో ఇంకా నాలుగు గేములు మిగిలు న్నాయి. డ్రస్ కోడ్ ఉల్లంఘనతో కార్ల్‌సన్‌పై చర్య దరిమిలా అతను టోర్నీ నుంచి తప్పుకోవడంతో అర్జున్ ఒక్కడే ఆధిక్యంలో నిలిచే అవకాశాలు కాస్త మెరుగయ్యాయి. న్యూయార్క్‌లో జరిగిన నాలుగు రౌండ్లలో (6, 7, 8, 9) రెండు విజయాలు, రెండు డ్రాలతో అర్జున్ సత్తా చాటుకున్నాడు. ఆరో రౌండ్‌లో అమెరికా ఆటగాడు రాబ్సన్ రేను కంగుతినిపించిన అర్జున్ మరుసటి గేమ్‌లో శాంట్ సర్గియాన్ (ఆర్మేనియా) పైగెలిచాడు. తర్వాత 8, 9వ రౌండ్లలో వరుసగా ముర్జిన్ (రష్యా), క్రిజ్‌స్టోఫ్ (పోలండ్)లతో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. ఇక మహిళల విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారికలు కూడా సంయుక్త ఆధిక్యంలోకి దూసుకొచ్చారు. హంపిఒక గేమ్‌లో ఓడి తర్వాత వరుసగా నాలుగు గేమ్‌ల్లో గెలిచింది. తద్వారా 9 రౌండ్లు ముగిసేసరికి సహచర క్రీడాకారిణి హారిక వెన్‌జున్ జు (చైనా)లతో కలిసి 6.5 పాయింట్లతో ఉమ్మడిగా ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అయితే నేటి మ్యాచ్‌లో హంపి ఛాంపియన్‌గా నిలవగా, మిగలిన భారత్ మాస్టర్లు అర్జున్, హారిక వెనుకబడి 5వ స్థానికే పరిమితమయ్యారు.



# రసవత్తరంగా బాక్సింగ్ డే టెస్టు

## 333 రన్స్ లీడ్‌లో ఆస్ట్రేలియా

## ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 369 పరుగులతో భారత్

**ఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ జరుగుతున్న బాక్సిం డే టెస్టు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆదివారం ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 228 పరుగుల స్కోర్‌తో ఉంది. క్రీజులో నాథన్ లియాన్ (41 పరుగులు), స్కాట్ బొలాండ్ (10 పరుగులు) తొలి ఇన్నింగ్స్ 105 పరుగుల ఆధిక్యం కలుపుకొని, ఆసీస్ ప్రస్తుతం 333 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో మార్నస్ లబుషేన్ (70 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, ప్యాట్ కమిన్స్ (41 పరుగులు) ఆకట్టుకున్నాడు. టీమ్ ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్ దక్కించుకున్నారు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే బుమ్రా రఫ్ఫాడించాడు. యంగ్ కుర్రాడు సామ్ కొన్‌స్టాస్ (8 పరుగులు)ను బుల్లెట్ లాంటి బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్ టచ్‌లోకి వచ్చాడు. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (21 పరుగులు)ను ఎల్‌బీడబ్ల్యూగా, స్టీవ్ స్మిత్ (13 పరుగులు)ను పెవిలియన్ చేర్చాడు. ఇక ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న సమయంలో బుమ్రా మరోసారి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్‌లో స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (1 పరుగు), మిచెల్ మార్ష్ (0)ను నాలుగు బంతుల వ్యవధిలో ఔట్ చేసి ఆసీస్‌ను దెబ్బ కొట్టాడు. దీంతో 91 పరుగులకే ఆసీస్ కీలక 6 వికెట్లు కోల్పోయింది. అయితే లబుషేన్-కమిన్స్ పోరాటంతో ఆసీస్ స్కోర్ బోర్డు ముందుగు కదిలింది. లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేసి 57 పరుగుల భాగస్వామ్యాని విడగొట్టాడు. ఆ తర్వాత మిచెస్ స్టార్క్ (5 పరుగులు) రనౌట్ అవ్వగా, కమిన్స్‌ను (41 పరుగులు) జడేజా వెనక్కి పంపాడు. చివర్లో టెయిలెండర్లు నాథన్ లియాన్ (41), స్కాట్ బొలాండ్ (10) భారత్‌కు అనూహ్య షాకిచ్చారు. భారత బౌలర్లను ఎదురొడ్డి అద్భుతంగా పోరాడుతున్నారు. వీరిద్దరూ 110 బంతులు ఎదుర్కొని 55 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి ఆసీస్‌కు కీలకమైన లీడ్ ఇస్తున్నారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 369 పరుగులకు ఆలౌటైంది.



# చేజేతులా శ్రీలంక ఓటమి

## తొలి టి20లో న్యూజిలాండ్ ఉత్కంఠ విజయం



**ఢిల్లీ:** తొలి టీ20లో గెలావాల్సిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు చేజేతులా ఓటమి పాలయ్యారు. మౌంట్ మొంగనుయ్‌లో శ్రీలంకతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ తొలి టీ20లో 9 పరుగుల ఆధిక్యంతో న్యూజిలాండ్ గెలుపొందింది. 173 పరుగుల ఛేదనలో భాగంగా ఒక దశలో 13 ఓవర్లకు ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 120 పరుగుల స్కోరుతో ఉన్న శ్రీలంక, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేశారు. శ్రీలంక బ్యాటర్లు ఒక్కక్కరూ అలా వచ్చి ఇలా వెళ్లడంతో 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 164 పరుగుల తేడాతో ఘోర పరాజయం చెందింది. ఫలితంగా పథుమ్ నిస్సంక 60 బంతుల్లో 90 పరుగులు, 7 ఫోర్లు, 3 సిక్సర్లు, కుశాల్ మెండీస్ 36 బంతుల్లో 46 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో చేసిన పోరాటం వృథా అయింది. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫ్ఫీ 3/12, మ్యాట్ హెన్రీ 2/28 చేసి లంక బ్యాటర్లను కట్టడి చేశారు. అంతకు ముందుకు డారిల్ మిచెల్ 62 పరుగులు, మైఖేల్ బ్రాస్‌వెల్ 59 పరుగులతో మెరవడంతో న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్టు నష్టానికి 172 పరుగుల స్కోరు సాధించింది.




## ఐసిసి టి20లో.. ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌కు

# నలుగురు నామినేట్

## అర్ష్‌దీప్, సికిందర్, బాబర్, ట్రావిస్ హెడ్

**ఢిల్లీ:** ఐసీసీ టీ20కి సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు నామినేట్ అయిన వారి పేర్లను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది. ఈ ఏడాది అంటే 2024 సంవత్సరంలో జరిగిని టీ20 మ్యాచ్‌ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు ఈ అవార్డును ఇస్తారు. ఈ క్రమంలోనే ఐసీసీ వివిధ జట్ల నుండి మంచి ప్రతిభ కనపరచిన నలుగురు ప్లేయర్లను ఎంపిక చేసింది. వీరిలో టీమిండియా నుండి అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం దక్కింది. అలాగే జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా, పాకిస్థాన్‌కు చెందిన బాబర్ అజామ్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్ నామినేట్ అయ్యారు. అయితే ఈ ఏడాది టీ20ల్లో అద్భుతమైన ప్రదర్శన చేసిన ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాలలో ఒక్కరు కూడా నామినేట్‌లో పరిగణనలోకి తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది. ఈ ఏడాది హార్ధిక్ అంతర్జాతీయ టీ20ల్లో 44 సగటు, 152 స్ట్రైక్ రేట్‌తో 352 పరుగులు చేశాడు. 8.23 ఎకానమీతో 16 వికెట్లు పడగొట్టాడు. ఇక బుమ్రా టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును కూడా అందుకున్నాడు. ఆ టోర్నీలో బుమ్రా 8 మ్యాచ్‌లోలన 4.17 ఎకానమీతో 15 వికెట్లు పడగొట్టాడు. ఇక అర్ష్‌దీప్ విషయానికి వస్తే ఈ ఏడాది టెస్టులు ఆడే దేశాల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. 18 మ్యాచ్‌ల్లో 36 వికెట్లు పడగొట్టాడు. అలాగే బాబర్ అజామ్ 23 ఇన్నింగ్స్‌లో 33.54 సగటుతో 738 పరుగులు చేశాడు. టెస్టులు ఆడే దేశాల్లో ఎక్కువ రన్స్ చేసింది అతడే. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియా తరపున ఎక్కువ పరుగులు చేసిన ఆటగాడిగా ట్రావిస్ హెడ్ నిలిచాడు. హెడ్ 15 ఇన్నింగ్స్‌ల్లో 38.50 సగటుతో 539 పరుగులు సాధించాడు. జింబాబ్వే ఆల్ రౌండర్ సికిందర్ రజా 23 ఇన్నింగ్స్‌ల్లో 573 పరుగులు చేశాడు. 23 వికెట్లు దక్కించుకున్నాడు.



# ఐపిఎల్‌లో ఫ్యాన్స్ కిక్

## మార్చి 14 నుండి ప్రారంభం

**ఢిల్లీ:** ఇండియన్ రిచ్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌గా పేరుగాంచిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18కి కొన్ని నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీకి ముందు మహిళల ప్రీమియర్ లీగ్ జరగనుంది. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఐపీఎల్ సీజన్18 కూడా మార్చి 14 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ మ్యాచ్ మే చివరి వారంలో జరిగే అవకాశం ఉంది. అంతకు ముందు ఐపీఎల్-2025లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఫ్యాన్స్‌కు మరింత కిక్కిచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. ఈ లెక్కన వచ్చే ఐపీఎల్ టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ప్లే ఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లు నిర్వహించడంపై బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపీఎల్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే, ఐపీఎల్ 2027లో ఈ మ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో, ప్రతి జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఐపీఎల్ 2022 నుంచి టోర్నమెంట్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతుంది. ఐపీఎల్ ఈ 2025, 2026లో కూడా ఇదే ఫార్మాట్ పద్ధతి కొనసాగనుంది. కానీ ఐపీఎల్ 2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే రానున్న సీజన్లలో ప్లే ఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరగనుందని బీసీసీఐ వర్గాల సమాచారం. టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోకపోతే, ఈ తేదీలో మార్పు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎందుకంటే, జూన్ 11 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ టోర్నీని రెండు వారాల ముందుగానే పూర్తి చేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. కానీ, భారత జట్టు ఫైనల్ చేరకపోతే మే నెలాఖరు వరకు ఐపీఎల్ టోర్నీ నిర్వహించే అవకాశం ఉంది. మార్చి 14న జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు పోటీపడే అవకాశం ఉంది.

# స్టాక్ మార్కెట్లను కుదిపేసిన విషయాలివే!

**ముంబై, డిసెంబరు 29:** భారతీయ స్టాక్ మార్కెట్లు వాస్తవానికి 2024లో భారీగా ప్రగతిని సాధించాయి. ఈ క్రమంలో బుల్స్ జోరు నిరంతరాయంగా కొన సాగటంతో పాటు ఐపీవోల కోలాహలం, మ్యూచువల్ ఫండ్స్ నిధులను మార్కెట్లలోకి తీసుకురావటం వంటివి జోరుకు ఊతం ఇచ్చాయి. ఈ క్రమంలో ప్రధానంగా గుర్తించదగినది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టి మార్కెట్ల స్థిరత్వానికి అండగా నిలవటమే. అందుకే ఈ యేడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఉత్తమ పనితీరుతో రాబడులను అందించగలిగాయి. ఈ ఏడాది బెంచ్ మార్క్ సూచీలు తమ ర్యాలీతో గోల్డ్‌తో పోటీగా రాబడులను అందించ




టం గమనార్హం. అయితే మార్కెట్లు పతాన్ని ప్రేరేపించిన అనేక కీకల పరిణామాలు 2024లో భారతీయ స్టాక్‌మార్కెట్లను కుదిపేశాయి. ముందుగా ఈ యేడాది దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రభావం ఈక్విటీ మార్కెట్లపై భారీగా కనిపించింది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపై ఇన్వెస్టర్లు భారీగా బెట్టింగ్ వేశారు. అయితే చివరికి బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవటంతో మార్కెట్లు స్థిమిత పడ్డాయి. దీని తర్వాత మార్కెట్లను ఈ యేడాది ఎక్కువగా ప్రభావితం చేసిన అంశాల్లో రెండవది మాంద్యం భయాలు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మందగమనం, అస్థిరతలతో చాలా దేశాలు మాంద్యం భయాన్ని చూశాయి. ఈ క్రమంలో అమెరికాలోని అనేక బ్యాంకులు వరుసగా దివాలా కూడా తీయటంతో ప్రపంచ దేశాలు వణికిపోయాయి. ప్రధానంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం సెంట్రల్ బ్యాంకులకు ముచ్చెమటలు పట్టించింది. ఇక ఎప్పటి మాదిరిగానే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం కూడా మార్కెట్లను కొంత ప్రభావితం చేసింది. ప్రభుత్వం కీలకంగా భావించి డబ్బు వెచ్చించిన రంగాల్లోని కంపెనీల షేర్లు దీంతో ప్రభావితం అయ్యాయి. అలాగే ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య మెదలైన యుద్ధం మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులను కలిగించింది. ఈ యుద్ధం క్రూడ్ ఆయిల్ ధరలను సైతం భారీగా ప్రభావితం చేసింది. ఇరాన్‌పై యుద్ధం చమురు ధరల పెరుగుదలకు దారితీయటంతో పాటు ప్రపంచ మార్కెట్లపై కూడా ప్రభావాన్ని చూపించిందని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ అస్థిరతలు మార్కెట్ల స్థిరత్వానికి ఎల్లప్పుడూ విఘాతంగానే నిలుస్తాయి. ఇక మార్కెట్లలో పెద్ద సంచలనంగా నిలిచిన మరొక అంశం అదానీపై అమెరికా కోర్టులోజరుగుతున్న దర్యాప్తు. సోలార్ విద్యుత్ విక్రయాల కోసం చేసుకున్న ఒప్పందాల్లో ప్రభుత్వంలోని కీలక వ్యక్తులను ప్రభావితం చేసేందుకు, తనకు అనుకూలంగా డీల్స్ కుదుర్చుకునేం దుకు అదానీ లంచం ఎరచూపినట్లు ప్రాథమికంగా వెల్లడికావటంతో ఇది మార్కెట్లతో పాటుగా అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కుదిపేసింది. ముఖ్యంగా ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలకు వేలకోట్లు లంచాలు చేతులు మారినట్లు ఆరోపణలు గుప్పుమన టంతో గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న డీల్ రద్దు చేసుకోవాలా లేక మార్పులతో కొనసాగించాలా అనే డైలమాలో చంద్రబాబు సర్కార్ ఏపీలో ఉంది. ఇదే క్రమంలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విక్టరీ కూడా భారతీయ స్టాక్ మార్కెట్లలో కొంత ర్యాలీకి దోహద పడింది. కానీ ట్రంప్ అగ్రెసివ్ నిర్ణయాలు చేటు చేస్తాయనే భయాలు కూడా మార్కెట్లను వెంటాడుతు న్నాయి.

# ఈ వారమూ ఐపిఒల వెల్లువ..

**ముంబై, డిసెంబరు 29:** ఈ యేడాది దేశీయ మార్కెట్లో ఐపీఓల హవా కొనసాగుతోంది. 2024లో ఇప్పటివరకు మెయిన్ బోర్డ్ నుంచి 91 కంపెనీలు ఐపీఓకు వచ్చాయి. పబ్లిక్‌ఇష్యూ ద్వారా రూ.1.59 లక్షలకోట్ల నిధులను సమీకరించాయి. దలాల్ స్ట్రీట్‌లో వచ్చే వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్ బోర్డ్ నుంచి ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ కంపెనీ ఐపీఓకు రానుంది. ఎస్ఎంఈ కేటగిరీ నుంచి రెండు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటితో పాటు ఆరు కంపెనీల జాబితా కానున్నాయి. మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ నుంచి ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 31న ప్రారంభం. ట్రాక్టర్లు, క్రేన్లు తయారుచేసే ఈసంస్థ ఐపీఓ ద్వారారూ.260.15 కోట్లు సమీకరించాలని కంపెనీని లక్ష్యంగా చేసుకుంది. ఇష్యూలో భాగంగా 1,21,00,000 షేర్లను పబ్లిక్ జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.204 రూ.215గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 2తో ముగియనుంది. షేర్ల అలాట్మెంట్, జాబితా తేదీలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ఎస్ఎంఈ విభాగం నుంచి లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్ (లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్) ఐపీఓకు రానుంది. డ్రైట్స్, ఇతర మసాలా సంస్థ పబ్లిక్ని తయారుచేసే ఈ ఇష్యూ జవనరి 1 న ప్రారంభమై 3న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.5152గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.25.12 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 48.3 లక్షల షేర్లను జారీ చేసింది. ప్రారంభమై 3న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.5152గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.25.12 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 48.3 లక్షల షేర్లను జారీ చేయనుంది. మార్కెట్లో జాబితా తేదీని కంపెనీ ఇంకా వెల్లడించలేదు. రసాయనాలను ఉత్పత్తి చేసే టెక్నికెమ్ ఆర్గానిక్స్ (టెక్నికెమ్ ఆర్గానిక్స్) పబ్లిక్ ఇష్యూకురానుంది.




ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తోన్న మరో సంస్థ ఐపీఓ ద్వారా రూ.25.25 కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 31 నుంచి బిడ్లు దాఖలు చేయొచ్చు. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 45.9 లక్షల షేర్లను జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.52 55గా కంపెనీ నిర్ణయించింది. జనవరి 2న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. మెయిన్ బోర్డ్ నుంచి కారారో ఇండియా, సెనోర్స్ ఫార్మాస్యూటికల్స్, వెంటివ్ హాస్పిటల్స్ డిసెంబర్ 30న మార్కెట్లో జాబితా కానున్నాయి. యూనిమెక్ ఏరోస్పేస్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ షేర్లు డిసెంబర్ 31న దలాల్ స్ట్రీట్‌లో అరంగేట్రం చేయనున్నాయి.

# వాణిజ్యం

# జనవరి 1 నుంచి కీలక మార్పులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** 2024 సంవత్సరం ముగియబోతోంది. ఇప్పుడు కొత్త సంవత్సరంలో కొత్త కోరికలు, కొత్తఖర్చులు ఉంటాయి. అందువల్ల జనవరి 1, 2025 నుండి ఏయే ముఖ్యమైన విషయాలు మారబోతున్నాయో తెలుసు కోవడం మీకు చాలా ముఖ్యం. ఇది నేరుగా మీ జేబుపై ప్రభావం చూపుతుంది. పలు కార్ల కంపెనీలు తమ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఇది కాకుండా, జీఎస్టీ పోర్టల్‌లో మూడు ముఖ్యమైన మార్పులు ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్లకు (ఎఫ్‌డి) సంబంధించిన పాలసీలలో కూడా మార్పులు చేసింది. టెలికాం కంపెనీల కొత్త నిబంధనలు జనవరి 1, 2025 నుండి టెలికాం కంపెనీలకు కొన్ని కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఈ రంగంలోని కంపెనీలు ఆప్టికల్ ఫైబర్, కొత్త మొబైల్ టవర్లను ఇన్‌స్టాల్ చేయడంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. దీంతో యూజర్ల అనుభవంతో పాటు సేవలను మెరుగుపరచటానికి సహాయ పడతాయి. టవర్‌ను ఇన్‌స్టాల్ చేసే ప్రక్రియలో తక్కువ అవాంతరం ఉంటుంది. అమెజాన్ ఇండియా తన ప్రైమ్ మెంబర్‌షిప్ నియమాలను జనవరి 1, 2025 నుండి మార్చింది. ఇప్పుడు ప్రైమ్ వీడియోను ఒక ఖాతా నుండి రెండు టీవీలలో మాత్రమే ప్రసారం చేయవచ్చు. దీని కంటే ఎక్కువ టీవీలో ప్రసారం చేయడానికి, అదనపు సబ్‌స్క్రిప్షన్ తీసుకోవలసి ఉంటుంది. మొదటి ఐదు డివైజ్‌ల వరకు ఎటువంటి పరిమితిలేదు. జీఎస్‌టి జనవరి 1, 2025 నుండిజీఎస్‌టి పోర్టల్‌లో మూడు ముఖ్యమైన మార్పులను ప్రకటించింది. వీటిలో రెండు మార్పులు ఇవే బిల్లు కాల పరిమితి, చెల్లుబాటుకు సంబంధించినవి. ఒక మార్పు జీఎస్టీ పోర్టల్‌కి సురక్షి త యాక్సెస్‌కి సంబంధించినది. ఈ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోతే కొను గోలుదారు, విక్రేత, రవాణాదారు




నష్టపోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధిం చిన విధానాలను మార్చింది. వీటిలో ప్రజల నుండి డిపాజిట్లు తీసుకునే నియమాలకు సంబంధించిన మార్పులు, లిక్విడ్ ఆస్తులను ఉంచే శాతం, డిపాజిట్ల ను బీమా చేయడం వంటివి ఉన్నాయి. కొత్త సంవత్స రం రాగానే కార్ల ధరలు పెరగనున్నాయి. పలు ప్రధాన కార్ల కంపెనీలు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించా యి. మారుతీ సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా, మెర్సిడెస్ బెంజ్, బిఎమ్‌డబ్ల్యూ, ఆడి ఇందులో ఉన్నాయి. ఈ కంపెనీలు ధరను సుమారు 3 పెంచ నున్నాయి. చమురు కంపెనీలు ప్రతి నెలా మొదటి తేదీన ఎల్‌పిజిధరలను సమీక్షి స్తాయి. గత ఐదునెలల్లో 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరిగింది.

# ఈ యేడాది స్మాల్ స్టాక్స్‌దే హవా..

**ముంబై, డిసెంబరు 29:** దలాల్ స్ట్రీట్ స్మాల్ స్టాక్స్ ఈ యేడాది మెరుగ్గా రాణించాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన మదుపర్లకు అద్భుతమైన రాబడులను అందించారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ పట్ల ఆశావహ దృక్పథం, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడం దీనికి కారణాలుగా నిలిచాయి. దేశీయంగా వినియోగం పెరగడం, మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుండడం వంటి కారణాలతో వచ్చే యేడాది కూడా ఇవి రాణిస్తాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 23 వరకు డేటాను పరిశీలిస్తే, ఈ యేడాది బీఎస్‌ఈ సెన్సెక్స్ 8.72 శాతం వృద్ధితో 6299.91 పాయింట్ల మేర లాభపడింది. మరో బెంచ్‌మార్క్ ఇండెక్స్ నిఫ్టీ సైతం 9శాతం మేర ప్రతిఫలాన్ని అందించింది. అదే సమయంలో బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 28.45శాతం వృద్ధి చెంది 12,144.15పాయింట్లు లాభపడగా, మిడిక్యాప్ సూచి 25.61శాతం లాభంతో 9,435.09 పాయింట్లు పెరిగాయి. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు ఉన్నా.. స్మాల్, మిడ్‌స్మాప్ షేర్లు రాణించాయని మాస్టర్ కేపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ పాల్కా అరోరా చోప్రా పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడం, దేశీయ వినియోగం, ప్రభుత్వ ఆర్థిక సంస్కరణలు కారణమని చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగగా, దేశీయ సంస్థాగత మదుపర్లు మార్కెట్‌కు నిలిచారని పేర్కొన్నారు.




# బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రాబడి కంటే ఫండ్స్ రాబడే ఎక్కువ!

**ముంబై, డిసెంబరు 29:** బ్యాంకుల్లోని ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను నుంచి వచ్చే వడ్డీతో పోల్చితే మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. అలాగే వీటిలో పెట్టుబడులు పెట్టడం కూడా చాలా సులభమే. ఈ నేపథ్యంలో 2024లో వీటిలో పెరిగిన పెట్టుబడులు, ఇన్వెస్టర్లకు వచ్చినరాబడి వివరాలు ఇలా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌ను వాడుక భాషలో ఎంఎఫ్‌లు అని పిలుస్తారు. ఇవి 2024లో ఇన్వెస్టర్లకు 35శాతం కంటే ఎక్కువ రాబడిని అందజేశాయి. ఈపరిశ్రమ ఈయేడాది బలమైన ప్రగతి సాధించింది. వీటిలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. దానికి అనుగుణంగానే పెట్టుబడిదారులకు రాబడి బాగా వచ్చింది. ముమ్ముందు ఇవి మరింత పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలో ఆస్తులు (ఏయూఎం) ఈ ఏడాది బాగా పెరిగాయి. నవంబర్ నాటికి 68.08 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇవి 2023లో రూ.50.24 లక్షల కోట్లు మాత్రమే ఉండేవని లెక్కలు చెబుతున్నాయి. దీని ప్రకారం ఏడాదిలో దాదాపు 35.50 శాతం పెరుగుదలను నమోదైంది. వివిధ ఫండ్స్‌లో పెరి గిన పెట్టుబడులు ఈ కింద విధంగా ఉన్నాయి. ఓపెన్ ఎండ్ మ్యూచు వల్ ఫండ్స్ ఓపెన్ ఎండ్ ఎంఎఫ్ స్కీమ్‌లో ఏ సమయంలోనైనా కొనుగోలు, అమ్మకాలు జరుగుతాయి. వీటికి మెచ్యూరిటీ పిరియడ్ లేదు. వీలున్నంత కాలం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఏడాది వీటిలో సుమారు 5.13 కోట్ల ఫోలియోలు వచ్చాయి. మొత్తం 22.02 కోట్లకు చేరుకున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) డేటా ప్రకారం 2024లో దీనిలో 174 ఓపెన్ ఎండ్ స్కీమ్‌లు చేరాయి. నవంబర్ నాటికి మొత్తం పథకాల సంఖ్య 1,552కి పెరిగింది. ఈక్విటీ ఫండ్స్ గణనీయమైన ప్రగతి సాధించాయి. మిడ్, స్మాల్ క్యాప్ లతో పాటు థిమాటిక్ ఫండ్‌లలో పెట్టుబడులు బాగున్నాయి. ఆయా రంగాలలో ప్రగతితో పాటు రిటైల్ ఇన్వెస్టర్ల ఆసక్తితోనే ఈ విజయం సాధ్యమైంది. ఈ ఏడాది జనవరిలో 11.64 కోట్లు ఉన్న పెట్టుబడులు నవంబర్‌కు రూ.15.41 కోట్లకు పెరిగాయి. ఏడాదిలో 54 కొత్త పథకాలు వచ్చి చేరాయి. దీంతో మొత్తం ఈక్విటీ పథకాల సంఖ్య 481కి చేరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.